## విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు మహాత్మ జ్యోతిబా పూలే



జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

16లో..


# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 12, ఏప్రిల్ 2025 16 పేజీలు




2 లో..

## నేతన్నలు, రైతన్నల సంక్షేమం ప్రాధాన్యతగా

# ప్రభుత్వ పాలన..

- రూ.34 కోట్లతో నేతన్నలకు లక్ష రూపాయల రుణమాఫీ పూర్తి
- నేతన్న జీవనోపాధి కల్పనకు ప్రభుత్వం ప్రత్యేకంగా 900 కోట్ల ఆర్డర్లు
- వర్కర్ టూ ఓనర్ పథకం కొనసాగింపుపై సిఎం దృష్టికి
- రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు..
- అపెరల్ పార్క్‌లో మరో పరిశ్రమ యూనిట్‌ను ప్రారంభించిన మంత్రులు..



సిరిసిల్ల బ్యూరో, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : నేతన్నలు, రైతన్నల సంక్షేమం ప్రాధాన్యతగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో 7.6 ఎకరాల విస్తీర్ణంలో 62 కోట్లతో లక్షా 73 వేల చదరపు అడుగుల పంక్చుయేట్ వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్( టెక్స్ పోర్ట్)యూనిట్ ను శుక్రవారం చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిశ్రమ శిలా ఫలకాన్నీ ఆవిష్కరించారు. యూనిట్ లోని ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. అనంతరం యూనిట్ లోని ఉద్యోగుల తో ముచ్చటించారు.

## జగిత్యాల జిల్లా కేంద్రంలో

# ఏసీబీ దాడులు..

ఏడు వేల రూపాయల లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన సీనియర్ అకౌంటెంట్ రఘు కుమార్

కరీంనగర్ ఏసిబి కోర్టుకు తరలింపు



2లో..

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయంలోని జిల్లా ట్రెజరీ కార్యాలయంలో శుక్రవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఎసిబి డిఎస్పి రామాణ మూర్తి తెలిపిన కథనం ప్రకారం కోరుట్ల పోలీస్ స్టేషన్లో పోలీస్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న పవన్ కుమార్ తన వేతనం సంబంధించిన సిపిఎస్ సంబంధించిన డబ్బులు తీసుకోవడానికి జిల్లా ట్రెజరీ కార్యాలయం వచ్చాడు.



2 లో..

## కొండగట్టులో వైభవంగా హనుమాన్

# చిన్న జయంతి ఉత్సవాలు



- మాల విరమణకు భారీగా తరలివస్తున్న భక్తులు
- జై శ్రీరామ్ జై హనుమాన్ నామస్మరణలతో మారుమోగుతున్న కొండగట్టు
- ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

మల్యాల, ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శుక్రవారం హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి, మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితుల ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ఆలయంలో శ్రీ స్వామి వారి మూల విరాట్ కు ఆలంకరణ జరిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు, చిన్నజయంతి మొదటి రోజు ఉదయం సుమారు 40వేల మంది భక్తులు, దీక్ష పరులు స్వామివారిని దర్శించుకున్నారు, మధ్యాహ్నం ఎండను కూడా లెక్కచేయకుండా సుదూర ప్రాంతాల నుండి దీక్షలు చేపట్టిన భక్తులు మాల విరమణకు ఇరుముడిలతో జైశ్రీరామ్ జై హనుమాన్ నామస్మరణతో పాదయాత్రలతో కొండపైకి చేరుకున్నారు.

# నేతన్నలు, రైతన్నల సంక్షేమం ప్రాధాన్యతగా ప్రభుత్వ పాలన...





మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ.. నేతన్నలకు జీవనోపాధి కల్పించే విధంగా సిరిసిల్ల గడ్డ మీద వర్కర్ టూ ఓనర్, అపెరల్ పార్క్ ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రైతన్నలు, నేతన్నల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత అని, వీరిని దృష్టిలో పెట్టుకుని మౌలిక వసతులు కల్పిస్తూ రాష్ట్ర యువతకు అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. 20 వేల 600 కోట్ల రూపాయల రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని, నేతన్న లకు కూడా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా 34 కోట్ల రూపాయలతో లక్ష రూపాయల రుణమాఫీ పూర్తి చేశామని మంత్రి తెలిపారు. నేతన్న లకు పెండింగ్ లో ఉన్న 914 కోట్ల బకాయిలు విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఒకే రోజు వివిధ పథకాల క్రింద 290 కోట్ల నిధులు జమ చేసామని, చేనేత భరోసా, చేనేత బీమా పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో అన్ని శాఖలలో అవసరమైన వస్త్రాలను చేనేత కార్మికుల ద్వారానే కొనుగోలు చేస్తున్నామని, ఇప్పటికే కార్మికులకు





900 కోట్ల రూపాయల ఆర్డర్స్ ప్రభుత్వం అందించిందని అన్నారు.

ముఖ్యమంత్రితో చర్చించి త్వరలోనే వర్కర్ టు ఓనర్ కార్యక్రమం పునరుద్ధరిస్తామని తెలిపారు. చేనేత రంగానికి చెందిన పరిశ్రమలను సిరిసిల్ల , వరంగల్ వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నామని, దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న చేనేత కార్మికులు తిరిగి వచ్చేలా వసతుల కల్పన కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ఏ పని చేసినా తెలంగాణ ప్రజల కష్ట ఫలితం మాత్రమేనని ఎవరి సొమ్ము కాదన్నారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడి ఫోటో పెట్టాలని స్థానిక బిజెపి నేతలు అంటున్నారని కేంద్రాన్ని పోషించే రాష్ట్రాలలో తెలంగాణ ముందు వరుసలో ఉంటుందని కేంద్రంలో రాష్ట్రాల ఫోటోలు పెడుతారా ప్రశ్నించారు.

### కాంగ్రెస్ హయంలో నేతన్నల కోసం అనేక కార్యక్రమాలు..
### పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

గత కాంగ్రెస్ హయాంలో నేతన్నలు కాపాడేందుకు వీలుగా అన్ని చర్యలు తీసుకున్నామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్‌బాబు అన్నారు. నేతన్న లకు అంత్యోదయ కార్డులను గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. టెక్స్ పోర్ట్ సంస్థ ప్రతినిధులతో చర్చించి వారికి ఉన్న సమస్యలను పరిష్కరించి నేడు ఈ పరిశ్రమను ప్రారంభించామని అన్నారు.



సిరిసిల్ల నేతన్న లకు దేశవ్యాప్తంగా గుర్తింపు సాధించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.

వేములవాడ దేవాలయ అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్ లో ప్రత్యేకంగా నిధులు కేటాయించామని అన్నారు. శాతవాహన విశ్వ విద్యాలయాన్ని తమ ప్రభుత్వం స్థాపించిందని, దీనికి సంబంధించి ఇంజనీరింగ్ కళాశాల, లా కళాశాలలను మళ్లీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో నీటి పారుదల సౌకర్యం, రహదారుల సౌకర్యం, విద్యా, వైద్య సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తున్నామని, అన్ని రంగాలలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచుతామని అన్నారు. స్థానికులకు వేల సంఖ్యలో ఉపాధి అవకాశాలు కల్పించే ఇటువంటి పరిశ్రమకు భవిష్యత్తులో ఎటువంటి అవసరమున్న ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని అన్నారు.

### పరిశ్రమ విస్తరణకు అవసరమైన సహకారం అందిస్తాం...బీసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

బెంగళూరు నగరానికి చెందిన టెక్స్ పోర్ట్ సంస్థ అప్పెరల్ పార్క్ లో 62 కోట్లతో యూనిట్ ఏర్పాటు చేయడం చాలా సంతోషమని, భవిష్యత్తులో పరిశ్రమ విస్తరణకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని, టెక్స్ పోర్ట్ సంస్థ ఇక్కడ మరింత విస్తరించాలని, స్థానికులకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించాలని రాష్ట్ర బిసీ సంక్షేమ, రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రబాకర్ ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖలలో అవసరమైన బట్టలను చేనేత కార్మికుల నుంచి సేకరిస్తున్నామని, మహిళా సంఘాలకు ప్రభుత్వం రెండు చీరలు ఇవ్వాలని నిర్ణయించిందని వీటి ఆర్డర్లను కూడా సిరిసిల్ల నేతన్న లకే ప్రభుత్వం అందించిందని అన్నారు.

పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం సన్న బియ్యం పథకం అమలు చేస్తుందని వివరించారు. .ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ,.. చేనేత కార్మికులకు లక్ష రూపాయల రుణ మాఫీ పూర్తి చేశామని, మహిళా సంఘాలలో ఉన్న 65 లక్షల మంది మహిళలకు ఉచిత 2 చీరలు పంపిణీ చేయాలనే నిర్ణయించి ఆ ఆర్డర్ దారా చేనేత కార్మికులకు ఉపాధి కల్పన దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. ఈ ప్రాంతంలో కాటన్ పరిశ్రమ, పాలిస్టర్ పరిశ్రమ, అనుబంధ రంగ పరిశ్రమలు తీసుకొని రావాలని, ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని ఆయన మంత్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రజల చిరకాల కోరిక నూలు డిపోను కూడా వేములవాడ పట్టణంలో 50 కోట్లతో ఏర్పాటు చేసుకున్నామని, దీని వల్ల 99 సంఘాలకు ఇప్పటివరకు సబ్సిడీ పై నూలు అందించామని అన్నారు. అనంతరం పరిశ్రమలో శిక్షణ పొందిన మహిళలకు నియామక పత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, కంపెనీ సీఈఓ చంద్రశేఖర్ ఎస్పీ మహేష్ బీ గీతే, సెస్ ఛైర్మెన్ చిక్కాల రామారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల ఆర్డీవో రాధా బాయ్, వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ ఏడీ రాఘవేందర్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, మ్యాన ప్రసాద్, వైద్యశివప్రసాద్, కటుకం మృత్యుంజయం, సెస్ చైర్మన్ చిక్కాల రామరావు, ప్రజా ప్రతినిధులు ప్రజలు కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

# కొండగట్టులో వైభవంగా హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలు



మొదటి పేజీ తరువాయి..

అనంతరం మాల విరమణ మండపం లో అర్చకుల ఆధ్వర్యంలో దీక్షలను విరమించుకున్నారు, అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు, కాగా, మండు టెండలను లెక్కచేయకుండా ఉమ్మడి కరీంనగర్,ఆదిలాబాద్, వరంగల్, నిజామాబాద్ జిల్లాల నుండి వందలాదిమంది దీక్షపరులు వాహనాలతో పాటు నగర సంకీర్తనలు చేసుకుంటూ దొంగల మరి మార్గం, ఘాట్ రోడ్డు, మెట్ల దారి నుండి కొండగట్టు ఆలయానికి చేరుకుంటున్నారు, సాయంత్రం నుండి రాత్రి వరకు భక్తుల రాక కొనసాగుతూనే ఉంది, కాగా శుక్రవారం రాత్రి నుండి శనివారం భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు, ముఖ్యంగా శనివారం ఉదయం, రాత్రి తెల్లవారు జాము వరకు కూడా భక్తుల రద్దీ పోటెత్తి నుందని, ఇందుకు తగిన ఏర్పాట్లను కూడా పూర్తి చేశారు, ఇప్పటికే కొండగట్టు ఆలయ పరిసరాలన్నీ దీక్షా స్వాములతో కాషాయ వర్ణంగా మారింది, అంతేకాకుండా కరీంనగర్ నిజామాబాద్ ప్రధాన మార్గాలు దీక్షపరుల రాకతో రద్దీగా మారాయి, కాగా కొండగట్టుకు చేరుకుంటున్న దీక్షపరులకు పలువురు స్వచ్ఛందగా మంచినీరు, అరటిపళ్ళు అందిస్తున్నారు, దిగువ స్టేజి నుండి కొండపైకి చేరేందుకు ఆర్టీసీ ఉచితంగా బస్సులను ఏర్పాటు చేసింది, ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా వివిధ శాఖల అధికారులు సిబ్బంది ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షి స్తున్నారు.

### భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి. కలెక్టర్

కొండ గట్టు లో ప్రారంభమైన హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ వేర్వేరుగా వచ్చి పరిశీలించారు, ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటుచేసిన





బారికెట్లు, క్యూ లైన్లు, మాల విరమణ కేంద్రం వైద్య శిబిరాను పరిశీలించారు, జయంతికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు,

# జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏసీబీ దాడులు..

మొదటి పేజీ తరువాయి..



సిపిఎస్ సంబంధించిన డబ్బులు చాలా రోజులైనా తన అకౌంట్లో జమ కావడం లేదు. సిపిఎస్ డబ్బులు విషయమై జిల్లా ట్రెజరీ సీనియర్ అకౌంటెంట్ అరిగే రఘు కుమారులు సంప్రదించగా 7000 రూపాయలు ఇస్తే పని చేసి పెడతానని ఒప్పందం కుదుర్చుకున్నారు. పవన్ కుమార్ సంబంధించిన సిపిఎస్ డబ్బులు ఒక లక్షా నాలుగు వేల రూపాయలు తన అకౌంట్లో జమ అయినాయి. ఒప్పందం ప్రకారం తనకు 7000 ఇవ్వవలసి ఉన్నదని అకౌంటెంట్ రఘుకుమార్ కానిస్టేబుల్ పవన్ కుమాఆర్ కు రోజు ఫోన్ చేసి డబ్బులు కావాలని అడుగుతున్నాడు. దీంతో బాధితుడు పవన్ కుమార్ మార్చి 24వ తేదీన కరీంనగర్ లోని ఏసీబీ అధికారులను సంప్రదించే విషయం మొత్తం తెలిపాడు. ఏసీబీ అధికారులు చెప్పిన విధంగా బాధితుడు పవన్ కుమార్ అకౌంటెంట్ రఘు కుమార్ కు ఫోన్ చేసి శుక్రవారం ఉదయం హనుమాన్ జయంతి సందర్భంగా కొండగట్టుకు డ్యూటీకి వెళుతున్నానని మధ్యలో జిల్లా ట్రెజరీ కార్యాలయానికి వచ్చి 7000 రూపాయలను ఇస్తానని తెలిపాడు. ఇట్టి విషయం ఏసీబీ అధికారులు తెలపడంతో ఉదయమే కరీంనగర్ నుండి ఏసీబీ అధికారులు జగిత్యాల జిల్లా ట్రెజరీ కార్యాలయానికి చేరుకున్నారు. ఏసీబీ అధికారులు కెమికల్ పూసి ఇచ్చిన డబ్బులను పవన్ కుమార్ జిల్లా ట్రెజరీ కార్యాలయంలోనికి వెళ్లి సీనియర్ అకౌంటెంట్ రఘు కుమారులకు డబ్బులు ఇచ్చాడు డబ్బులు తీసుకున్న వెంటనే అక్కడే ఉన్న ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా రఘు కుమారును డబ్బులుతో సహా పట్టుకున్నారు. విచారించిన అనంతరం అకౌంటెంట్ రఘు కుమార్ ను కరీంనగర్ ఏసీబీ కోర్టుకు తరలించినట్లు పేర్కొన్నారు. ఎవరైనా లంచాల కోసం డిమాండ్ చేస్తే 91543 88954 కు ఫోన్ చేయాలని పేర్కొన్నారు. ఈ దాడులలో ఏసిబి ఇన్స్పెక్టర్లు కృష్ణమూర్తి, పున్నం చందర్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

ధర్మపురి ప్రభాతవార్త:

బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పిలుపుమేరకు ఈనెల 27 న వరంగల్ లో నిర్వహించనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయ వంతం చేయాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో గురువారం ధర్మపురి నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ఏప్రిల్ 27 న బిఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో కార్యక్రమానికి తరలిరావాలని, రజతోత్సవం అనేది గులాబీ పార్టీ పండగ లాంటిదని పేర్కొన్నారు. భవిష్యత్ ఎన్నికల్లో తిరిగి బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా



అధ్యక్షులు విద్యాసాగర్ రావు, మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుంది

బుగ్గారం ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం వెలిగొండ గ్రామంలో తాజా మాజీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ బిఆర్ఎస్ పార్టీ జెండా ను ఆవిష్కరించారు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని చెప్పి మోసం చేసి అధికారంలోకి వచ్చారని అన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో విఫలం అవడమే కాకుండా తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందని, రైతులకు రుణమాఫీ పూర్తి కాలేదని, రైతుల కు 500 బోనస్ ఇప్పటివరకు రైతుల అకౌంట్లోకి రాలేదు అన్నారు మళ్లీ ఏసంగి పంట చేతికి వచ్చిందని ఇక బోనస్ ప్రస్తావన రాదన్నారు యువత నిజ నిజాలను సోషల్ మీడియాలో పెట్టే వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే వారికి గుణపాఠం చెపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, తాజా మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత, మండల అధ్యక్షులు గాలిపెల్లి మహేష్, మాజీ అధ్యక్షుడు సిర్నేని మల్లేశం, వెలుగొండ గ్రామ శాఖ అధ్యక్షులు పాదం సత్తయ్య, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పొన్నం సత్తయ్య అబ్దుల్ రహమాన్ పూర్ణచందర్, తుడిచెర్ల నరేష్, మంత్రి రమేష్, లింగం రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కుల వివక్ష నిర్మూలనకు పోరాడిన మహనీయుడు పూలే

**ఘనంగా జ్యోతీబా పూలే జయంతి వేడుకలు**



మెట్ పల్లి,ప్రభాతవార్త:

కుల వ్యవస్థ వల్ల దళితులు, బడుగు బలహీన వర్గాల ప్రజలు తీవ్ర వివక్షతకు గురయ్యారని,కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు జ్యోతీబా పూలే అని పలువురు నాయకులు పూలే జయంతి వేడుకల్లో పేర్కొన్నారు.మండలంలోని ఆత్మకూర్,జగ్గాసాగర్ గ్రామాల్లో మహాత్మా జ్యోతీబా పూలే 199వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా పూలే విగ్రహానికి,చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అలాగే చదువుతోనే జీవితంలో మార్పు సాధ్యమని,విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయుడు పూలే అని కొనియాడారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మహేష్,ప్రశాంత్,మాల సంఘం అధ్యక్షుడు నేరేళ్ల ప్రభాకర్, నాయకులు కొమ్ముల రాజపాల్ రెడ్డి,నేరేళ్ల లక్ష్మణ్,నేరేళ్ల శ్రీనివాస్, పుల్ల జగన్,డాకూరి వెంకటేష్,చిలివేరి దిలీప్ గౌడ్,మెడిచెలిమేల రవి,కాటిపల్లి ప్రదీప్,నడికట్ల సత్యం, నెరెళ్ల సృజన్,కోడిగంటి లింబాద్రి,పురె రమేష్,వసుల సుమన్,ఉమ్మడి సుధాకర్,పురె అరుణ్,రాహుల్,తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:

వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతూ ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆదేశాల మేరకు శుక్రవారం ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. పట్టణంలోని అన్ని మస్జీదుల వద్ద ముస్లింలు కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున శాంతియుతంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో ముస్లిం మత పెద్దలు, యువత చేతికి నల్లబ్యాడ్జీలు ధరించి, ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం మతాల మధ్య చిచ్చు పెట్టుతోందని విమర్శించారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన వక్ఫ్ బిల్లును వెనక్కి తీసుకొనే వరకు శాంతియుతంగా నిరసన తెలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సంఘాల నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్న నాయకులు

ఓదెల ప్రభాతవార్త :



గావ్ చలో బస్తి చలో ప్రోగ్రాం లో భాగంగా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు అదేవిధంగా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ఆదేశాల మేరకు ఓదెల మండలంలోని కొలనూరు గ్రామంలో శుక్రవారం బిజెపి నాయకులు రేషన్ షాపు ను సందర్శించినారు అలాగే వ్యవసాయ మార్కెట్లో రైతులకు కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన పథకాలగురించి వివరించి అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామంలో ని ప్రజలకు వివరించి గ్రామ లో ఉన్న పెద్దలతో కలసి భారతీయ జనతా పార్టీని గెలిపిస్తే తెలంగాణలో అప్పుల కుప్పగా ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్తామని అలాగే కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇస్తున్నటువంటి పీఎం కిసాన్ గురించి, రేషన్ బియ్యం ఇస్తున్న కేంద్ర ప్రభుత్వ ఇస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరించినట్లు బిజెపి నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఓదెల మండలం ఇంచార్జ్ కొమ్ము తిరుపతి, తాజుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరు మదనయ్య, పుల్ల సదయ్య గౌడ్, కర్రె ప్రభాకర్, కొంగర అనిల్, గోపు మల్లారెడ్డి, యువ నాయకులు కరెంగుల నవీన్ ,చిన్నాల సుమన్, పర్వ కృష్ణ, పరిష శ్రీనివాస్, మాదుగుల ఎల్లారెడ్డి, కలకొండ సంపత్ రెడ్డి, చేదురు రమేష్, దేవరకొండ శ్రీనివాస్, దినేష్ రెడ్డి , మెరుగు వెంకటేశ్వర్లు, ఎర్రవెల్లి అనిల్ రావ్, దాత రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# సుభాష్ నగర్ లో గావ్ చలో బస్తీ చలో బట్టలు పంపిణీ చేసిన మిట్టపల్లి ప్రవీణ్

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

మున్సిపాల్ పరిధిలోని ఆరవ వార్డ్ సుభాష్ నగర్ లో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపు మేరకు గావ్ చలో బస్తి చలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బిజెపి జిల్లా అధ్యక్షులు పాల్గొని స్థానిక నాయకులతో కలిసి పెరిగిద్ద హనుమాన్ దేవాలయం, పాఠశాలలో స్వచ్ఛ భారత్ లో బాగంగా దేవాలయాన్ని, పాఠశాలను శుద్ధి చేశారు. దేశంలో ప్రతి బస్తీలో క్రియాశీలక కార్యకర్తలతో కలిసి ప్రతి బస్తిలో సమస్యల గురించి, కార్యకర్తల సమస్యల్లో బాగోగులపై దేశంలో జరుగుతున్న అభివృద్ధి గురించి వివరించారు. అనంతరం కాలనీవాసులతో కలిసి సహపంక్తి భోజనం చేశారువృద్ధులకు బట్టలు పంపిణీ.....గావ్ చలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా సుభాష్ నగర్ లో బిజెపి నాయకుడు, సామాజికవేత్త, కాంట్రాక్టర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ నిరుపేదలకు చీరలు, ధోతులు 60 మందికి పంపిణీ చేశారు. బిజెపి నాయకులు కడారి అశోక్ రావు, ఏగోలపు సదయ్య, మహేందర్, నాగరాజు, రమేష్, తిరుపతి, పవన్, పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

**-రూ.5 వేల జరిమానా**

మెట్ పల్లి,ప్రభాతవార్త:

మెట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆరపేట కు చెందిన షేక్ అహ్మద్ హత్య కేసులో రాయికల్ మండలంలోని వీరాపూర్ కు చెందిన చెట్పల్లి సురేష్ అనే వ్యక్తికి శుక్రవారం జిల్లా సెషన్స్ జడ్జి నీలిమ జీవిత ఖైదుతో పాటు, రూ. 5వేలు జరిమానా విధించారు.వివరాల్లోకి వెళితే.. అహ్మద్ మేస్త్రి పనులు చేస్తూ జీవనం సాగిస్తుండగా..తేదీ 1822023 న శివరాత్రి పండుగను పురస్కరించుకొని పనిలోకి వెళ్లకుండా అతని స్నేహితులతో కలిసి ఇంటి దగ్గర మద్యం సేవిస్తుండగా.. అతనితో చెట్పల్లి సురేష్ అనుమతను సిమ్ కార్డ్ విషయంలో గొడవ పెట్టుకొని మాట మాటా పెరిగి సురేష్ తన జేబులో ఉన్న నెయిల్ కటర్ తీసి షేక్ అహ్మద్ కడుపులో పొడువగా తీవ్ర రక్తస్రావం జరిగింది.విషయం గమనించిన అతని బావమరిది షేక్ అహ్మద్ ను మెట్పల్లి హాస్పటల్ కు తరలించగా, మెరుగైన చికిత్స నిమిత్తం జగిత్యాల హాస్పిటల్ కు తరలించగా, అక్కడ నుండి నిజామాబాద్ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మరణించడం జరిగింది.మృతుడి బావమరిది ఫిర్యాదు మేరకు మెట్పల్లి పోలీస్ స్టేషన్లో అప్పటి ఎస్ ఐ శ్యామ్ రాజ్ కేసు నమోదు చేయగా, సి.ఐ లక్ష్మీ నారాయణ దర్యాప్తు చేసి నిదితుడు అయన చెట్పల్లి సురేష్ ను కోర్టులో హాజరు పరచడం జరిగింది.కేసు ను విచారించిన జిల్లా సెషన్స్ జడ్జి నీలిమ నిందితునికి జీవిత ఖైదు తో పాటు,రూ 5000ల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.ఇట్టి కేసులో పీపీ గా మల్లికార్జున్, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ గా ఇన్స్పెక్టర్ లక్ష్మీ నారాయణ,ఎస్ ఐ శ్యామ్ రాజ్,సిఎంఎస్ ఎస్.ఐ శ్రీకాంత్,కోర్టు కానిస్టేబుల్ రంజిత్, లైజనింగ్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్ లు నిందితునికి శిక్ష పడడం లో, కోర్టుకు సాక్షాధారాలు అందించడం లో ప్రముఖ పాత్ర వహించడం జరిగిందని,ఈ సందర్భంగా నిందితునికి శిక్ష పడటానికి కృషి చేసిన పీపీ , పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ అశోక్

# గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

**- వేములవాడ టౌన్ సిఐ వీరప్రసాద్**

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ గుడి చెరువులో గుర్తు తెలియని ఓ మహిళ మృతదేహం లభ్యమైందని వేములవాడ టౌన్ సిఐ వీరప్రసాద్ తెలిపారు. మృతురాలి వయస్సు సుమారు 35-40 సంవత్సరాలు ఉంటుంది, దాదాపు నాలుగు, ఐదు రోజుల క్రితం చనిపోయి ఉండవచ్చని, బ్లాక్ కలర్ టాప్ వేసుకుందని, ఎవరైనా గుర్తిస్తే వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని తెలిపారు.

# రోకలి బండతో కొట్టి కొడుకును హతమార్చిన తల్లి

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం కేంద్రానికి చెందిన మహేష్ నరేష్ (33)ను గురువారం రాత్రి తన తల్లి రోకలి బండతో కొట్టి హతమార్చిందని మంథని సిఐ రాజు తెలిపారు. గత కొన్ని రోజులుగా నరేష్ మద్యానికి బానిసయ్యాడని, దీంతో ఆయనకు భార్యతో విడాకులయ్యాయని తెలిపారు. అప్పటి నుంచి అతిగా మద్యం సేవిస్తూ, మద్యానికి డబ్బులు ఇవ్వాలంటూ తల్లిదండ్రులు మహేష్ లక్ష్మి రాజయ్యలను నరేష్ తిడుతూ, కొడుతుండేవాడని తెలిపారు. ఈ క్రమంలో గురువారం రాత్రి 11.30గంటల సమయంలో నరేష్ అతిగా మద్యం సేవించి రూమ్లో పడుకున్న తన తల్లి మహేష్ లక్ష్మి వద్దకు వెళ్లి చేయి పట్టుకొని మానభంగం చేసేందుకు యత్నించాడని, దీంతో ఆమె అతన్ని నెట్టివేసి, అక్కడే దగ్గరలో ఉన్న రోకలి బండతో నరేష్ తలపై, నుదుటిపై, ఛాతిపై కొట్టడంతో తీవ్ర గాయాలు అయ్యాయని తెలిపారు. గాయాల పాలైన నరేష్ను పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లగా, డాక్టర్లు పరీక్షించి నరేష్ మృతి చెందాడని నిర్ధారించారని తెలిపారు. కాగా నరేష్ తండ్రి మహేష్ రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు లక్ష్మిపై హత్య కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు సిఐ పేర్కొన్నారు.

# హనుమాన్ స్వాములకు అల్పాహారం వితరణ

సారంగపూర్ ప్రభాత వార్త:



హనుమాన్ జయంతి సందర్భంగా కొండగట్టు పాదయాత్ర ద్వారా వెళుతున్న స్వాములకు హనుమాన్ సేవా సమితి అధ్యక్షులు పూదారి శోభన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వద్ద అల్పార వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ సురేష్ కానిస్టేబుల్ గొల్ల రవి నరేష్ శర్మణ్య , సేవా సమితి నాయకులు రెడ్డి యువజన సంఘం అధ్యక్షులుఉరుముల శరత్ రెడ్డి ఉరుమళ్ళ రాజేందర్ రెడ్డి మారం రవి తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**



ఏఐసీసీ, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమాన్ని కోరుట్ల మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మండలంలోని కల్లూరు, సర్పరాజు పూర్, మాదాపూర్ గ్రామాల్లో నిర్వహించి, పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా కోరుట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం మాట్లాడుతూ బీజేపీ పార్టీ మహాత్మ గాంధీ వారసత్వాన్ని, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారిని అవమానపరచడం అంటే యావత్ మన దేశాన్ని అవమానపరిచినట్లే అన్నారు. బీజేపీ పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందన్నారు. మండల స్థాయి, బూత్ స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్, బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్, కిషన్ సేల్ అధ్యక్షుడు బొల్లె నర్సయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు మంథని గంగ నర్సయ్య, జనరల్ సెక్రటరీ రసూల్, మాజీ ఎంపిటిసి రమేష్, కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్, మహేష్, అశోక్, మహేష్, గ్రామ శాఖ అధ్యక్షులు తోట నర్సయ్య, మాజీ జెడ్పిటిసి తోట గంగాధర్, మాజీ సర్పంచ్ మల్లన్న, తిరుపతి రెడ్డి, మాదాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం మల్లారెడ్డి, ఉపసర్పంచ్ కృష్ణారెడ్డి, ఎంపిటిసి వాడాల లచ్చన్న, మారంపల్లి భూమయ్య, రాజేష్, శంకర్, గార్లతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతి రావు పులే 198 జయంతి వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త:**

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పులే జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కార్యాలయంలో పూలే చిత్రపటానికి కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే గొప్ప సంఘ సంస్కర్త, అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడని, 1873 సెప్టెంబరు 24న, ఫులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశాడన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చుని, లాగ్రేంజ్‌లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో



ఫులే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ , మాజీ కౌన్సిలర్ లు పెర్ల సత్యం, సునీల్, మురళీ, పొట్ట సురేందర్, నగేష్, అతీక్ , అన్వార్, రహీం పాషా, ఆనంద్, పట్టణ మండల బి ఆర్ ఎస్ నాయకులు ఉన్నారు

## పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలి

**బిజెపి నియోజకవర్గ నాయకులు కోడిపల్లి గోపాల్ రెడ్డి**

**కథలాపూర్ ఏప్రిల్ 10 ప్రభాతవార్త:**

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం గంభీర్పూర్ గ్రామంలో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి వేములవాడ నియోజకవర్గ నాయకులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేసి హనుమాన్ దేవాలయం వద్ద స్వచ్ భారత్ కార్యక్రమం నిర్వహించారు అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ సర్కార్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించి ,ఆ గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ద్వార లబ్ది పొందిన లబ్దిదారులను కలిసి మాట్లాడారు ,భారతీయ జనతాపార్టీ కేంద్రంలో, రాష్ట్రంలో ఎదుగుదల గురించి వివరించారు , గ్రామంలో కార్యకర్తలతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో తీరిశి జెండా ఎగరవేయాలని దానికి పక్క ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు , ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇంచార్జ్ బూత్ అధ్యక్షులు, గట్ల అంజయ్య, జవ్వాజి లింగమూర్తి, దాసరి జలంధర్, గట్ల ప్రణయ్



జవ్వాజి రఘు, కాల్వ సాయి రెడ్డి, ,బత్తుల రాజేందర్, లంకదాసరి మున్నా, కొత్తూరు నగేష్, మ్యాకల రాజేష్, జవ్వాజి సాయిరెడ్డి, గుంటుక జగన్, ఏబుజి నిఖిల్, తదితరులు పాల్గొన్నారు

## మహత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త:**



కోరుట్ల పట్టణములోని జువ్వాడి కృష్ణారావు స్వగృ హం జువ్వాడి భవన్ లో శుక్రవారం మహాత్మ జ్యోతి బాపూలే జయంతి వేడు కలు శుక్రవారం నిర్వ హించారు. ఈ సంద ర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నేతలు కోరుట్ల నేతలు మాట్లాడుతూ సామాజిక సంస్కర్తల దార్శనికుడు సామాజిక న్యాయ పితామహుడు, బలహీన వర్గాల చైతన్య స్ఫూర్తి దాత మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక సమానత్వం మహిళా సాధికారత విద్యను పెంపొందించడం కోసం అవిశ్రాంతంగా కృషి చేశారన్నారు. 19వ శతాబ్దంలో జ్యోతిభాపూలే ప్రారంభించిన అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం అనే మహోన్నత ఆశయాన్ని 20వ శతాబ్దంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సైతం స్ఫూర్తిగా తీసుకొని కొనసాగించారన్నారు. ప్రజలందరికీ సామాజిక న్యాయం హక్కులు దక్కాలని పూలే జీవితాంతం పరితపించారని కొనియాడారు. కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మ్యాకల నర్సయ్య ఎంబేరి సత్యనారాయణ, జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సోగ్రాభి, ఏ ఆర్ అక్బర్, దశరథం, చిట్యాల లక్ష్మినారా యణ, నేమూరి భూమయ్య, ముల్క ప్రసాద్, సదుల వెంకటస్వామి, అల్లం రాజమోళి, శేఖర్, యూట్యూబర్ రాజు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## చిరుధాన్యాలతో శారీరక ఆరోగ్యం

**అంగన్ వాడి సూపర్ వైజర్ ఏ. భారతి**

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:**

రుధాన్యాలతో శారీరక ఆరోగ్యం సాధ్యమని అంగన్ వాడి సూపర్ వైజర్ ఏ. భారతి అన్నారు. పోషక పక్షంలో భాగంగా శుక్రవారం కోరుట్ల పట్టణంలోని హాజీపూర్ 2 అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకు చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాలపై ఆమె పరిపూర్ణ అవగాహన కల్పించారు. స్థానిక ఆహార పదార్థాలు మనకు చౌక ధరలో దొరికే ఆహార పదార్థాలను ఉపయోగించుకోవాలని సీజనల్ పండ్లు కూరగాయలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పుష్పలత, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## మంజుల అంత్యక్రియలకు 10వేల అందజేత

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:**



మెట్‌పల్లి ప్రాజెక్టు పరిధిలోని కోరుట్ల అర్బన్1, అంబేద్కర్ నగర్ 2 సెంటర్కు చెందిన ఆయమ్మ గంటెడి మంజుల అనారోగ్యంతో శుక్ర వారం మృతి చెందారు. కాగా కోరుట్ల సిడిపిఓ ఆధ్వర్యంలో రూ. 10 వేలు అందజేశారు. ప్రభుత్వ ఆదేశానుసారం ఆమె అంత్యక్రియలకు పదివేల రూపాయలు నగదును కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ మనమ్మ, సూపెర్వైసర్ భారతి, గంగారాం, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు సాయిశ్వరి, స్వప్న తదితరులు పాల్గొన్నారు




## పోషక విలువలు కలిగిన ఆహారం భుజించాలి

**కథలాపూర్ ఏప్రిల్ 10 ప్రభాతవార్త:**



కథలాపూర్ మండలంలో నీ తండ్ర్యాల్ గ్రామంలో పోషణ పక్వాడ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ హైమదీ బేగం పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక ఆహార పదార్థాలు, చిరుధాన్యాలను ఉపయోగించి ఆహార వంటకాలను తయారు చేయడం , తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పద్ధతులను వివరించారు. లోపా పోషణ నివారించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశం. గ్రామ ప్రజల్లో ఆరోగ్యం!! పోషణ స్థితి గురించి అవగాహన కల్పిస్తూ వారికి తగు సూచనలను అందించి ఆరోగ్యవంతులుగా మార్చాలని ప్రభుత్వం ఈ కార్యక్రమాలను చేపడుతుందని. స్థానికంగా దొరికే బెల్లం, నువ్వులు, పల్లీలు, సీజనల్ పళ్ళు ఆహారంలో చేర్చుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు వనిత, రమ, వరలక్ష్మి, స్వరూప రాణి,, ఏఎన్ఎం శైలజ ఆశ వర్కర్లు, తల్లులు పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభం

**కథలాపూర్ ఏప్రిల్11 ప్రభాతవార్త:**



కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ఎంపి లాడ్స్ నుండి మండలానికి వచ్చిన బోర్ బావిలను శుక్రవారం సిరికొండ, కథలాపూర్ గ్రామాల్లో కొబ్బరికాయ కొట్టి భారతీయ జనతా పార్టీ నాయకులు పనులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు మల్యాల మారుతి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వర్రావు, బద్రి సత్యం, జిల్లా కౌన్సిల్ మెంబర్ కథలాపూర్ మహేష్, కాసోజీ ప్రతాప్, గాందారి శ్రీనివాస్, తెడ్డు మహేష్, సునీల్, జీవన్ రెడ్డి, ప్రసాద్, భూమేష్, శ్రీనివాస్, ప్రమోద్, శ్రీకర్, రాకేష్, రాజారెడ్డి, గంగామల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శతకలశ కుంభాభిషేకం

**కోరుట్ల, ప్రభాతవార్త:**



పట్టణంలోని బస్టాండ్ రోడ్లో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో శతకలష కుంబాబి షేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు బిందెలతో నీళ్ల తీసుకువచ్చి స్వామివారికి అబి షేకం చేపట్టారు. ఆలయ అర్చకులు ఉద్దండి శ్రీధర్, శ్రీకాంత్, శ్యాం సుందర్ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు, యజ్ఞం నిర్వహించారు. శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ఆంజనేయ స్వామిని దర్శించుకుని భక్తులు తీర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నరసయ్య, మాజీ ధర్మకర్తలు గుంటుక జ్ఞానేశ్వర్, రాజయ్య అన్నం హరీష్, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# బీసీ సంఘాల ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు


పాల్గొన్న ఎమ్మెల్సీ ఎల్.రమణ,మాజీ మంత్రి టి జీవన్ రెడ్డి,మాజీ జడ్పీ చైర్మన్ దావా వసంత,మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



మన సమాజానికి పునాదిరాయిగా నిలిచిన అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహాత్మా జ్యోతిభాపూలే కు భారత రత్న ఇవ్వాలని ఎమ్మెల్సీ ఎల్.రమణ,మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి,మాజీ జడ్పీ చైర్మన్ దావా వసంత లు కేంద్రప్రభుత్వం ను కోరారు.శుక్రవారం జిల్లా బీసీ సంఘాల ఆధ్వర్యంలో పూలే పార్కు లో మహాత్మా జ్యోతిబాపూలే 199 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ. కార్యక్రమంలో జ్యోతీభాపూలే,సావిత్రీ భాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎల్.రమణ, టి.జీవన్ రెడ్డి,దావా వసంత లు మాట్లాడుతూ పూలే మరణించి 130 ఏళ్ళు దాటినా ఆయన ఆలోచనలకు అనుగుణంగా అన్ని వర్గాల వారిలో సమానత్వం అనేది ఒక కుటుంబ విలువగా మార్చేందుకు బీసీ సంఘాలు కృషి చేయాలన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లోనే ప్రగతి భవన్ కు మహాత్మా జ్యోతిరావు పూలే పేరు పెట్టి ప్రజా భవన్ గా మార్చారన్నారు. మహిళా సాధికారత కు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త పథకాలు ప్రవేశపెట్టిందని ఆరు గ్యారెంటీ ల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తో పాటు రూ.500 గ్యాస్ సిలెండర్ పథకాలు ఆమలు చేయడం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం శాసనసభ లో వెనుకబడిన కులాలకి 42 శాతం రిజర్వేషన్లు ఆమోదించిన విధంగా అమల్లోకి తీసుకు రావాలన్నారు.పూలే జయంతి రోజున కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాలని,కేంద్ర స్థాయిలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కోరారు.పూలే దంపతుల విగ్రహాలను తన స్వంత ఖర్చులతో ఏర్పాటు చేయించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు బీసీ సంఘాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ స్పందన,టీ బీసీ జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీ ్మ నారాయణ,రాష్ట్ర నేత మానాల కిషన్,బీసీ సంఘ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాండ బేరి నరేష్,బీసీ సంఘాల మహిళా జిల్లా అధ్యక్షురాళ్లు కస్తూరి శ్రీమంజరి,గంగం జలజ,సింగం పద్మ,బైరి రాధ, ములస్తం శివ ప్రసాద్,జాజాల రమేష్, పి.హన్మంత్ రెడ్డి,కొక్కు గంగాధర్,ముఖేష్ ఖన్నా,చింతల గంగాధర్,తిరుపురం రాం చందర్,పెండెం చిన్న గంగాధర్,సంజయ్ స్మార్ట్,రావర్తి రవి,పూసాల ఆశోక్ రావు, వెల్ముల ప్రకాష్ రావు,పుప్పాల నర్సింగ రావు, దుమాల రాజ్ కుమార్,జిల్లా, డివిజన్,వివిధ మండలాల బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## రాజీవ్ వికాసం పథకాన్ని వినియోగించుకోవాలి

యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ లింగాల అజయ్

కొడిమ్యాల, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర యువత భవిష్యత్తును మార్చడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 6000 కోట్ల రూపాయల బడ్జెట్ తో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రత్యేకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తుందని ఇట్టి పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ లింగాల అజయ్ కుమార్ అన్నారు. ఈ పథకం ద్వారా సుమారు 5 లక్షల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ యువతకు ప్రయోజనం చేకూరుతుందని అర్హత కలిగిన నిరుద్యోగ యువత వ్యాపారం, స్వయం ఉపాధి రంగాల్లో ముందడుగు వేయగలుగుతారని ధీమా వ్యక్తం చేశారు. మార్చి 15వ తేదీ నుండి ఏప్రిల్ 14వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని అనంతరం ఏప్రిల్ 6వ తేదీ నుండి మే 31వ తేదీ వరకు దరఖాస్తుల పరిశీలన, లబ్ధిదారుల ఎంపిక చేయడం జరుగుతుందని, జూన్ 2వ తేదీన మంజూరు పత్రాల పంపిణీ జరుగుతుందని ఆయన తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో రెండు సెట్లు దరఖాస్తు పత్రాలను సమర్పించాలని కోరారు. ఈ పథకాన్ని ప్రారంభించి అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# బీజేపీ ఆధ్వర్యంలో జ్యోతీ బాపూలే జయంతి వేడుకలు

-పాల్గొన్న సీనియర్ బీజేపీ నాయకులు ఏనుగు ముత్యం రెడ్డి

బీర్పూర్-ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లో శుక్రవారం మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తుంగూరు గ్రామంలో జ్యోతిబాపూలే 199 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ. కార్యక్రమంలో జ్యోతీభాపూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీనియర్ బిజెపి నాయకులు భూపతిపూర్ ప్యాక్స్ అధ్యక్షులు ఏనుగు ముత్యం రెడ్డి, మండల అధ్యక్షుడు ఆడెపు నర్సయ్య, నాయకులు శిపతి రమేష్, గార్శకుర్తి రమేష్ లు మాట్లాడుతూ జ్యోతి బాపూలే మన సమాజానికి పునాదిరాయిగా నిలిచిన అణగారిన వర్గాల అభ్యున్నతికి తోడ్ప డినారు అన్నారు.మరణించి 130 ఏళ్ళు దాటినా ఆయన ఆలోచనలకు అనుగుణంగా అన్ని వర్గాల వారిలో సమానత్వం అనేది ఒక కుటుంబ విలువగా మార్చేందుకు అందరు కృషి చేయాలన్నారు. బిజెపి పార్టి ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే ఆశలకు అనుగుణంగా పనిచేస్తున్నామని అన్నారు.



ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మామిడి పెల్లి లింగన్న, ఉయ్యాల స్వామి, భూమేష్, బండారు రవి, లక్ష్మణ్ , గంగాధర్ మరియు మండలంలోని వివిధ గ్రామాల బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సామాజిక సంస్కర్త జ్యోతిబాపూలే

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణం లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో మహాత్మా జ్యోతిబాపూలే 199 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డా॥ ప్రమోద్ కుమార్ మరియు రామచంద్రం మాట్లాడుతూ సమాజంలో పేరుకుపోయిన అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా, బాల్య , వితంతు వివాహాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వ్యక్తిగా స్త్రీ విద్యను ప్రోత్సహిస్తూ మీరు ఒక స్త్రీకి విద్యను అందిస్తే ఆమె కుటుంబానికి విద్యను అందిస్తుందని పేర్కొన్నారు. సీనియర్ చరిత్ర అధ్యాపకులు రహీమ్ నాటి కాల మాన పరిస్థితులను వివరించారు .మహానీయుడు మహాత్మ జ్యోతిబాపూలే ని కొనియాడారు .జయంతి వేడుకలు జరుపుకోవడం మహనీయుల ఆశయాలను కొనసాగించడం గర్వకారణం అని పేర్కొన్నారు . కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ చంద్రయ్య పి ఓ లు సంగీత రాణీ, సుజాత, నీరజ, వాసవి, మల్లికార్జున్, జమున,అధ్యాపక,అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థినిలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## పాఠశాలకు వెళ్ళమని మందలించినందుకు ఆత్మహత్య చేసుకున్న బాలిక

బీర్ పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కందేనకుంట గ్రామానికి చెందిన గడ్డం వెంకటేష్, గడ్డం రజిత దంపతుల కూతురు గడ్డం వైష్ణవి. వెంకటేష్ , రజిత దంపతులు వారి దినచర్యలో భాగంగా ప్రతిరోజు చేసే పని బర్లు కాయడానికి వెల్లగా వారి కూతురు అయిన గడ్డం వైష్ణవి 10 సంవత్సరాలు రెండు రోజుల నుండి పాఠశాలకు వెళ్లకపోవడంతో పాఠశాలకు వెళ్ళమని తల్లితండ్రులు మందలించినందుకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తమ కూతురు మరణం లో వారికి ఎవరిపై ఎలాంటి అనుమానం లేదని తన తండ్రి అయిన గడ్డం వెంకటేష్ ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బీర్పూర్ హెడ్ కానిస్టేబుల్ బి. చందులాల్ తెలియజేసినారు.

## యువికాకు ఎంపికైన అశ్వినికి ప్రసంశలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



ఇస్రో వారి ప్రతిష్టాత్మక కార్యక్రమం యువికా2025 కి జగిత్యాల జిల్లా కోడిమ్యాల మండలం తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థిని కొలసాని అశ్విని ఎంపికైంది. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి కె రాము ఆమెను ఘనంగా సన్మానం చేసి భవిష్యత్తు లో శాస్త్రవేత్తగా ఎదగాలని ఆశిష్యులు అందజేశారు మరియు ప్రిన్సిపాల్ లావణ్య , విద్యార్థి తల్లిదండ్రులను , మోడల్ స్కూల్ సైన్స్ టీచర్లను అభినందించారు. ఈ సందర్భంగా 15 రోజులపాటు ఇస్రో శిక్షణ కు వెళ్తున్న అశ్వినికి శ్రద్ధ హాస్పిటల్ యాజమాన్యం మరియు ఫిజికల్ సైన్స్ ఫోరం సభ్యులు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ. కార్యక్రమం లో జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్,ప్రధానోపాధ్యాయులు బోగ రమేష్, ఎం ఇ వో దామోదర్ రెడ్డి , ఫిజికల్ సైన్స్ ఫోరం సభ్యులు శ్రీనివాసులు,రాజకిషన్,హరీష్,రామచంద్రం, ఎవిన్ రాజులు పాల్గొన్నారు.

## కన్నులపండుగగా శ్రీ సీతా రామస్వామి జాతర

మేడిపల్లి, ప్రభాతవార్త:



మేడిపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామంలో శుక్రవారం శ్రీ సీతా రామ స్వామి జాతర వైభవంగా జరిగింది. ఉదయం నుండి గ్రామంలోని, వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు స్వయంభూ వెలిసిన శ్రీ సీతా రామస్వామి కొండపైకి వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ సీతా రామస్వామి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఊరేగింపుగా తీసుకువచ్చి కొండచుట్టు ప్రదక్షణగా వెళ్ళగా గ్రామంలోని ఎడ్లబండ్లు, వివిధ వాహనాలు కొండ చుట్టూ తిరిగాయి. సీతా రామస్వామి పల్లకి ముందు హనుమాన్ దీక్షస్వాములు చప్పట్లతో నృత్యాలు చూపరులకు కనువిందు చేశాయి. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, రాజకీయ నాయకులు, పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## పొరండ్ల భీమేశ్వర స్వామి ఆలయంలో జాతర ఉత్సవాలు

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:

జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల గ్రామ శివారులో గల శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో శనివారం నుంచి మూడు రోజులపాటు జాతర ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు ఈనెల 12న సాయంత్రం స్వామివారి కళ్యాణం 13న ఒడిబియ్యం అన్నదానం 14న రథోత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు స్వామిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలి రానుండగా ఈ జాతర నిర్వహణ కోసం ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను చేయడం జరిగింది

## బిజెపి పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బీర్ పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల అధ్యక్షుడు ఆడెపు నరసయ్య ఆధ్వర్యంలో తుంగూరు గ్రామంలో పార్టీ క్రియాశీలక సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఇంఛార్జ్ గా రాయికల్ మండల బిజెపి సీనియర్ నాయకులు భూపతిపూర్ ప్యాక్స్ అధ్యక్షులు ఏనుగు ముత్యం రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, బిజెపి పార్టీ అందజేస్తున్న పథకాల ను గూర్చి శీర్షిక సభ్యులు ప్రజల్లోకి తీసుక పోవాల్సిన విషయలన్నిటిని క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు శ్రీపతి రమేష్, ఘర్శకుర్తి రమేష్, ఉయ్యాల స్వామి, మామిడిపల్లి లింగన్న, భూమేష్, బండారి రవి, గంగాధర్, లక్ష్మణ్ మరియు వివిధ గ్రామాల బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



బడుగు బలహీన వర్గాల పోరాట వీరుడు జ్యోతిభా పూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని మెట్టుపల్లి పట్టణంలో ముదిరాజ్ కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా బస్టాండ్ సమీప హైవేపై ఉన్న బడుగు బలహీన వర్గ పోరాట యోధుడు జ్యోతిభా పూలే విగ్రహానికి పూలమాల వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు జయంతి వేడుకల్లో భాగంగా ముదిరాజ్ కాన్సిడెంట్ అడ్వైజర్ డాక్టర్ ఆనంద్ బాబు మాట్లాడుతూ ఆయన కుల రహిత కోసం బడుగు బలహీన వర్గాల వారికి విద్య కోసం పీడిత ప్రజలను ఏకతాటిపై తీసుకువచ్చి చైతన్యం తెచ్చిన నాయకులు ముదిరాజ్ ముద్దుబిడ్డ జ్యోతిభా పూలే అని అన్నారు. రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర సెక్రెటరీ తోకల రాజేశ్వర్ మాట్లాడుతూ ఆయన చేసిన సేవలు దేశవ్యాప్తంగా బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందాయని ఆయన చైతన్న్య వల్ల పేద ప్రజలకు విద్యావకాశాలు వచ్చాయని అన్నారు. ముదిరాజ్ సంఘ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలయేసి ఘనంగా జయంతి వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ క్యాన్సన్స్ అడ్వైజర్ డాక్టర్ ఆనంద్ బాబు, రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర సెక్రెటరీ తోకల రాజేశ్వర్, ఉమ్మడి జిల్లా న్యాయ విభాగ అధ్యక్షులు వెలుగుల రాంబాబు ,మాజీ కౌన్సిలర్ యామ రాజయ్య ,జక్కం బాబు ,తోకల సత్యనారాయణ, మారంపల్లి శ్రీనివాస్ ,పెద్దగుండ పోచయ్య, మారంపల్లి సాయన్న చేగొండ శ్రీనివాస్ , జయరాజు, కృష్ణంరాజు ముదిరాజ్ పట్టణ కుల సంఘ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త:

మెట్ పల్లి పట్టణంలోని బర్కత్ పుర యూత్ ఆధ్వర్యంలో మదీన మస్జిద్ లో శుక్రవారం జుమ్మా నమాజ్ తర్వాత నల్ల బ్యాడ్జి లు ధరించి నిరసన వ్యక్తం చేసిన ముస్లింలు. వక్ఫ్ సవరణ బిల్లు ద్వారా మత స్వేచ్ఛ సమానత్వానికి హామీ ఇచ్చే రాజ్యాంగంలోని 14, 25, 26 ఆర్టికల్స్ లను నేరుగా ఉల్లంఘించడమే అవుతుందని, దీని ద్వారా ముస్లింల మతపరమైన స్వేచ్ఛలో జోక్యం చేసుకోవడం, ముస్లింల రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించడమే అవుతుందని, ఈ బిల్లు ద్వారా మసీదులు, ఈద్గాలు, శ్మశాన వాటికలు, అషూర్ ఖానా లు వంటి మతపరమైన ప్రదేశాలతో సహా వక్ఫ్ ఆస్తులకు తీవ్ర ముప్పు ఏర్పడుతుందని, ఇది వక్ఫ్ బోర్డుల అధికారాన్ని నిర్వీర్యం చేస్తుంది అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ముఫ్తీ అబూ బకర్, యం.డి. ఖదీర్, యం.డి. రయీస్, తమీజ్ బర్కత్ పుర యూత్ అధ్యక్షులు ఖాజా అజీమ్, ఉపాధ్యక్షులు సమీర్,



సోహేల్, అష్వక్, సమీర్, ఆబిద్, ముజ్జు, అలీం, ఆసీఫ్, సుమేర్, ఫయాజ్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పండ్లు పంపిణీ

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని డబ్బా గ్రామంలో ముదిరాజ్ మత్స్య కార్మిక శాఖ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మత్స్య కార్మిక చైర్మన్ సల్వాల రాజేశ్వర్ మహాత్మ జ్యోతిరావు పూలే గురించి వివరించారు. అనంతరం విద్యార్థులకు ఆయన జయంతిని గుర్తు చేస్తూ పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ జాన శంకర్, ముదిరాజ్ సంఘం పెద్దమనుషులు పందెన నర్సయ్య, గరిగే అశోక్, ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయులు, ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

## మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :




ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజ ల్లోకి తీసుకువెళ్లాలని ఇబ్రహీం పట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని కోమటి కొండాపూర్ గ్రామంలో శుక్రవారం జై బాపు జై భీమ్ జై సం విధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. రాజ్యాంగాన్ని రచించిన మేధావుల చిత్రప టాలను చేతిలో పట్టుకొని ప్రదర్శించారు. వారు చేసిన సేవలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూస రాజేశ్వర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దూదిగం గంగాధర్, మాజీ ఎంపిటిసి జెలేస్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతికి ఏర్పాట్లు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



ఈ నెల 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహాలను,పరిసర ప్రాంతాలలో శుభ్రం చేయించినట్లు మున్సిపల్ కమిషనర్ మోహన్ తెలిపారు. పట్టణంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పార్కులో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షి ంచి,తదనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. మెట్పల్లి పట్టణంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఏడు విగ్రహాలకు పెయింటింగ్ వేయడం జరుగుతుందని, అన్ని విగ్రహాల వద్ద పారిశుధ్య పనులు చేపట్టి క్లీనింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. వన మహోత్సవంలో భాగంగా నేషనల్ హైవే డివైడర్ పైన ట్యాంకర్ ద్వారా వాటర్ పట్టడం జరుగుతుందని తెలిపినారు .ఈకార్యక్రమంలో ఇన్చార్జి స్థానిటరి ఇన్స్పెక్టర్ రత్నాకర్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్,నిజాం,అశోక్, నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని సంగెం, నాగులపేట గ్రామాల్లో ఐకేపీ,ప్యాక్స్‌ల ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను కోరుట్ల ఎమ్మెల్యే కల్వ కుంట్ల సంజయ్ శుక్రవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంటర్కు ధాన్యం తీసుకొచ్చే రైతులకు ఎలాంటి ఆసౌకర్యాలు కలవకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలన్నారు. వేసవి దృష్ట్యా సెంటర్ ప్రాంతాల్లో రైతులకు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చీటీ వెంకట్రావు, సుదవేణి భూమయ్య, కాశిరెడ్డి మోహన్ రెడ్డి లతోపాటు నాయకులు పాల్గొన్నారు

మెట్‌పల్లి వార్త

# బిజెపి ఆధ్వర్యంలో గావ్ చలో అభియాన్

మెట్ పల్లి,ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కొమ్ముల రాజుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని చౌలమద్ది గ్రామంలో శుక్రవారం గావ్ చలో అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి పురాతన దేవాలయం అయినటువంటి ఆంజనేయ స్వామి గుడిని సందర్శించి, అక్కడ స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించి,అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి అంగన్వాడి నిర్వాహకులతో మాట్లాడారు. అలాగే స్థానిక రేషన్ షాప్ వద్ద నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత రేషన్ బియ్యం ప్రారంభించి,కేంద్ర ప్రభుత్వం రేషన్ బియ్యం ఇస్తున్న విషయాన్ని లబ్ధిదారులకు వివరించారు. భారతీయ జనతా పార్టీ సీనియర్ కార్యకర్తలు బలిజె లక్ష్మి ్మ రాజాం,ముస్కు రాజారెడ్డి, గుజ్జరి కొండయ్య లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజుపాల్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ దేశం సంక్షేమం, అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని, పేద ప్రజల సంక్షేమం కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎల్లవేళలా పనిచేస్తుందని కొనియాడారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల లక్ష ్యంగా కార్యకర్తలందరూ పనిచేయాలని దిశ నిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు ఆకుల శ్రీనివాస్, కొట్టాల శ్రీనివాస్,చిలువేరు మల్లేష్,పుడకారం వెంకటేష్, నాగెల్లి సంజీవ్,నంగి సుభాష్, బద్దం రాజకుమార్,అల్లూరి రాజేశ్వర్,జగడం ప్రతాప్, సూర్యప్రతాప్,వెంకటేష్, మహేందర్, చిన్నమల్లయ్య, మల్లేష్,రాకేష్, రాజు,రమేష్,జలపతి,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఆధ్వర్యంలో చిరుధాన్యాలపై అవగాహన

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మండలం లోని చౌలమద్ది, వేంపేట గ్రామాల్లో పోషణ పక్షంలో భాగంగా ఐసిడిఎస్, ఆరోగ్యశాఖ, పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ్, చిరుధాన్యాలపై శుక్ర వారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాలను ఉపయో గించి ఆహార పదార్థాల ప్రదర్శన, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, హ్యాండ్ వాష్ , శానిటేషన్, బాలామృతము, బాలామృతం ప్లస్ గురించి ప్రత్యేకమైనటువంటి సలహాలు సూచనలు తల్లులకు ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో ఐసిడి ఎస్ సూపర్వైజర్ షమ్మీ సుల్తానా,గ్రామ కార్యదర్శి మెరుగు అశోక్ గౌడ్, ఏఎన్ఎం సువర్ణ, అంగన్వాడి టీచర్లు దీప,జయ లక్ష్మీ ్మ, అరుణ,రాజేశ్వరి, గంగాజల, ఆశా కార్యకర్తలు లక్ష్మి ్మ,పద్మ,దీప, సంజీవ,గర్భిణీ స్త్రీలు బాలిం తలు,మహిళలు,కిషోర బాలికలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఆలయ పునః ప్రతిష్ట వేడుకలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని నాగుల పేటలో శివాలయం అభయాం జనేయ స్వామి పున నిర్మాణ ప్రతిష్టాపన ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. శుక్రవారం ఆలయంలో స్థాపిత దేవత పూజా కార్యక్రమాలు హోమము, యజ్ఞము ఫలాదివాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాతలు చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి చైతన్య జ్యోతి దంపతులు, ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సింగిరెడ్డి నారాయణరెడ్డి, సర్పంచ్ మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వీర్నపల్లి మండలంలో గావ్ చేలో బస్తీ చేలో కార్యక్రమం

వీర్నపల్లి ప్రభాత వార్త //



భారతీయ జనతా పార్టీ నాయకులు మండలంలో గావుచేలో బస్తీ చేలో కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మాలోత్ లక్ పతి నాయక్ ఇంచార్జ్ మాడుగుల లింబద్రి ఆధ్వర్యంలో వీర్నపల్లి మండలం బాబా చెరువు తండా గ్రామంలో బస్తీ ప్రజలతో సమావేశం నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, పథకాలను చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమలను గ్రామాల్లో7 ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు, బోడో వెంకట్, మాలత్ ప్రకాష్ నాయక్,బానోత్ పెద్దరాజు, రఘుపతి,రాంరెడ్డి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న కోడెలకు వరి గడ్డికట్టలు అందజేత

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



వేములవాడ రాజ రాజేశ్వర స్వామి సన్నిధిలో ఉన్న కోడెలకు దాత శుక్రవారం వరి గడ్డి కట్టలు అందించారు. మండలములోని ఓబులాపురం గ్రామానికి చెందిన మంద నాగరాజు దాదాపు 7వేల రూపాయలు విలువ చేసే గడ్డి కట్టలను తన స్వంత ఖర్చులతో ట్రాక్టర్ ద్వారా తీసుకెళ్లి ఆలయ పరిధిలో ఉన్న గోశాలకు అప్పగించినట్లు తెలిపారు. వేసవి దృష్ట్యా ఆలయ పరిధిలో ఉన్న గోవులకు ఆహార కొరత రాకుండా చిన్న సాయం చేశానని నాగరాజు పేర్కొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే కు కలెక్టర్ ఘన నివాళి

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త



మహాత్మ జ్యోతిరావు పూలే కు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఘనంగా నివాళులు అర్పించారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ హాజరై జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతిరావు పూలే సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజ మనోహర్ రావు, డీపీఆర్ఓ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రం పరిశీలన

వీర్నపల్లి ప్రభాత వార్త//

మండలంలోని కంచర్ల ఒడ్డెర కాలనీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన డి ఆర్ డి ఏ అధికారి ఎస్ ఆర్ పి స్వప్న శుక్రవారం రోజు సంఘం అధ్యక్షురాలు విజయ వి ఓ ఏ జయశిల బి కే మాచర్ల హరీష్ రైతులతో కలసి పరిశీలించారు



# ఆలయ అభివృద్ధి కొరకు ఫారెస్ట్ అధికారులు సహకరించాలి

వీర్నపల్లి ప్రభాత వార్త//



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామం ఆంజనేయస్వాములు ఆలయ కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధి విషయమై మాట్లాడుతూ అటవీశాఖ అధికారులు మండల ప్రజాప్రతినిధులు సహకరిస్తే కంచర్ల దాసంజనేయ ఆలయం వద్ద నీటి కొరత తీరుతుందని అలాగే ఆలయం నుండి రాశిగుట్ట పైన ఉన్న ఆంజనేయస్వామిని దర్శించుకోవడానికి పాదాచరులు కాలినడకన వెళ్ళడానికి త్రోవ అవసరం ఉందాని ఇట్టి దారి ఏర్పాటు కొరకు ఫారెస్ట్ అధికారులు సహకరించాలని ఆలయ కమిటీ అధ్యక్షులు గోగుల రమేష్ స్వామి కమిటీ స్వాములు కోరడం జరిగింది ఫారెస్ట్ అధికారులు రాశిగుట్ట పైకి ప్రజలు వెళ్ళడానికి దారి కొరకు అలాగే ఆలయం వద్ద ప్రజలు భక్తులకు,జంతుజీవాలకు నీటి కొరకు బోర్ వేయడానికి ఫారెస్ట్ అధికారులు సహకరించాలని కొరారు ఆలయ ఉపాధ్యక్షులు అబ్బాణవేణి రమేష్, కోశాధికారి బండి మహేందర్, గురుస్వామి ఎర్రవేణి అంజయ్య స్వామి, సభ్యులు తాటికొండ తిరుపతి, మాచర్ల రవి, అబ్బానవేణి దామోదర్, అబ్బాణవేణి నరేష్, బండి హన్మాండ్లు, బోదాసు శ్రీను, అబ్బానవేణి రవి, దూది అనిల్, మరాఠి నర్సయ్య, దూది దేవయ్య స్వాములు ఉన్నారు

# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మ్తండలములోని ముస్కానిపేట గ్రామంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.గ్రామములో ఉన్న విగ్రహానికి పూలమాల వేసి పలువురు నాయకులు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఎలుగందుల ప్రసాద్, మాజీ ఎంపిపి గుడిసే అయిలయ్యాయాదవ్, మాజీ సర్పంచ్ పోతరాజు పర్శరాం,డైరెక్టర్లు తాట్ల వీరేశం, గుండ్రెడ్డి రాజు, మచ్చకుమార్, సావనపెల్లి శంకర్, నాగరాజు, బాబు, కుల సంఘాల నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కంధకాలను సరైన కొలతలతో పూర్తి చేయాలి

వీర్నపల్లి ప్రభాత వార్త//

మండలంలో నిర్వహిస్తున్న ఉపాధి పనులలో కూలీలు సరైన కొలతలతో పనులు పూర్తి చేయాలని వీర్నపల్లి గ్రామం స్మశాన వాటిక అడవి ప్రాంతంలో నిర్వహిస్తున్న ఉపాధి పనులను ఉద్దేశించి ఫీల్డ్ అస్టెంట్ అజ్మీరా రాజు నాయక్, మేట్ రాదారపు లింబాద్రి కూలీలతో అన్నారు ఉదయం తొందరా వచ్చి పనులకు హాజరు కావాలని ఎండ తీవ్రంగా ఉన్న కారణంగా సరిపోయే అన్ని నీటిని వెంట తెచ్చుకోవాలని అన్నారు తౌటు అజయ్, బోడ పృద్వి రాజ్, కూలీలు ఉన్నారు



# సిరిసిల్ల వార్త

## హెడ్ కానిస్టేబుళ్ళుగా పదోన్నతులు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు కానిస్టేబుళ్ల పదోన్నతి పొందినట్లు ఎసై శ్రీకాంత్ గౌడ్ శుక్రవారం పేర్కొన్నారు. కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న రామంచ తిరుపతి మరియు మల్యాల మోహన్ కు హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందినారన్నారు. ఎస్సై శ్రీ కదిరె శ్రీకాంత్ గౌడ్ వారిని సన్మానించి అభినందించారు. మరింత భాద్యతగా విధులు నిర్వహిస్తూ, ప్రజలకు సేవలు అందించాలని సూచించారు.

## వైభవంగా పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలో వైభవంగా జరిగింది. గ్రామ పురోహితులు రాచర్ల పార్ధసారథి శర్మ ఆధ్వర్యంలో కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా సాగింది. ముందుగా పెద్ద ఎత్తున మహిళలు బోనాలు తీసి అమ్మవారికి సమర్పించారు. కళ్యాణ మహోత్సవంలో ముదిరాజ్ సంఘ ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవారికి ఓడిబియ్యము మంగళహారతులతో పాటు కట్న కానుకలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం నిర్వహించగా పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని అమ్మవారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. కళ్యాణ మహోత్సవంలో భాగంగా సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి లతోపాటు పలువు నాయకులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# రైతులు ప్రభుత్వ మద్దతు ధరను పొందాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

మండలంలోని అనంతారం, చిక్కువానిపల్లె, జంగం రెడ్డిపల్లె, వెంకట్రావు పల్లె, సోమారంపేట, రేపాక గ్రామాల్లో శుక్రవారం వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ చైతన్య, ప్రసాద్ లు ప్రారంభించారు. ఐకెపి ఆధ్వర్యంలో జరిగే కొనుగోలు కేంద్రాల్లో రైతులు నాణ్యమైన ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ఎపిఎం వాణిశ్రీ, కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి,మాజీ పాక్స్ చైర్మన్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి,మాజీ ఎంపిపి ఐలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, అల్లెపు రజినీకాంత్, రాజేశం, వీరేశం, సురేందర్ రెడ్డి,మహిళా అధ్యక్షులు జ్యోతి, సిసిలు,మహిళా సంఘాల సభ్యులు, గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# కెసిఆర్ లేకుంటే తెలంగాణ రాష్ట్రం వచ్చేదే కాదు..

**బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు అంటే ప్రజల పండుగ..**

**ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్..**

<u>మానకొండూర్, ప్రభాతవార్త :</u>

తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పుట్టి ఉండకపోయి ఉంటే, బిఆర్ఎస్ పార్టీ స్థాపించే వారు కాదని, బిఆర్ఎస్ పార్టీ లేకుంటే తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదని, తెలంగాణ రాష్ట్రం రాకపోయి ఉంటే ఉమ్మడి పాలనలో తెలంగాణ ప్రజలు దరిద్రం అనుభవించే వారిని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కరీంనగర్ పట్టణంలోని ఓ ప్రైవేట్ హోటల్లో మాజీ ఎంపీ వినోద్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ... తెలంగాణ ప్రజల కోసం పుట్టిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని, బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు అంటే ప్రజలు జరుపుకునే పండగ అన్నారు. కరీంనగర్ అంటేనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఇష్టమైన జిల్లా అని ఎన్నో సందర్భాల్లో చెప్పడం జరిగిందని, కరీంనగర్ లో ప్రారంభించిన ఏ కార్యక్రమమైన విజయవంతమవుతుందని వారు భావిస్తారని, 2001లో పార్టీని కరీంనగర్ లోనే ప్రారంభించారని, తదనంతరం రైతుబంధు, దళిత బంధులాంటి గొప్ప కార్యక్రమాలు ఇక్కడే వారు ప్రారంభించారని, ప్రజల సంక్షేమం కోసం వారు చేపట్టిన ప్రతి ఒక్క కార్యక్రమం విజయవంతమైందన్నారు. అదేవిధంగా సిల్వర్ జూబ్లీ వేడుకలకు కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రతిఒక్క బి ఆర్ ఎస్ కుటుంబ సభ్యులు తరలివెళ్లేందుకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1,50,000 మందికి తగ్గకుండా సభకు వెళ్లేందుకు అన్ని చర్యలను తీసుకున్నామన్నారు. ముఖ్యంగా ప్రజలను సభకు తరలించడానికి రవాణాకు సంబంధించి ఆర్టీసీ నుండి 400 బస్సులను ఏర్పాటు చేశామన్నారు. వాటికి డబ్బులను కూడా చెల్లించడం జరిగిందన్నారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో బిఆర్ఎస్ కుటుంబ సభ్యులతో సమావేశాలు నిర్వహించామని, సభకు తరలివచ్చేందుకు బిఆర్ఎస్ కార్యకర్తలతో పాటు ఇటు ప్రజల్లో కూడా చాలా డిమాండ్ ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఇంకా 200 బస్సులు కావాలని ఆర్టీసీని అడగనున్నట్టు వారి తెలిపారు. ఆర్టీసి రవాణా తోపాటు, పలు ప్రైవేట్ పాఠశాలల బస్సులతో పాటు, మహారాష్ట్ర నుండి కూడా బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలంటే ప్రజల పండుగని... తెలంగాణ ప్రజల కోసం పుట్టిన పార్టీ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలకు సన్నద్ధం కావడానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇదివరకే బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం నిర్వహించారని, రేపు మరొకసారి వారు కరీంనగర్ కు రానున్నారని, పార్టీ ముఖ్య నాయకులతో, చింతకుంట లోగల బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నారని తెలిపారు. ఇప్పటివరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎలాంటి ఏర్పాట్లు చేసుకున్నామో, ఏవిధంగా కార్యచరణ రూపొందించుకున్నామో ఆ నివేదికను సమావేశంలో వారికి అందజేయనున్నట్టు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 10 ఏళ్ళు తెలంగాణ రాష్ట్రం గణనీయంగా అభివృద్ధి చెందిందని, అందులో కరీంనగర్ ది ప్రత్యేక స్థానం అన్నారు. అప్పటి ఎంపీ వినోద్ కుమార్, ఎమ్మెల్యేగా నేను అప్పటి మంత్రి ఈటల రాజేందర్ లో కలిసి, సబర్మతి రివర్ ఫ్రంట్ ను అధ్యయనం చేసి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఒప్పించి సుమారు 750 కోట్ల రూపాయలతో, కరీంనగర్లో మానేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును ప్రారంభించి పనులను చేపట్టామని, అయితే ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో స్విచ్ ఆఫ్ చేసినట్టే పనులను ఆపేసారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నేడు మంత్రి పొన్నం ప్రభాకర్ మూసీ నదిని సబర్మతి రివర్ ఫ్రంట్ మాదిరిగా అభివృద్ధి చేస్తానని వారు చెప్పడం శోచనీయమన్నారు. ఎలాంటి ప్రారంభోత్సవం చేయకుండా, స్థలసేకరణ చేయకుండా, ఎలాంటి పర్యావరణ అనుమతులను తీసుకోకుండా, మూసినదిని అభివృద్ధి చేస్తాననడం వారికే చెందిందన్నారు. కరీంనగర్ లో అన్ని అనుమతులు ఉండి , టూరిజం శాఖ ద్వారా 100 కోట్ల రూపాయల నిధులు మంజూరై, అదేవిధంగా 542 కోట్ల రూపాయలతో జీవో కూడా మంజూరై ఉన్న ప్రాజెక్టును మొదటగా పూర్తిచేయండని వారికి హితవు పలికారు. కాలేశ్వరం ప్రాజెక్టును నిలిపివేసినట్టు, అదేవిధంగా కరీంనగర్ బ్రహ్మోత్సవాల వేడుకలను చేయకుండా అడ్డుకున్నట్టు, మానేరు రివర్ ఫ్రంట్ ను కూడా ఆపేసారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా కరీంనగర్ కే తలమానికమైన కేబుల్ బ్రిడ్జి పూర్తిగా నిరక్ష్యాన్లికి గురైందని, కనీసం బ్రిడ్జి పైన తారు వేయకుండా గుంతలుగా ఉన్న పరిస్థితి నెలకొందన్నారు. డైనమిక్ లైట్స్ వెలగకుండా పోయాయని, వాటిని పట్టించుకున్న నాథుడే లేడన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సంవత్సరనరం కాలం పూర్తయిందని, కానీ ప్రజలకు చేసింది శూన్యమన్నారు. ప్రభుత్వ పాలన కుంటుపడిందని వారు విమర్శించారు. ఇప్పటికైన ఎవరో ఒక మంత్రి జిల్లాకు ఇన్చార్జిగా ఉండి , మా ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్లు, ఉమ, కనుమల్ల విజయ, మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ అక్బర్, బి ఆర్ ఎస్ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, ఏనుగు రవీందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు గడ్డం నాగరాజు, మాజీ కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## అందరూ చదవాలి, అందరూ ఎదగాలి

**అదే జ్యోతిబాపులే లక్ష్యం**

**ఉల్లంపల్లి, సుందరగిరిలో మహాత్మ జ్యోతిబాపులే 199 వ జయంతి ఉత్సవాలు**

<u>చిగురుమామిడి, ప్రభాత వార్త:</u>

జీవించి ఉన్నంత కాలం కుల వివక్ష పైన, సమాజం లోని అసమానతలపై పోరాడిన ఆదర్శమూర్తులు సావిత్రి భాయ్ పూలె, జ్యోతిభాపులే గార్లు అని, అంతటి మహనీయుడు అయిన మహాత్మ జ్యోతిభాపులే 199 వ జయంతి ఉత్సవాలను చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామం లో యువప్రతిభ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సుధగోని శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కేక్ కట్ చేసి పూలమాలలు వేసి ఆ మహనీయుడి ఆశయాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఉల్లంపల్లి లో ఉన్న రెండు అంగన్ వాడీ కేంద్రాల్లోని పిల్లలు ఉల్లాసంగా ఆడుకొనుటకు ఆట బొమ్మలను డొనేషన్ చేసారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు సామాజిక సేవకుడు సుధగోని శ్రీనివాస్ పూలె గురుంచి మాట్లాడుతూ అతనొక నవయుగ వైతాలీకుడు, సామాజిక జ్ఞానోదయుడు, గొప్ప సంఘ సంస్కర్త, మహా తత్వవేత్త, విప్లవ రచయిత, అణగారిన వర్గాల అభ్యున్నతే అతడి లక్ష్యం. ఆ మహనీయుడే నా జీవితానికి స్ఫూర్తి అని భవిష్యత్ లో కూడా చదువు కోసం ఆర్థికంగా కష్టాలు అనుభవిస్తున్న విద్యార్థులకు తనకు తోచినంత సహాయం చేయటం లో ఎప్పుడు ముందుంటాను అని చెప్పారు. మార్కెట్ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ విద్యాభివృద్ధి కోసం పాటుపడిన సంఘ సంస్కర్త నవ సమాజ స్థాపన లో బావి తరాలకు స్ఫూర్తి ప్రధాత అయిన పూలె దంపతుల విగ్రహాలను ఎక్కడ లేని విధంగా చిన్న గ్రామం అయిన ఉల్లంపల్లి లో స్థాపించిన సుధగోని మానస శ్రీనివాస్ దంపతులను అభినందించారు. అంతేకాకుండా ఆ మహనీయుల ఆలోచన విధానం, విగ్రహ దాతలు అయిన మానస శ్రీనివాస్ దంపతులకు కూడ ఉండబట్టే ఇంత మంచి కార్యక్రమం చేయగలిగారు. ఈ జిల్లాలోనే ఉల్లంపల్లి గ్రామం కి ప్రత్యేక గుర్తింపు తీసుకొని వచ్చారు అని కొనియాడారు. మండల తహసీల్దార్ రమేష్, ఎంపీడీఓ మధుసూదన్ గార్లు మాట్లాడుతూ మహిళల చదువు కోసం పూలె దంపతులు వారి జీవితాన్ని దారపోశారు. వారి పోరాటం ఫలితం వలనే మనమంతా ఈ రోజు ఇక్కడ స్వేచ్ఛ గా మాట్లాడుతూ జీవించగలుగుతున్నాం అన్నారు. ఇంతటి మహనీయుల విగ్రహాలను ఉల్లంపల్లి గ్రామం లో యూనివర్సిటీ స్థాయిలో నిర్మాణం చేయటమే కాకుండా రేపటి భావి భారత పౌరులు అయిన చిన్న పిల్లలకు ఆట వస్తువులు ఇచ్చి వాళ్ళ చిరునవ్వు కోసమై డొనేషన్ చేసిన సుధగోని మానస శ్రీనివాస్ దంపతులను ప్రత్యేకంగా అభినందించి వారిని శాలువాతో సత్కరించారు. ఓయూ జేఏసీ చైర్మన్ గంపల శ్రీనివాస్ మాట్లాడుతూ కుగ్రామము అనుకున్న ఉల్లంపల్లి ని ఈ మహనీయుల విగ్రహాలతో జిల్లాస్థాయిలో వన్నె తెచ్చే విధంగా ఏర్పాట్లు చేయడం చాలా సంతోషము అన్నారు. వారి త్యాగ ఫలం అందరికి తెలిసి సమాజం లో పెను మార్పుకు నాంది పడింది అన్నారు. ఈ రోజు మండల స్థాయి, జిల్లా స్థాయి అధికారులు కూడ ఉల్లంపల్లి గ్రామం పేరుని తరతరాలు గుర్తు ఉంచుకుంటారు అని తెలుపుతూ విగ్రహ ధాత దంపతులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అంగన్వాడీ టీచర్స్ కోల శారద, నర్సింగోజు పద్మ గార్లు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం చిన్న పిల్లలకు ఆడుకొనుటకు ఆటబొమ్మలను డొనేషన్ చేసిన సుధగోని మానస శ్రీనివాస్ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి సత్కారం చేసారు. సుందరగిరి గ్రామం లో కూడా జ్యోతి బాపులే జయంతి వేడుకలు గణంగా నిర్వహించారు. విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రాజశేఖర్ రెడ్డి, ఉల్లంపల్లి, సుందరగిరి గ్రామ పంచాయతీ కార్యదర్శులు సంపత్, జ్యోతి, మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్, ఉల్లంపల్లి, సుందరగిరి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు కాణవేని శివకుమార్, ఎనగందుల లక్ష్మణ్, సుధగోని రాజు, సుధగోని రామచంద్రం, దాసరి ప్రవీణ్ కుమార్, సుందరగిరి మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, గందె సంతోష్, రామోజు కృష్ణమాచారి, జంగ శ్రీనివాస్ రెడ్డి, వంతడుపుల దిలీప్ కుమార్, ప్రధానోపాధ్యాయులు సాధిక్ అలీ, అంగన్వాడీ టీచర్స్ శారద, పద్మ, యువప్రతిభ యూత్ సభ్యులు సుధగోని దినేష్, బుర్ర సంపత్ కుమార్ నాంపల్లి తిరుపతి, కొలిపాక పవన్, పాల్గొన్నారు.



## పోషణ పక్షం - 2025 సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

<u>కమలాపూర్, ప్రభాత వార్త:</u>

చిన్నారులు, గర్భిణులు, బాలింతలు పోషకాహారం లోపాన్ని అధిగమించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారేలా ఐసీడీఎస్ సూపర్వైజర్ ఆధ్వర్యంలో కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్షం(పోషణ పక్వాడ్) నిర్వహించారు. ఇందులో భాగంగా స్త్రీ విముక్తి అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శిశువు పుట్టినప్పటి నుంచి 1000 రోజుల వరకు మానిటర్ చేయనున్నారు. పోషక విలువలు, అదనపు ఆహార విశిష్టత, తల్లిపాల ప్రాముఖ్యత, రక్తహీనత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ నెల 8వ తేదీ నుంచి ప్రారంభించిన పోషణ పక్షం 2025 (పోషణ పక్వాడ్) కార్యక్రమం ఈనెల 22వ తేదీ వరకు కొనసాగనుందని, తల్లులు, పిల్లల సంపూర్ణ ఆరోగ్యమే ధ్యేయంగా కార్యక్రమం కొనసాగనుందని తెలిపారు. చిన్నారులు, కిశోర బాలికలు, బాలింతలు, గర్భిణులను పోషకాహారం లోపం నుండి విముక్తులను చేసేందుకు ఈ పోషణ పక్వాడి కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్స్ శారద, పద్మ, కోమల, వివో అధ్యక్షులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జ్యోతిభాపూలే జయంతి వేడుకలు

<u>వీణవంక, ప్రభాత వార్త:</u>

వీణవంక మండలం ఇప్పలపల్లి గ్రామంలో ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అణగారిన జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ఫిషరీస్ చైర్మన్ ఎలవెన సదయ్య, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలవేన రమేష్, గ్రామస్థులు శ్యాం సుందర్, లక్ష్మణ్, రవీందర్, సందీప్ లు పాల్గొన్నారు.



# గొప్ప దార్శనీకుడు, సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జ్యోతిరావు పూలే ఆశయాలు కొనసాగించాలి

### జయంతి ఉత్సవాలలో పలువురు వక్తలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**
సామాజిక రుగ్మతలను రూపుమాపి బహుజనుల అభివృద్ధికి కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త, దార్శనీకుడు మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు శాతవాహన యూనివర్సిటీ చౌరస్తా గల పూలే విగ్రహం వద్ద ఘనంగా శుక్రవారం నిర్వహించారు. మానకొండూరు శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్షీ ్మ కిరణ్ సహా పలువురు బీసీ సంఘాల నేతలు, అధికారులు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే వంటి సంఘసంస్కర్తల కృషివల్లే నేటి సమాజం చైతన్యవంతంగా ఉందన్నారు. సమాజ రుగ్మతలను, మూఢాచారాలను అస్పృశ్యతలను రూపుమాపిన జ్యోతి రావు పూలే ఆశయాలు కొనసాగించాలని అన్నారు. ఆయన స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల కుల గణన చేపట్టిందని, బీసీల రిజర్వేషన్ కోసం చర్యలు తీసుకున్నదని తెలిపారు. శాతవాహన యూనివర్సిటీ ముందు గల జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద చౌరస్తాను అభివృద్ధి చేస్తామని, 15 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. నగరంలోని మహాత్మా గాంధీ, జగ్జీవన్ రామ్, అంబేద్కర్ విగ్రహ కూడళ్లను కూడా అభివృద్ధి పరుస్తామన్నారు. బీసీలంతా ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ చదువే అభివృద్ధి మార్గమని సూచించి ఆనాటి రోజుల్లో మహిళా చదువును ప్రోత్సహించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. మహిళలను వంటింటికే పరిమితం చేసిన రోజుల్లో తన సతీమణి సావిత్రిబాయి పూలేను చదివించడంతోపాటు మహిళా పాఠశాలలను స్థాపించిన విషయాన్ని గుర్తు చేశారు. భర్త మరణించిన స్త్రీలకు ఆశ్రమాలు ఏర్పాటు చేసి వారు చదువుకునేలా ప్రోత్సహించారని, ఆడపిల్లల భ్రూణ హత్యలను నివారించాలని తెలిపారు. సమాజాభివృద్ధికి ఎంతో కష్టపడిన పూలే త్యాగాలు మరువలేనివని, ఆయన మార్గాన్ని ఆచరించాలని అన్నారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ ఆనాటి కాలంలో ప్రజలను చైతన్యం చేయడంలో పూలే కీలక పాత్ర పోషించారని అన్నారు. తన సతీమణి సావిత్రిబాయి పూలేను చదివించడమే కాకుండా మొదటి మహిళా ఉపాధ్యాయురాలు అయ్యేలా ప్రోత్సహించారని గుర్తు చేశారు. సామాజిక న్యాయం కోసం పోరాడిన పూలే స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిబాపూలే రాసిన పుస్తకాన్ని తెలుగు, ఇంగ్లీష్ అనువాద పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, పలువురు బీసీ సంఘాల నేతలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## రేణిగుంట లో శుక్రవారం సభ...

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**
తిమ్మాపూర్ మండలంలోని రేణిగుంట గ్రామంలో శుక్రవారం సభా కార్యక్రమంలో భాగంగా మహిళలు, గర్భిణీలకు, బాలింతలకు కోసం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమం సూపర్వైజర్ ఇస్రాత్ సుల్తానా ఆధ్వర్యంలో జరిగింది. సుపర్వైజర్ ఇస్రాత్ సుల్తానా మాట్లాడుతూ పోషకాహార ప్రాముఖ్యత గురించి వివరించారు. గర్భిణీలు,



తల్లులు, చిన్నారులు ఆరోగ్యంగా ఉండాలంటే సరైన పోషకాహారం ఎంత అవసరమో చెప్పారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాల గురించి వివరించారు. పురుషులకు కూడా ఇది తెలిసి కుటుంబం మొత్తానికి మేలు జరగాలని చెప్పేందుకు ప్రత్యేకంగా పురుషులతో వంటలు నిర్వహించి అవగాహన కల్పించారు. అనంతరం మహిళ సాధికారిక కేంద్రం నుండి కవిత మాట్లాడారు. మహిళలు తమ అభివృద్ధికి ప్రభుత్వ పథకాలు ఎలా ఉపయోగించుకోవాలో, ఉపాధి అవకాశాలు ఎలా పొందాలో వివరించారు. బాలల పరిరక్షణ విభాగం నుండి రమేష్ పాల్గొని మిషన్ వాత్సల్య పథకం సేవలు, పిల్లల ఆరోగ్యం, విద్య, సంక్షేమానికి ప్రభుత్వ మిచ్చే మద్దతు గురించి వివరించారు. చైల్డ్ హెల్ప్ లైన్ 1098 గురించి సాయి కిరణ్ గౌడ్ మాట్లాడుతూ పిల్లలు ఏవైనా ఇబ్బందులు ఎదుర్కొంటే లేదా మనం గమనించినా వెంటనే 1098కి ఫోన్ చేయాలని చెప్పారు. సోషల్ మీడియా వాడకంపై జాగ్రత్తలు, అందులో ఉండే ప్రమాదాల గురించి కూడా చర్చించారు. యువత ఆ విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోషణ పక్షం సందర్భంగా ప్రీస్కూల్ మేళా, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులకు ప్రత్యేకంగా పోషకాహారం అందిస్తూ, తల్లిదండ్రులకు అవసరమైన సమాచారం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ రజిత, స్వరూప, సరోజ, ఆశాలు అరుణ, విజయలక్షి ్మ గర్భిణీలు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు

# కార్మిక చట్టాలను బిజెపి, కాంగ్రెస్ పార్టీలు అణచివేస్తున్నయ్.

### .సిఐటియు జిల్లా అధ్యక్షుడు గీట్ల ముకుంద రెడ్డి

**మానకొండూర్, ప్రభాతవార్త :**
కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కార్మిక చట్టాలను అణచివేస్తున్నాయని సిఐటియు జిల్లా అధ్యక్షుడు గీట్ల ముకుంద రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని సదాశివపల్లి, మానకొండూర్ రైస్ మిల్ ఆపరేటర్లు, హమాలి సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు గీట్ల ముకుంద రెడ్డి పాల్గొని, చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షుడు బిటి రణధీవే వర్ధంతి ఏప్రిల్ 6 నుండి ఏప్రిల్ 14 డా,, బి ఆర్ అంబేద్కర్ జయంతి వరకు నిర్వహిస్తున్న "సామాజిక న్యాయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న నేటికీ వర్గ దోపిడీ, సామాజిక అనచివేతలు వివిధ రూపాల్లో కొనసాగుతున్నాయన్నారు. 170 సంవత్సరాల క్రితమే మహాత్మ జ్యోతిరావు పూలే దళిత, బలహీన వర్గాలకు పై కొనసాగుతున్న సామాజిక అంచవేతలకు వ్యతిరేకంగా పోరాడారు. మహిళ, బలహీనవర్గాల, దళితుల చదువు కోసం పోరాడమే కాకుండా స్వయంగా పాఠశాలలు నిర్వహించారని తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతుల పోరాట స్ఫూర్తితో నేడు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మనువాద, కార్పొరేట్ విద్యా విధానమైన నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. విద్యార్థులు, యువకులు తమ కాళ్లపై తాము నిలబడే శాస్త్రీయ విద్యా విధానానికి ఉద్యమించాలన్నారు. కార్మిక వర్గం దేశ స్వాతంత్రానికి ముందు బ్రిటిష్ కాలంలో, స్వాతంత్ర అనంతరం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కార్పొరేట్ సంస్థలకు, ప్రైవేటు యజమానులకు ఉపయోగపడే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడుల రద్దు కోసం కార్మిక వర్గం ఉద్యమించాలని కోరారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్మిక పోరాటాలపై తీవ్ర అణిచివేత చర్యలు చేపడుతున్నదని, సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కనీస వేతనాల జీవోలను సవరించడం లేదన్నారు. కార్మికుల, రైతుల, విద్యార్థి, యువజన, ఉద్యోగుల సమస్యలు బూర్జువా పార్టీలు పరిష్కరించలేవని, ఎర్రజెండా మాత్రమే ఏకైక మార్గం, ఎర్రజెండా నీడలో పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు సిహెచ్ భద్రయ్య, ప్రధాన కార్యదర్శి గట్టు సతీష్, రైస్ మిల్ హమాలీ యూనియన్ అధ్యక్షులు చౌదరి సంపత్, నాయకులు పోచయ్య, రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ నాయకులు దండు నరసయ్య, ఎస్ రమేష్, వెంకటేష్, సమ్మయ్య, శ్యామ్, గట్టు తిరుపతి, ఇజ్జగిరి రాజు, రాములు, గంగయ్య పాల్గొన్నారు.



## కాల్వల గ్రామంలో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ దాడులు

**శంకరపట్నం, ప్రభాతవార్త:**
మండలంలోని కల్వల గ్రామంలో శుక్రవారం కరీంనగర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పి.శ్రీనివాసరావు, ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ సి ఐ కె. నాగేశ్వరరావు, ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించగా శివరాత్రి మల్లయ్య అనే వ్యక్తి వద్ద 2 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని, నాటుసారా తయారీ కొరకు ఉపయోగించే (200)లీటర్ల బెల్లం పానకం, తయారీ సామాగ్రి ధ్వంసం చేసి అతనిపై కేసు నమోదు చేసినట్లు టాస్క్ ఫోర్స్ ది। తెలిపారు. ఇట్టి దాడులలో హెడ్ కానిస్టేబుల్ మోసిన్, కానిస్టేబుళ్లు కుమార్ యాదవ్, కమలాకర్, సంతోష్ సాయి, కాసింబి, కమలుద్దీన్ పాల్గొన్నారు.



# అల్లునూర్ ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతా

### మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**
అల్లునూర్ గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం కార్పొరేషన్ 8వ డివిజన్ పరిధిలోని అల్లునూరు గ్రామంలో రూ. 105 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణాలకు ఆయన సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ ఇప్పటికే అల్లునూరు గ్రామంలో అనేక అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఇక ముందు కూడా గ్రామ అవసరాలు తీర్చి గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పరుస్తానన్నారు. నియోజకవర్గ నిధులతోనే కాకుండా మున్సిపల్ కార్పొరేషన్ నిధులతో ఇక్కడ చేపట్టే పనులతో అల్లునూరు శకవేగంగా అభివృద్ధి చెందుతుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోగల ఈ గ్రామ సమస్యల పరిష్కారానికి పాటుపడతానన్నారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా వివిధ పనుల నిమిత్తం ఇప్పటికే కార్పొరేషన్ నుంచి నిధులు కేటాయించడం జరగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బందారి రమేశ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, కంది లక్షి ్మనారాయణరెడ్డి, తమ్మనవేణి రమేశ్ యాదవ్. కంది అశోక్ రెడ్డి, ఎల్లారెడ్డి, కొమ్ము శ్రీనివాస్, అనోహర్, మహేశ్ తదితరులు!!పాల్గొన్నారు



# తులం బంగారానికి ప్రభుత్వం మోక్షమెప్పుడో..? ఎమ్మెల్యే కౌశిక్

## సర్కారుపై నిప్పులు.. 607 మంది లబ్ధిదారులకు
## 6కోట్ల 7లక్షల చెక్కుల పంపిణీ..
## క్యాంపు కార్యాలయంలో.. పండుగ సందడి..

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సాధారణ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలకు కట్టుబడి పథకాలను అమలు చేయాలని,లేనిపోని ఆశలు కల్పించి, రాష్ట్ర ప్రజలను మోసపూరిత వాతవారణంలో ఆనాడు గెలిచారని, ఇప్పటి వరకు అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు ఆకాశన్నంటుతూ, లక్ష రూపాయలకు చేరువవుతున్న కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకంలో ఒక్క పేదింటి బిడ్డకు కూడా తులం బంగారం ఇచ్చిన దాఖలాలు ఎక్కడ లేవని హుజూరాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి రాష్ట్ర సర్కారుపై నిప్పులు చెరిగారు. శుక్రవారం హుజూరాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హుజూరాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మండలాల నుండి 607మంది లబ్ధిదారులు హజరుకాగా, 6కోట్ల 7లక్షల 70వేల 412 రూపాయల విలువ గల కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, సిఎంఆర్‌ఎఫ్ పలు రకాల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి చేతుల మీదుగా అందజేసారు.

ఈ సందర్భంగా ఆశేశంగా తరలివచ్చిన లబ్ధిదారులను ఉద్దేశించి ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో ఒక్క ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణం తప్ప ఏ ఒక్క పథకం సక్రమంగా అమలు కాలేదని ఆయన ఎద్దెవ చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు అరకొర రుణమాఫీలు చేసి, రైతుభరోసా అంతంత మాత్రంగానే, రైతుభీమా కనుమరుగైపోగా, లక్షలాది మంది రైతుల ఊసురుపూసుకుంటున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని కౌశిక్‌రెడ్డి అన్నారు. ప్రజలను మోసం చేస్తూ, అమలు చేయని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం యడాది కాలంలోనే ప్రజలకు దూరమైపోయిందని కౌశిక్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన తర్వాత 2014లో తొలి ముఖ్యమంత్రిగా కేసిఆర్ అధికారం చేపట్టి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఈ రోజు వరకు ప్రజలకు ఊరటగా నిలిచాయని, అలాంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తున్నదని కౌశిక్‌రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. కేసిఆర్ మీద కోపం ఉంటే పథకాల పేర్లు మార్చుకోండి.. కానీ ప్రజలకు మేలు చేసే పథకాన్ని యదావిధిగా కొనసాగించాలని సమావేశంలో కౌశిక్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి హితవు పలికారు. ఆరోగ్యశ్రీ, కెసిఆర్‌కిట్ వంటి జనహిత పథకాలను నిలిపివేయడం రాష్ట్ర ప్రభుత్వ ఆచేతన విదానానికి నిలువెత్తు దర్పణం అని ఎమ్మెల్యే తీవ్రంగా దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన విధానాల పట్ల ఉద్యోగులు, కార్మికులు కర్షకులు, వ్యవసాయ కూలీలు, చిరు వ్యాపారులు సబ్బండ వర్గాల ప్రజలు ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అన్నారు. ఇది మాటల ప్రభుత్వమేకానీ, చేతల ప్రభుత్వం కాదని ఆయన అన్నారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ దురుద్దేశాలతో వివక్షలు చూపుతూ బిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యేలుగా ఉన్న నియోజకవర్గాలలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించకుండా అరిగోస పెడుతున్నారని, ఇది ప్రజాపరిపాలన లక్షణం కాదన్నారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి నూటికి నూరు శాతం అమలు చేయాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేసారు. హుజురాబాద్ నియోజకవర్గంలో కాకతీయ కాలువ నీరు పారే ఆయకట్టు చివరి భూములలో వారం రోజులుగా కెనాల్ నీరు బంద్ కావడంతో, నోటి కాడికి వచ్చిన పంటలు ఎండిపోతున్నాయని, తక్షణమే కరీంనగర్ మ్యానేర్ డ్యాం నుండి సాగునీరు విడుదల చేసి, 4-5 రోజుల పాటు వరి పొలాలు పారే విధంగా చర్యలు తీసుకుంటే వేలాది కోట్ల విలువ చేసే వరి పంట చేతికొస్తుందని రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం స్పందించాలని రైతుల పక్షాన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డివో రమేష్‌బాబు, జమ్మికుంట తహసిల్దార్ రమేష్‌బాబు, జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, వీణవంక చైర్మన్ విజయభాస్కర్, జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీల తాజా మాజీ చైర్మన్లు తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, గందె రాధిక శ్రీనివాస్‌లతో పాటు పలు గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, బిఆర్‌ఎస్ నేతలు పలువురు పాల్గొన్నారు.




## దినాలు ఎళ్లాక వచ్చాడంటా..
## సర్కారుకు సిఎంఆర్‌ఎఫ్ దరఖాస్తు చేస్తే..
## చచ్చాక ఏడుమాసాలకు చెక్కు వచ్చింది..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

ఓ మహాకవి చెప్పిట్లు.. ఎవరో వస్తారని.. ఏదో సహాకారం చేస్తారని.. ఎదురు చూసి మోసపోకు అన్నాడు. ఇక్కడ అక్షరాల అదే జరిగింది. పూర్వం తండ్రికి మందులు తెపో బిడ్డ అంటే (కొనుగోలు).. దినాలు (దశ దిన కర్మ) వెళ్లాక వచ్చాడంటా.. ఇక్కడ మన రాష్ట్రంలో ఏ దిక్కులేని నిరుపేదలకు నిత్యం అదే జరుగుతుంది. ఇందులో భాగంగానే కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో చంద్రయ్య అనే (60) సంవత్సరాల నిరుపేదకు అనారోగ్యం చేసి బ్రేన్‌లో బ్లడ్ క్లాట్ అయి అసుపత్రిల చుట్టూ సంవత్సరం పాటు తిరిగి ఉన్న నగలు నట్ర, పొలం పుట్ర ఆపై అప్పులు చేసి చికిత్స పొందిన నయం కాకపోవడంతో, చేతిలో చిల్లిగవ్వలేక ఇంటి వద్దనే మంచం పట్టాడు. రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి నుండి సహాకారం అందుతుంది.. సిఎం రిలిఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోండి అంటూ ఆ వార్డులోని పెద్దలు ఆనోట, ఈనోట ఆ పేద వాడికి చెప్పాడు. ఆ వార్డులోని ఓ ప్రజాప్రతినిధి ద్వారా 2024 జూన్ మాసంలో ఆసుపత్రిలో చికిత్స పొందిన బిల్లులు అన్ని జమచేసుకుని 1లక్ష 38వేల రూపాయలు ఆర్థిక సహాకారం కోసం ప్రజాప్రతినిధి ద్వారా స్థానిక శాసనసభ్యుని ద్వారా రాష్ట్ర సర్కారు దరఖాస్తు పంపుకున్నాడు. ఇంత వరకు సాఫీగానే జరిగింది. ఆ నిరుపేదకు ఆరోగ్యం మరింత క్షీణించడంతో చేతిలో చిల్లిగవ్వలేక, సరైన మందులు అందక దరఖాస్తు చేసుకున్న నాలుగు మాసాలకే సెప్టెంబర్ 23, 2024న ఆ నిరుపేద వ్యవసాయకూలీ ఆనారోగ్యంతో మృత్యువాత పడ్డాడు. ఆయన చనిపోయి 8నెలల గడిచాక చావు కబురు చల్లగా అందినట్లు సర్కారు నుండి ఏప్రిల్ 10వ తేది 2025 గురువారం సాయంత్రం చంద్రయ్యకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కు వచ్చింది.. తీసుకెళ్లండి అంటూ అధికారుల నుండి సమాచారం అందింది. ఒక్కసారిగా గొల్లున ఏడ్చిన ఆ కుటుంబం ఈ విషయం విని కన్నీంటి పర్యాంతమయ్యారు. 10మాసాల క్రితం సర్కారు సహాకారం అందుతుందని ఆశించిన ఆ అభాగ్య జీవికి మృతి చెందిన 8మాసాలకు చెక్కు వచ్చిందన్న సమాచారం ఆ వార్డులో అందరిని కలిచివేసింది. తీరా సమయానికి 11ఏప్రిల్, 2025 శుక్రవారం హుజురాబాద్‌లోని క్యాంపు కార్యాలయానికి మృతుడు చంద్రయ్య భార్య చెక్కు కోసం అక్కడికి వెళ్లాక రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చిన సిఎంఆర్‌ఎఫ్ చెక్కు కేవలం 21వేల రూపాయలు మాత్రమే, ఈ సొమ్ము 8మాసాల క్రితం మృతి చెందిన చంద్రయ్య దహన సంస్కారాలకు అయిన ఖర్చు సైతం కాదని, ఆ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్ర సర్కారులో పెద్ద పెద్ద ప్రజాప్రతినిధులు అత్యున్నతస్థాయి అధికారులు పరపతి కల్గిన ఇంటలెక్చువల్స్ అనారోగ్యంపాలైతే.. రాష్ట్ర ప్రభుత్వాలు లక్షలాది రూపాయలకు ఆ పరపతి కల్గిన వ్యక్తులకు కార్పోరేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేసుకోమని ఎన్‌ఓసిలు ఇస్తారు. ఇక్కడ వ్యవసాయకూలీగా పనిచేసిన నిరుపేద చంద్రయ్యకు మన పాలక ప్రభుత్వాలు, అధికార యంత్రాంగం మానవత్వంతో చేసిన సహాకారం 21వేల రూపాయల మాత్రమే. చంద్రయ్య లాంటి నిరుపేదలు, అభాగ్యులు ఈ పట్టణంలో.. ఈ జిల్లాలో, ఈ రాష్ట్రంలో ఎంతోమంది ఉన్నారు. పాలకప్రభుత్వాలు పెద్ద మనస్సుతో ఏదిక్కులేని నిరుపేదలకు పెద్ద దిక్కు అయి, అలాంటి వారి ప్రాణాలకు సర్కారే ముందుకు వచ్చి, కార్పోరేట్ స్థాయి వైద్యాన్ని అందించి, వారి ప్రాణాలను కాపాడవల్సిన బాధ్యత ప్రజల ఓట్ల ద్వారా ప్రజాస్వామ్యబద్దంగా అధికారం చేపట్టిన ప్రభుత్వాలపై ఉందన్న విషయం మనమందరం ఆత్మవలోకనం చేసుకోవాలి. నిరుపేదలకు అండగా నిలవాలి. అప్పుడే రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సుబిక్షంగా ఉండి, ప్రజలు సుఖ శాంతులతో మా ప్రభుత్వం మాకు అండగా ఉందన్న ధీమాతో ప్రజలు గుండెలపై చేయి వేసుకుని, హాయిగా నిద్రపోతారు. ఆ వాతవారణాన్ని కల్పించవల్సింది ఇక్కడ ప్రభుత్వాలే.



హుజూరాబాద వార్త



## హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా అరుణ్ కుమార్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా న్యాయవాది యతిపతి అరుణ్ కుమార్ శుక్రవారం ఎన్నికయ్యారని ఎన్నికల కమిటి సభ్యులు



భూమిరెడ్డి, జేమ్స్, అమరేందర్ రెడ్డి, సత్యనారాయణలు తెలిపారు. కార్యదర్శిగా ఎర్రోళ్ల రమేష్ విజయం సాధించాడని, కాగా ఉపాధ్యక్షుడిగా నూతల శ్రీనివాస్, కోశాధికారిగా బాగోతం కుమారస్వామి, సహాయ కార్యదర్శిగా పిట్టల రాజేష్, లైబ్రరీ సెక్రటరీగా చౌడమల్ల భాను కిరణ్, కల్చరల్ స్పోర్ట్స్ సెక్రటరీగా ఇరుమండ్ల జైపాల్, సీనియర్ ఈసీ మెంబర్ గా బండి రవీందర్, జూనియర్ ఈసి మెంబర్ గా తునికి రవి, మహిళ ఈసి మెంబర్ గా శ్రీరామ్ శిరీష లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని వారు తెలిపారు.

## ఘనంగా పూలే జయంతోత్సవ వేడుకలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

శుక్రవారం హుజురాబాద్ పట్టణంలో మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతోత్సవ వేడుకలు జయంతోత్సవ కమిటి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని జమ్మికుంట రోడ్డులో గల బాలికల పాఠశాల చౌరస్తాలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద జరిగిన జయంతోత్సవ సభలో వక్తలు మాట్లాడుతూ సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబాపూలే చూపిన మార్గం గొప్పదని, ఆ మార్గంలో నేటి యువత నడవాలని అన్నారు. పూలే జీవితాన్ని, పూలే దేశానికి చేసిన సేవల గురించి, ఆయన చేసిన గొప్ప పనుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య, పూలే జయంతోత్సవ కమిటి గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షులు ఇప్పలపల్లి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి తులసి లక్ష్మణమూర్తి, ప్రజా సంఘాల నాయకులు మారేపల్లి శ్రీనివాస్, రుద్రారపు రామచంద్రం, సొల్లు బాబు, ఖాలీద్ హుస్సేన్, కుమార్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గందె రాధిక, మాజీ చైర్మన్ వడ్లూరు విజయ్ కుమార్, వేల్పుల రత్నం, ప్రభాకర్, రవీందర్, సమ్మయ్య, అక్కినపల్లి శిరీష, పుష్పలత, చిలకమారి శ్రీనివాస్, నారాయణ, కొలిపాక శంకర్, రామ్ నారాయణ గౌడ్, ఆలేటి రవీందర్, మిడిదొడ్డి రాజు, రామ్ రాజేశ్వర్, బిక్షపతి, సునీత, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్ లేకుంటే తెలంగాణ రాష్ట్రం వచ్చేదే కాదు..

**బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు అంటే ప్రజల పండుగ..**

**ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్..**

మానకొండూర్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పుట్టి ఉండకపోయి ఉంటే, బిఆర్ఎస్ పార్టీ స్థాపించే వారు కాదని, బిఆర్ఎస్ పార్టీ లేకుంటే తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదని, తెలంగాణ రాష్ట్రం రాకపోయి ఉంటే ఉమ్మడి పాలనలో తెలంగాణ ప్రజలు దరిద్రం అనుభవించే వారిని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కరీంనగర్ పట్టణంలోని ఓ ప్రైవేట్ హోటల్లో మాజీ ఎంపీ వినోద్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ... తెలంగాణ ప్రజల కోసం పుట్టిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని, బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు అంటే ప్రజలు జరుపుకునే పండగ అన్నారు. కరీంనగర్ అంటేనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఇష్టమైన జిల్లా అని ఎన్నో సందర్భాల్లో చెప్పడం జరిగిందని, కరీంనగర్ లో ప్రారంభించిన ఏ కార్యక్రమమైన విజయవంతమవుతుందని వారు భావిస్తారని, 2001లో పార్టీని కరీంనగర్ లోనే ప్రారంభించారని, తదనంతరం రైతుబంధు, దళిత బంధులాంటి గొప్ప కార్యక్రమాలు ఇక్కడే వారు ప్రారంభించారని, ప్రజల సంక్షేమం కోసం వారు చేపట్టిన ప్రతి ఒక్క కార్యక్రమం విజయవంతమైందన్నారు. అదేవిధంగా సిల్వర్ జూబ్లీ వేడుకలకు కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రతిఒక్క బి ఆర్ ఎస్ కుటుంబ సభ్యులు తరలివెళ్లేందుకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1,50,000 మందికి తగ్గకుండా సభకు వెళ్లేందుకు అన్ని చర్యలను తీసుకున్నామన్నారు. ముఖ్యంగా ప్రజలను సభకు తరలించడానికి రవాణాకు సంబంధించి ఆర్టీసీ నుండి 400 బస్సులను ఏర్పాటు చేశామన్నారు. వాటికి డబ్బులను కూడా చెల్లించడం జరిగిందన్నారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో బిఆర్ఎస్ కుటుంబ సభ్యులతో సమావేశాలు నిర్వహించామని, సభకు తరలివచ్చేందుకు బిఆర్ఎస్ కార్యకర్తలతో పాటు ఇటు ప్రజల్లో కూడా చాలా డిమాండ్ ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఇంకా 200 బస్సులు కావాలని ఆర్టీసీని అడగనున్నట్టు వారి తెలిపారు. ఆర్టీసి రవాణా తోపాటు, పలు ప్రైవేట్ పాఠశాలల బస్సులతో పాటు, మహారాష్ట్ర నుండి కూడా బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలంటే ప్రజల పండుగని... తెలంగాణ ప్రజల కోసం పుట్టిన పార్టీ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలకు సన్నద్ధం కావడానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇదివరకే బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం నిర్వహించారని, రేపు మరొకసారి వారు కరీంనగర్ కు రానున్నారని, పార్టీ ముఖ్య నాయకులతో, చింతకుంట లోగల బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నారని తెలిపారు. ఇప్పటివరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎలాంటి ఏర్పాట్లు చేసుకున్నామో, ఏవిధంగా కార్యచరణ రూపొందించుకున్నామో ఆ నివేదికను సమావేశంలో వారికి అందజేయనున్నట్టు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 10 ఏళ్ళు తెలంగాణ రాష్ట్రం గణనీయంగా అభివృద్ధి చెందిందని, అందులో కరీంనగర్ ది ప్రత్యేక స్థానం అన్నారు. అప్పటి ఎంపీ వినోద్ కుమార్, ఎమ్మెల్యేగా నేను అప్పటి మంత్రి ఈటల రాజేందర్ లో కలిసి, సబర్మతి రివర్ ఫ్రంట్ ను అధ్యయనం చేసి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఒప్పించి సుమారు 750 కోట్ల రూపాయలతో, కరీంనగర్లో మానేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును ప్రారంభించి పనులను చేపట్టామని, అయితే ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో స్విచ్ ఆఫ్ చేసినట్టే పనులను ఆపేసారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నేడు మంత్రి పొన్నం ప్రభాకర్ మూసీ నదిని సబర్మతి రివర్ ఫ్రంట్ మాదిరిగా అభివృద్ధి చేస్తానని వారు చెప్పడం శోచనీయమన్నారు. ఎలాంటి ప్రారంభోత్సవం చేయకుండా, స్థలసేకరణ చేయకుండా, ఎలాంటి పర్యావరణ అనుమతులను తీసుకోకుండా, మూసినదిని అభివృద్ధి చేస్తాననడం వారికే చెందిందన్నారు. కరీంనగర్ లో అన్ని అనుమతులు ఉండి , టూరిజం శాఖ ద్వారా 100 కోట్ల రూపాయల నిధులు మంజూరై, అదేవిధంగా 542 కోట్ల రూపాయలతో జీవో కూడా మంజూరై ఉన్న ప్రాజెక్టును మొదటగా పూర్తిచేయండని వారికి హితవు పలికారు. కాళేశ్వరం ప్రాజెక్టును నిలిపివేసినట్టు, అదేవిధంగా కరీంనగర్ బ్రహ్మోత్సవాల వేడుకలను చేయకుండా అడ్డుకున్నట్టు, మానేరు రివర్ ఫ్రంట్ ను కూడా ఆపేసారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా కరీంనగర్ కే తలమానికమైన కేబుల్ బ్రిడ్జి పూర్తిగా నిరక్ష్యానికి గురైందని, కనీసం బ్రిడ్జి పైన తారు వేయకుండా గుంతలుగా ఉన్న పరిస్థితి నెలకొందన్నారు. డైనమిక్ లైట్స్ వెలగకుండా పోయాయని, వాటిని పట్టించుకున్న నాథుడే లేడన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సంవత్సరనరం కాలం పూర్తయిందని, కానీ ప్రజలకు చేసింది శూన్యమన్నారు. ప్రభుత్వ పాలన కుంటుపడిందని వారు విమర్శించారు. ఇప్పటికైన ఎవరో ఒక మంత్రి జిల్లాకు ఇన్చార్జిగా ఉండి , మా ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్లు, ఉమ, కనుమల్ల విజయ, మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ అక్బర్, బి ఆర్ ఎస్ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, ఏనుగు రవీందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు గడ్డం నాగరాజు, మాజీ కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## పోషణ పక్షం - 2025 సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

కమలాపూర్, ప్రభాత వార్త:

చిన్నారులు, గర్భిణులు, బాలింతలు పోషకాహారం లోపాన్ని అధిగమించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారేలా ఐసీడీఎస్ సూపర్వైజర్ ఆధ్వర్యంలో కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్షం(పోషణ పక్వాడ్) నిర్వహించారు. ఇందులో భాగంగా స్త్రీ విముక్తి అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శిశువు పుట్టినప్పటి నుంచి 1000 రోజుల వరకు మానిటర్ చేయనున్నారు. పోషక విలువలు, అదనపు ఆహార విశిష్టత, తల్లిపాల ప్రాముఖ్యత, రక్తహీనత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ నెల 8వ తేదీ నుంచి ప్రారంభించిన పోషణ పక్షం 2025 (పోషణ పక్వాడ్) కార్యక్రమం ఈనెల 22వ తేదీ వరకు కొనసాగనుందని, తల్లులు, పిల్లల సంపూర్ణ ఆరోగ్యమే ధ్యేయంగా కార్యక్రమం కొనసాగనుందని తెలిపారు. చిన్నారులు, కిశోర బాలికలు, బాలింతలు, గర్భిణులను పోషకాహారం లోపం నుండి విముక్తులను చేసేందుకు ఈ పోషణ పక్వాడి కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్స్ శారద, పద్మ, కోమల, వివో అధ్యక్షులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా జ్యోతిభాపూలే జయంతి వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం ఇప్పలపల్లి గ్రామంలో ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అణగారిన జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ఫిషరీస్ చైర్మన్ ఎలవెన సదయ్య, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలవేన రమేష్, గ్రామస్థులు శ్యాం సుందర్, లక్ష్మణ్, రవీందర్, సందీప్ లు పాల్గొన్నారు.



## అందరూ చదవాలి, అందరూ ఎదగాలి

**అదే జ్యోతిబాపులే లక్ష్యం**

**ఉల్లంపల్లి, సుందరగిరిలో మహాత్మ జ్యోతిబాపులే 199 వ జయంతి ఉత్సవాలు**

చిగురుమామిడి, ప్రభాత వార్త:

జీవించి ఉన్నంత కాలం కుల వివక్ష పైన, సమాజం లోని అసమానతలపై పోరాడిన ఆదర్శమూర్తులు సావిత్రి భాయ్ పూలె, జ్యోతిభాపులే గార్లు అని, అంతటి మహనీయుడు అయిన మహాత్మ జ్యోతిభాపులే 199 వ జయంతి ఉత్సవాలను చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామం లో యువప్రతిభ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సుధగోని శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కేక్ కట్ చేసి పూలమాలలు వేసి ఆ మహనీయుడి ఆశయాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఉల్లంపల్లి లో ఉన్న రెండు అంగన్ వాడీ కేంద్రాల్లోని పిల్లలు ఉల్లాసంగా ఆడుకొనుటకు ఆట బొమ్మలను డొనేషన్ చేసారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు సామాజిక సేవకుడు సుధగోని శ్రీనివాస్ పూలె గురుంచి మాట్లాడుతూ అతనొక నవయుగ వైతాలీకుడు, సామాజిక జ్ఞానోదయుడు, గొప్ప సంఘ సంస్కర్త, మహా తత్వవేత్త, విప్లవ రచయిత, అణగారిన వర్గాల అభ్యున్నతే అతడి లక్ష ్యం. ఆ మహనీయుడే నా జీవితానికి స్ఫూర్తి అని భవిష్యత్ లో కూడా చదువు కోసం ఆర్థికంగా కష్టాలు అనుభవిస్తున్న విద్యార్థులకు తనకు తోచినంత సహాయం చేయటం లో ఎప్పుడు ముందుంటాను అని చెప్పారు. మార్కెట్ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ విద్యాభివృద్ధి కోసం పాటుపడిన సంఘ సంస్కర్త నవ సమాజ స్థాపన లో బావి తరాలకు స్ఫూర్తి ప్రధాత అయిన పూలె దంపతుల విగ్రహాలను ఎక్కడ లేని విధంగా చిన్న గ్రామం అయిన ఉల్లంపల్లి లో స్థాపించిన సుధగోని మానస శ్రీనివాస్ దంపతులను అభినందించారు. అంతేకాకుండా ఆ మహనీయుల ఆలోచన విధానం, విగ్రహ దాతలు అయిన మానస శ్రీనివాస్ దంపతులకు కూడ ఉండబట్టే ఇంత మంచి కార్యక్రమం చేయగలిగారు. ఈ జిల్లాలోనే ఉల్లంపల్లి గ్రామం కి ప్రత్యేక గుర్తింపు తీసుకొని వచ్చారు అని కొనియాడారు. మండల తహసీల్దార్ రమేష్, ఎంపీడీఓ మధుసూదన్ గార్లు మాట్లాడుతూ మహిళల చదువు కోసం పూలె దంపతులు వారి జీవితాన్ని దారపోశారు. వారి పోరాటం ఫలితం వలనే మనమంతా ఈ రోజు ఇక్కడ స్వేచ్ఛ గా మాట్లాడుతూ జీవించగలుగుతున్నాం అన్నారు. ఇంతటి మహనీయుల విగ్రహాలను ఉల్లంపల్లి గ్రామం లో యూనివర్సిటీ స్థాయిలో నిర్మాణం చేయటమే కాకుండా రేపటి భావి భారత పౌరులు అయిన చిన్న పిల్లలకు ఆట వస్తువులు ఇచ్చి వాళ్ళ చిరునవ్వు కోసమై డొనేషన్ చేసిన సుధగోని మానస శ్రీనివాస్ దంపతులను ప్రత్యేకంగా అభినందించి వారిని శాలువాతో సత్కరించారు. ఓయూ జేఏసీ చైర్మన్ గంపల శ్రీనివాస్ మాట్లాడుతూ కుగ్రామము అనుకున్న ఉల్లంపల్లి ని ఈ మహనీయుల విగ్రహాలతో జిల్లాస్థాయిలో వన్నె తెచ్చే విధంగా ఏర్పాట్లు చేయడం చాలా సంతోషము అన్నారు. వారి త్యాగ ఫలం అందరికి తెలిసి సమాజం లో పెను మార్పుకు నాంది పడింది అన్నారు. ఈ రోజు మండల స్థాయి, జిల్లా స్థాయి అధికారులు కూడ ఉల్లంపల్లి గ్రామం పేరుని తరతరాలు గుర్తు ఉంచుకుంటారు అని తెలుపుతూ విగ్రహ ధాత దంపతులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అంగన్వాడీ టీచర్స్ కోల శారద, నర్సింగోజు పద్మ గార్లు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం చిన్న పిల్లలకు ఆడుకొనుటకు ఆటబొమ్మలను డొనేషన్ చేసిన సుధగోని మానస శ్రీనివాస్ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి సత్కారం చేసారు. సుందరగిరి గ్రామం లో కూడా జ్యోతి బాపులే జయంతి వేడుకలు గణంగా నిర్వహించారు. విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రాజశేఖర్ రెడ్డి, ఉల్లంపల్లి, సుందరగిరి గ్రామ పంచాయతీ కార్యదర్శులు సంపత్, జ్యోతి, మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్, ఉల్లంపల్లి, సుందరగిరి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు కాణవేని శివకుమార్, ఎనగందుల లక్ష ్మణ్, సుధగోని రాజు, సుధగోని రామచంద్రం, దాసరి ప్రవీణ్ కుమార్, సుందరగిరి మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, గందె సంతోష్, రామోజు కృష్ణమాచారి, జంగ శ్రీనివాస్ రెడ్డి, వంతడుపుల దిలీప్ కుమార్, ప్రధానోపాధ్యాయులు సాధిక్ అలీ, అంగన్వాడీ టీచర్స్ శారద, పద్మ, యువప్రతిభ యూత్ సభ్యులు సుధగోని దినేష్, బుర్ర సంపత్ కుమార్ నాంపల్లి తిరుపతి, కొలిపాక పవన్, పాల్గొన్నారు.



# కొండగట్టులో వైభవంగా హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలు

**-మాల విరమణకు భారీగా తరలివస్తున్న భక్తులు**

**-జై శ్రీరామ్ జై హనుమాన్ నామస్మరణలతో మారుమోగుతున్న కొండగట్టు**

**-ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ**

మల్యాల, ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ



ఆంజనేయ స్వామి ఆలయం లో శుక్రవారం హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి, మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల సందర్భంగా ఆలయ అర్చకులు ,వేద పండితుల ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ఆలయంలో శ్రీ స్వామి వారి మూల విరాట్ కు ఆలంకరణ జరిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు, చిన్నయంతి మొదటి రోజు ఉదయం సుమారు 40వేల మంది భక్తులు, దీక్ష పరులు స్వామివారిని దర్శించుకున్నారు, మధ్యాహ్నం ఎండ ను కూడా లెక్కచేయకుండా సుదూర ప్రాంతాల నుండి దీక్షలు చేపట్టిన భక్తులు మాల విరమణకు ఇరుముడిలతో జైశ్రీరామ్ జై హనుమాన్ నామస్మరణతో పాదయాత్రలతో కొండపైకి చేరుకున్నారు, అనంతరం మాల విరమణ మండపం లో అర్చకుల ఆధ్వర్యంలో దీక్షలను విరమించుకున్నారు,అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు, కాగా, మండు టెండలను లెక్కచేయకుండా ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, నిజామాబాద్ జిల్లాల



నుండి వందలాదిమంది దీక్షపరులు వాహనాలతో పాటు నగర సంకీర్తనలు చేసుకుంటూ దొంగల మరి మార్గం, ఘాట్ రోడ్డు, మెట్ల దారి నుండి కొండగట్టు ఆలయానికి చేరుకుంటున్నారు, సాయంత్రం నుండి రాత్రి వరకు భక్తుల రాక కొనసాగుతూనే ఉంది, కాగా శుక్రవారం రాత్రి నుండిశనివారం భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు, ముఖ్యంగా శనివారం ఉదయం, రాత్రి తెల్లవారు జాము వరకు కూడా భక్తుల రద్దీ పోటెత్తి నుందని, ఇందుకు తగిన ఏర్పాట్లను కూడా పూర్తి చేశారు, ఇప్పటికే కొండగట్టు ఆలయ పరిసరాలన్నీ దీక్షా స్వాములతో కాషాయ వర్ణంగా మారింది, అంతేకాకుండా కరీంనగర్ నిజామాబాద్ ప్రధాన మార్గాలు దీక్షపరుల రాకతో రద్దీగా మారాయి, కాగా కొండగట్టుకు చేరుకుంటున్న దీక్షపరులకు పలువురు స్వచ్ఛందగా మంచినీరు, అరటిపళ్ళు అందిస్తున్నారు,దిగువ స్టేజి నుండి కొండపైకి చేరేందుకు ఆర్టీసీ ఉచితంగా బస్సులను ఏర్పాటు చేసింది, ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా



వివిధ శాఖల అధికారులు సిబ్బంది ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షి స్తున్నారు,

**భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి: కలెక్టర్**

కొండ గట్టు లో ప్రారంభమైన హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ వేర్వేరుగా వచ్చి పరిశీలించారు, ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటుచేసిన బారికెట్లు, క్యూ లైన్లు, మాల విరమణ కేంద్రం వైద్య శిబిరాను పరిశీలించారు, జయంతికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అధికారులను

# సమాజానికి ఆదర్శప్రాయుడు మహాత్మా పూలే

**మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరీ మహేష్**

చొప్పదండి ప్రభాతవార్త:

మహాత్మారావు జ్యోతి పూలే సమాజానికి ఆదర్శప్రాయులైన మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నారు ఈ మేరకు ఆయన జయంతి ఉత్సవాన్నిఅంబేద్కర్ యువజన సంఘం మండల శాఖ అధ్యక్షులు కడారి గంగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోకొత్తూరి మహేష్, కల్లెపల్లి అరవింద్ మండల ప్రధాన కార్యదర్శి , కొత్తూరి మహేష్ మాజీ కౌన్సిలర్ మాచర్ల వినయ్ సౌజన్య మాజీ జెడ్పిటిసి మాజీ పట్టణ అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్ కల్లెపల్లి కనకయ్య మాజీ వార్డు సభ్యులు కల్లెపల్లి మధు మాజీ వార్డు సభ్యులు, రిటైర్డ్ ఉద్యోగులు ఎనగందుల రాజయ్య, కడారి రాజలింగం వడ్లూరి శ్రీనివాస్ గారు,కొత్తపెల్లి చింటూ గారు, కనకం శ్రీనివాస్ గారు, దీకొండ హరీష్ గారు,పెద్దల్లి అనిల్ గారు, సోమిడి అభిషేక్ గారు, కొత్తూరి దినేష్ గారు, కల్లెపెల్లి అనిల్ గారు,మాజీ మండల అధ్యక్షులు కడారి



శంకర్ గారు, మాజీ పట్టణ అధ్యక్షులు వడ్లూరి నరేష్ గారు,మాజీ సర్పంచ్ తోడేటి డేవిడ్ గారు,మాజీ ఎంపిటిసి వడ్లూరి శోభన్ బాబు గారు, అంబేద్కర్ సీనియర్ నాయకులు కోలాపురి ప్రభాకర్ గారు కల్లెపల్లి రాజేశం గారు, కొత్తూరి శ్రావణ్ గారు మరియు ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు

# మహనీయుని సేవలు మరువలేనివి

**శాసనసభ్యులు మేడిపల్లి సత్యం**

చొప్పదండి ప్రభాతవార్త:



మహాత్మ జ్యోతిరావు పూలే మహనీయుని సేవలు సమాజంలో మరువలేని వని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు ఆర్నకొండగ్రామంలో నిర్వహించిన జ్యోతిరావు పూలే జయంతోత్సవంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జ్యోతి రావ్ పూలే కుల వివక్ష, లింగ అసమానతల వంటి సామాజిక అన్యాయాల గురించి పోరాడటమే కాకుండా భారత దేశంలో మొట్టమొదటి బాలికల పాఠశాల ప్రారంభించిన మహనీయుడన్నారు. ఈకార్యక్రమంలో కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు, డిసిసివర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, కొట్టే అశోక్, ముద్దం తిరుపతి గౌడ్, గుర్రం రాజేందర్ రెడ్డి, వల్లాల కృష్ణహరి, మునిగాల చందు, తోడేటి డేవిడ్, ముద్దసాని రంగన్న,కడారి శంకర్, గుర్రం రమేష్ గౌడ్, మావురపు రాములు, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, చీకట్ల కుమార్, జక్కుల అనిల్, గడమల గంగారం, చిలుముల స్వప్న, మచ్చ రమేష్, సొమిడి శ్రీనివాస్, గర్షకుర్తి సునీత, ఇరుకుళ్ళ సంతోష్, మారం శ్రీనివాస్,పెద్ది రాజేందర్, నిట్టు వేణు, చీకట్లగంగరాజు, కోలాపూరి శ్రీకాంత్, ఈర్ల స్వామి, పెరుమండ్ల రవీందర్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# దీక్ష విరమణకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం

మల్యాల, ప్రభాతవార్త:

కొండగట్టులో ప్రారంభమైన హనుమాన్ చిన్న జయంతోత్సవాలకు తరలివస్తున్న భక్తులకు ఎటు వంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటి కప్పుడు ఏర్పాట్లు చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఉత్సవ కమిటీ గా నియమితులైన చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి అన్నారు, శుక్రవారం ఆలయంలో ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు, మాల విరమణ కు వచ్చే భక్తులకు ఇబ్బం దులు కలవకుండా అన్ని వసతులను ఏర్పాటు చేశామని, భక్తుల రద్దీ కి అనుగుణంగా ఎప్పటికప్పుడు ఏర్పా ట్లను చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు, మూడు రోజులపాటు జరిగే జయంతోత్స వాలను అధికారులు, సిబ్బంది తో పాటుగా తాము సమన్వయంతో శ్రీ స్వామివారి జయంతిని



విజయవంతం చేసేందుకు కృషి చేస్తామని వెల్లడించారు,

చొప్పదండి వార్త





# బిజెపి ఆధ్వర్యంలో గామ్ బస్తీ చలో అభియాన్

మల్యాల, ప్రభాతవార్త:



మల్యాల మండలంలో పలు గ్రామాల్లో శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో గావ్ బస్తీ చలో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా కేంద్రంలో నరేంద్ర మోడీ చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రతి గల్లీలో ప్రతి ఇంటి కి వెళ్లి వివరించారు, అంతేకాకుండా మద్దుట్ల గ్రామంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని కూడా నిర్వహించారు, కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు గాజుల మల్లేశం కన్వీనర్ సాయికుమార్, మాజీ అధ్యక్షులు నేరెళ్ల శ్రావణ్ రెడ్డి, బొ ట్ల ప్రసాద్, సంఘని రవి, నాయకులు కెల్లేటి రమేష్, నలుగొండ సురేష్, బొమ్మన పరమేష్, రాచర్ల రాములు, లక్ష్మారెడ్డి, కొణిదెల రాజన్న గడ్డం చిన్న మల్లేశం, నాగరాజ్ పంబాల గంగాధర్ నడిపి మల్లేశం, అంజి, గడ్డం నాగరాజు రాజశేఖర్ ,సాయి తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాల ప్రయోజనంపై ప్రదర్శన

మల్యాల, ప్రభాతవార్త:



పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా మల్యాల మండలం లోని ముత్యంపేట ఎస్సీ కాలనీ, కొండగట్టు అంగన్ వాడి కేంద్రాలలో స్థానిక ఆహార పదార్థాలు చిరుధాన్యాల ప్రయోజనాలపై కేంద్రం గర్భవతులు, బాలింతలకు అవగాహన కల్పించారు,ఈ సందర్భంగా ఆయా చిరుధాన్యాల వల్ల కలిగే పోషక విలువల తోపాటు వాటిని వంట తయారుచేసి, చిరు ధాన్యాలను ప్రదర్శించారు,కార్యక్రమంలో సూపర్వైజర్ పవిత్ర, అంగన్వాడి టీచర్లు తాళ్ల శోభ రాణి, మమత, దారం గంగవ్వ పాల్గొన్నారు

# అంగన్ వాడిలో శుక్రవారం సభ

చొప్పదండి- ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని గాంధీనగర్ అంగన్వాడి సెంటర్లో శుక్రవారం సభలో నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలకు ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు గర్భిణీ స్త్రీలు కిషోర్ బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిహెచ్ఓ వెంకటస్వామి సూపర్వైజర్ శ్రీదేవి ఏఎన్ఎం నల్లల పుష్పలత అంగన్వాడి ఉపాధ్యాయులు కడారి దేవమని గొలిపెల్లి లలిత సుద్దాల సుశీల ఆశా వర్కర్లు పద్మ స్వరూప తదితరులు పాల్గొన్నారు

# నేడు పలు గ్రామాలలో విద్యుత్ సరఫరా అంతరాయం

మల్యాల, ప్రభాతవార్త:

మల్యాల మండలంలోని మల్యాల, తక్కలపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మతు పనులు చేపడుతున్నందున ఈ నెల 12 శనివారం రోజు మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని మల్యాల విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ దయానంద్ తెలిపారు, దీనివలన మల్యాల, ముత్యంపేట, రాజారం, నూకపల్లి ,తక్కలపల్లి, మేడమ్ పల్లి, మానాల గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ చేయాలి

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి ఏప్రిల్ 11 ప్రభాతవార్త:



మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు, చందుర్తి మండల కేంద్రంలో జ్యోతీ రావు పులే జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని మహనీయుల విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు,నేటి యువత వారి జీవితాలను తెలుసుకొని నిత్య జీవితంలో ముందుకు సాగాలన్నారు ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామన్నారు,సావిత్రి బాపులె, జ్యోతి రావు పూలే విద్య యొక్క ఆవశ్యకతను గుర్తించి ఆ రోజుల్లోనే అనేక మందికి విద్య దానం చేశారని తెలిపారు.. వారు సమాజంలో అంటరాని తనాన్ని రూపుమాపడానికి ఎంతో కృషి చేశారని తెలిపారు.. ఏప్రిల్ మాసంలో అనేక మంది మహనీయుల జయంతి, వర్ధంతి లు ఉన్నాయని అన్నారు... రానున్న రోజుల్లో మహనీయుల అడుగు జాడల్లో ముందుకు సాగుతామన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపండు రామస్వామి నాయకులు గొట్టె ప్రభాకర్, పులి సత్యం గౌడ్, మోతె రాములు, సంతపురి బాలు, ముస్కు ముకుంద రెడ్డి, బొజ్జ మల్లేశం,గసికంటి ప్రభాకర్, ఎనగంటి శంకర్, దూది శ్రీనివాసరెడ్డి, ఎగోలపు శ్రీనివాస్, రామిని సాయి, ఇందూరి మధు, దారం చంద్రం, వట్టిమల్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం కోసమే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

### ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి

రుద్రంగి ప్రభాతవార్త:

మానాలలో ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్, నాయకులు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ఏఎంసి చెర్మెన్ చెలుకల తిరుపతి అన్నారు. రుద్రంగి మండలం ఉమ్మడి మానాల గ్రామ పరిధిలోని పలు గ్రామాలలో రైతు వేదిక వద్ద ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి సూచన మేరకు ఉమ్మడి మానాల లో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. అలాగే రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇస్తూ కొనుగోలు చేస్తున్నామని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు పెద్ద పీట వేస్తున్నారని, రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు అందిస్తున్నారని తెలిపారు. సన్న వడ్లు పండించే రైతులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి క్వింటాల్ కు అదనంగా 500 వందలు రూపాయలు ఇస్తుందని తెలిపారు. ఈ



కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ప్రియదర్శిని, ఎంపిడీవో నటరాజ్ నాయకులు జలపతి, రవీందర్, మోహన్, చిన్నారెడ్డి, రైతులు, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చురుగ్గా కాలువ మరమ్మత్తు పనులు

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం మల్కపేట కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్యాకేజీ 9లో మల్కపేట నుంచి మారుపాక గ్రామం వరకు మల్కపేట రిజర్వాయర్ కుడి కాలువ మరమ్మత్తు పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు పనులు ముమ్మరంగా చేపడుతున్నారు. ప్రస్తుత నీటి కరువును దృష్టిలో ఉంచుకొని సాగు, తాగునీటికి ఇబ్బందులు రాకుండా కుడి కాలువలోకి నీటిని వదిలేందుకు గల అడ్డంకులు తొలగించడం జరుగుతుందని, కాలువపై ఉన్న చెత్తా చెదారం, పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది. కాల్వపై మట్టి తీయకుండా వదిలేసి దగ్గర మట్టి తీయడం, బ్రిడ్జిలు కట్టాల్సిన చోట ప్రత్యామ్నాయంగా పైపులతో నీటిని పంపేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం రామన్నపేట -సుద్దాల మధ్యలో గల బ్రిడ్జిల కింద గల మట్టిని తొలగించి మధ్యలో కాల్వపై పైపులు వేయడం జరిగింది. నాగారం-పల్లిమక్త గ్రామాల మధ్యలో ప్రధాన రహదారిపై పైపులతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తూ, కాలువలో వివిధ చోట్ల చేరిన పూడిక తొలగించడం జరుగుతుంది. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచనలతో త్వరలోనే కుడి కాలువకు నీటి విడుదల చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

# బస్టాప్ లేక ఎండలో పడిగాపులు

### - ఇక్కట్లకు గురవుతున్న విద్యార్థులు

కొనరావుపేట, ప్రభాతవార్త.

అసలే వేసవి... ఆపై దంచి కొడుతున్న ఎండలు... బస్టాప్ లేక ఎండలో పడిగాపులు... దీంతో విద్యార్థులకు ఎదురవుతున్నాయి ఇక్కట్లు. కొనరావుపేట మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాల వద్ద బస్టాప్ లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు అంతా ఇంతా కాదు. ప్రస్తుతం వేసవి కావడంతో మధ్యాహ్నం 12.30గంటలకే పాఠశాలలు ముగుస్తున్నాయి. దీంతో వివిధ గ్రామాలకు వెళ్లాల్సిన విద్యార్థులు రోడ్డుపైకి వచ్చి ఎండలో బస్సుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో విద్యార్థులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. వేసవి కావడం మధ్యాహ్న సమయంలో భానుడు భగ్గుమంటుడటంతో విద్యార్థులు అనేక అవస్తలు పడుతున్నారు. గంటల తరబడి ఎండిలో వేచి చూడాల్సి వస్తుండటంతో విద్యార్థులు వడదెబ్బకు గురయ్యే అవకాశాలు లేకపోలేదు. బస్సుల కోసం ఎండలో పడిగాపులు కాచిన విద్యార్థులు తీరా బస్సు ఎక్కి ఇంటికి చేరే సరికి పూర్తిగా నీరసించి పోతున్నారు. ఇక్కడ బస్టాప్ నిర్మించాలని గత



కొన్నేళ్లుగా కోరుతున్నప్పటికీ అమలుకు నోచుకోవడం లేదని, ఇప్పటికైనా ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాల ముందు బస్టాప్ ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

# మతసామరస్యం చాటిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా

### - బావుసాయిపేటలో

### హనుమాన్ దీక్షాపరులకు బిక్ష

కొనరావుపేట, ప్రభాతవార్త.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా మతసామరస్యాన్ని చాటుకున్నారు. వేర్వేరు మతాలు, నమ్మకాలు ఉన్న ప్రజల మధ్య సఖ్యత, ఒకరినొకరు గౌరవించుకోవడం, కలిసి మెలిసి జీవించడం, ఇది సమాజంలో శాంతి సమైక్యతను నెలకొల్పుతుందని, ప్రజల మధ్య అనుకూలమైన సంబంధాలు ఏర్పడటానికి దోహద పడుతాయని నిరూపించారు. కొనరావుపేట మండలంలోని బావుసాయి పేట గ్రామంలో హనుమాన్ దీక్షాపరులకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా బిక్ష నిర్వహించారు. బిక్షలో పాల్గొన్న హనుమాన్ దీక్షాపరులకు ఈ సందర్భంగా ఆయన స్వయంగా భోజనం వడ్డించారు.



# వేములవాడ వార్త

## మల్కపేటలో ముగిసిన బ్రహ్మోత్సవాలు

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారంతో ముగిసాయి. చివరి రోజు చైత్రమాసం శుక్లపక్షం లక్ష్మీదేవి అమ్మవారి తిరు నక్షత్రం సందర్భంగా ఆలయంలో అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. కోదండ రామాలయంలో ఉత్సవాలు ముగిసిన సందర్భంగా వేద బ్రహ్మణులకు పండ్లు, పలహారాలు, కట్న కానుకలు సమర్పించి సాగనంపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు. ఈ వేడుకలో ఆలయ వ్యవస్థాపకులు చల్మెడ ఆనంద రావు, వారి కుటుంబ సభ్యులు చల్మెడ వెంకటేశ్వర రావు, బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మినరసింహ రావు, మండల నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్

చందుర్తి ఏప్రిల్ 11 ప్రభాతవార్త:



చందుర్తి మండలం మరిగడ్డ అంగన్వాడి కేంద్రంలో పోషన్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చిరుధాన్యాలతో తయారుచేసిన ఆహార పదార్థాలను గర్భిణీలకు, చిన్నారులకు అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి ఉపాధ్యాయురాలు విజయ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో చిన్నారుల, గర్భవతుల, బాలింతల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు, వెయ్యి రోజుల ప్రణాళిక గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు, తల్లులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా ఈసీ సభ్యులు కట్కూరి శంకర్ మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిరావు పూలే ఆనాటి కాలంలో సమాజంలోని అంటరానితనాన్ని, అట్టడుగు వర్గాలను పీడిస్తున్న కుల వ్యవస్థను నిర్మూలించేందుకు అలాగే మహిళోద్ధరణకు ఆయన కృషి చేశారని అన్నారు. కిందిస్థాయి అంటరాని కులాలకు చెందిన ప్రజలకు సమాన హక్కులు పొందటానికి 1873 సెప్టెంబర్ 24న తన అనుచరులతో కలిసి సత్యశోధక సమాజ్ సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్ ను స్థాపించారు. మహిళలకు చదువు ఎందుకని చదువుకు దూరంగా ఉంచిన వారికోసం ప్రత్యేక పాఠశాలలు స్థాపించి తన భార్య అయిన సావిత్రిబాయి పూలే గారికి విద్యను నేర్పి ఆమెతో మహిళలకు చదువు నేర్పించిన గొప్ప మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ నాయకులు పోసు తిరుపతి, ఎనుగందుల సతీష్, ఎనగందుల రాకేష్, తర్రె గణేష్, తర్రే నందివర్ధన్, చింటూ సింగారపు అభి తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర తెలుసుకోకపోతే చరిత్ర సృష్టించలేం

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

మంథని రూరల్ ప్రభాతవార్త:



వర్గాల అభ్యున్నతి కోసం ఆనాడు జీవితాలు, ప్రాణాలు త్యాగం చేసిన మహనీయుల చరిత్రను తెలుసుకోకపోతే చరిత్ర సృష్టించలేమనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. సామాజిక సాంఘీక విప్లవకారుడు జ్యోతీరావు పూలే జయంతి సందర్భంగా మంథని పట్టణంలో పూలే విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం మహనీయుల దీక్షను స్థానిక నాయకులతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల చరిత్రను ఇంకా తెలుసుకోవడంతో పాటు సమాజానికి కూడా తెలియజేసేలా మహనీయుల స్ఫూర్తి దీక్షను తీసుకున్నానన్నారు. మహనీయుల స్ఫూర్తి దీక్షను ఈ నెల 14న అంబేద్కర్ జయంతి వరకు కొనసాగిస్తామని, ఈ దీక్ష సందర్భంగా ప్రత్యేక డ్రెస్ కోడ్‌లోనే ఉంటూ ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. గత ఏడాది 15మందితో ప్రారంభమైన దీక్ష ఈసారి రెట్టింపు స్థాయిలో దీక్షాపరులు దీక్ష చేపట్టారని, వచ్చే ఏడాదికి మరింతగా పెరుగుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో అక్షర జ్ఞానానికి దూరంగా ఉంచబడిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సమాజానికి విద్యాదానం చేసిన గొప్ప వ్యక్తి మహాత్మా పూలే అని వివరించారు. తన తుది శ్వాస విడిచే వరకు అణగారిన వర్గాల కోసమే ఆలోచన చేశాడని, చివరకు తనకు పిల్లలు వద్దని, దేశంలోని పిల్లలందరూ తన పిల్లలని బావించి తన బార్య సావిత్రీబాయికి పిల్లలు పుట్టకుండా పసరు మందు తాగించిన గొప్ప మహనీయుడని కొనియాడారు. అట్టడుగు వర్గాల కోసం పూలే తన కుటుంబాన్ని త్యాగం చేస్తే డాక్టర్ బీఆర్. అంబేద్కర్ తన కుమారుడు చనిపోయాడని తెలిసినా సమాజం కోసం వాదించాడని, అలాంటి మహనీయుల త్యాగాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, చాకలి ఐలమ్మ, కోమురం బీం, జగ్జీవన్‌రాం లాంటి మహనీయుల చరిత్రను తెలుసుకుని చర్చించుకోకపోతే ఇంకా బానిసత్వంలోనే మన బతుకులు ఉంటాయని, బహుజన బిడ్డలకు ఎలాంటి అవకాశాలు రావని ఆయన అన్నారు. మంథని నియోజకవర్గంలో ఇంకా కూడా గుడిసెల్లో పేదలు ఉంటున్నారంటే అందుకు కారణం ఇక్కడి పాలకులేనని, తనలాంటి వారు బంగ్లాల్లో ఉన్నా ఇంకా 99శాతం పేదలు పూరిగుడిసెల్లోనే ఉండటానికి వారే కారణమని ఆయన అన్నారు. మహనీయులను మనం అర్థం చేసుకోకపోవడం, పాలకుల పరిపాలనను తెలుసుకోకపోవడం మూలంగానే అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. ఈ మట్టిలో పుట్టిన ప్రతి వ్యక్తికి ఓటు ఉండాలని గొప్పగా ఆలోచన చేసిన అంబేద్కర్ ప్రతి ఒక్కరు ఓటు హక్కు కల్పించినా ప్రయోజనం లేకుండా పోయిందని, ఎన్నికలు వస్తే నోట్ల సంచులతో వచ్చి ఓట్లు దండుకుని పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహనీయుల మాసంలో పోలీస్‌యాక్ట్‌ను అమలు చేస్తోందన్నారు. మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాల్సి ఉండగా ఉత్సవాలను జరుపుకోకుండా అణిచివేసేలా ప్రయత్నాలు చేస్తోందన్నారు. మహనీయుల దీక్ష స్వీకరించిన దీక్షాపరులు గ్రామగ్రామాన వెళ్లి మహనీయుల ఆశయాలు, ఆలోచన విధానాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని, డ్రెస్ కోడ్‌తో గడపగడపకు వెళ్లి మహనీయుల చరిత్రను చాటి చెప్పాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# ఘనంగా మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు

మంథని రూరల్ ప్రభాతవార్త:

మంథని మండలంలోని రచ్చపల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ రచ్చపల్లి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావూ పూలే జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలే మహారాష్ట్రలోని సత్తార్ జిల్లాలో జన్మించిఉన్నత విద్యను అభ్యసించి దేశంలో ఉన్నటువంటి కుల వివక్షత పైన అసమానతలపైన అందరికీ సమాన హక్కుల కోసం పోరాడటం జరిగిందితన చిన్నతనంలో అగ్రకులాల మిత్రుని ఇంట్లోపెళ్ళికి వెళ్లి కుల వివక్షకు అవమానానికి గురైనాడు సమాజంలో ఎవరుకూడా కుల వివక్షకు గురికాకూడదని విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని అందరికీ విద్యను అందించాలని వారు అనేక పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగిందని ,తన భార్య సావిత్రిబాయి పూలేకు విద్యను నేర్పించి తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్ది మహిళలకు విద్యను అందించడం జరిగిందని మహిళా శక్తిని ప్రపంచానికి చాటిన మహనీయులు జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే వారి ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకొని మంథనిలో అనేక విద్యాలయలను ఏర్పాటు చేసి నియోజకవర్గాన్ని విద్యారంగంలో అగ్రస్థానంలో నిలిపారు, ఈ



ప్రాంతంలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను అందర్నీ సమానంగా చూస్తూ అందరికీ విద్య వైద్యం మోలిక సదుపాయాల కల్పనకు కృషిచేస్తున్నరని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు ,ఎస్సి సెల్, బీసీ సెల్ నాయకులు, మాజి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జై బాబు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర

గంగాధర.. ప్రభాత వార్త:



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ పాలనలో రాజ్యాంగ పరిరక్షణ ప్రశ్నార్థకంగా మారిందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ గంగాధర మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన జై బాబు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్రలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు పాదయాత్రకు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. వందలాదిగా జై బాబు జై భీమ్ జై సంవిధాన్ యాత్రలో పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిజెపి పాలనలో ప్రశ్నార్థకంగా మారిన రాజ్యాంగ పరిరక్షణ కోసం అఖిలభారత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జై బాబు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్రకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఏఐసీసీ పిలుపుమేరకు చొప్పదండి నియో జకవర్గం లోని గడపగడపకు పాదయాత్రను నిర్వహిస్తా మన్నారు. గత పది ఏళ్ళ అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిందని. మహాలక్ష్మి ్మ పథకం పేరుతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, జ్యోతి పథకంతో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సిలిండర్ ఇస్తున్నట్లు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లో నిర్వహిస్తున్న జై బాబు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత శ్రీనివాస్,వెలిచాల తిర్మల్ రావు, రాజగోపాల్ రెడ్డి,మండలాధ్యక్షుడు పురమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, పడ్నాల రాజన్న,తాళ్ళ శ్రీనివాస్,రామిడి రాజిరెడ్డి,బుర్గు గంగన్న,దోర్నాల శ్రీనివాసరెడ్డి, వేముల భాస్కర్, వెముల అంజి,ఎస్సి సెల్ అధ్యక్షులు కొలెపాక స్వామి, ఒడ్నాల యగ్నేష్ ,రోమల రమేష్,కర్ర విద్యాసాగర్ రెడ్డి,సత్తు కనుకయ్య,రెండ్ల శ్రీనివాస్ , మంత్రి మహేందర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దూలం వీరేశం, దీకొండ మధు, గరిగంటి కరుణాకర్,చందు, పిట్టల మల్లేశం,నగేష్, ప్రభాకర్, శ్రీనివాస్, కోలాపురం లక్ష్మణ్, కుమారస్వామ,కముటం శ్రీనివాస్, రొండ్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలోని 15 వార్డులో బస్తి చలో కార్యక్రమం నిర్వహణ

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:

పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమాన్ని మెట్పల్లి పట్టణం 15వ వార్డు శివాజీ నగర్ లో శుక్రవారం నిర్వహించడం జరిగింది. నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలైన భేటీ బచావో బేటి పడావో సన్న బియ్యం ప్రధానమంత్రి ఆవాస్ యోజన కిసాన్ సన్మాన్నిధి పసల్ బీమా యోజన శ్రీనిధి రుణాలు మొదలగు పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం మోడీ అహర్నిశలు కష్టపడుతున్నారని తెలియజేయడం జరిగింది. మరియు వార్డు సమస్యలు తెలుసుకొని పరిష్కారం చేస్తావని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 15వార్డ్ ఇంచార్జ్ అరిగేల రాకేష్ వడ్డేపల్లి శ్రీనివాస్. ఫీసు రాజేందర్ దోనికెలా నవీన్ తుకారం గౌడ్ ల జుంగుల అనిల్ గౌడ్ కలిగోట శ్రీకాంత్ రమేష్ యాదవ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు




# అనారోగ్యంతో సింగల్ విండో డైరెక్టర్ గోవర్ధన్ మృతి

**- చరవాణిలో కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి శ్రీధర్‌బాబు**

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి సింగల్ విండో డైరెక్టర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అల్లం గోవర్ధన్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. కాగా విషయం తెలుసుకున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చరవాణిలో అల్లం గోవర్ధన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. శుక్రవారం కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు వాజీద్ పాషా, మండల బిసి సెల్ అధ్యక్షులు అల్లం కుమారస్వామి, ముత్తారం సింగల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు గోవర్ధన్ పార్థివ దేహాన్ని సందర్శించి, నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరిచారు. కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. వారి వెంట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల సాయి గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బగ్గని మొగిలి, సింగల్ విండో డైరెక్టర్ ఏలువాక కొమురయ్య, గుజ్జ గోపాల రావు, అల్గం పాపారావు, కొనుకంటి మల్లయ్య, లక్కం ప్రభాకర్ తదితరులున్నారు.

# నేడు డయల్ యువర్ డియం

మంథని రూరల్ ప్రభాతవార్త:

డయల్ యువర్ డియం నేడు ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు చేపట్టనున్నట్లు మంథని ఆర్టీసీ డిపో మేనేజర్, శ్రావణ్ కుమార్ తెలిపారు. ప్రయాణికులు మెరుగైన ప్రయాణం సౌకర్యం కోసం తమ సమస్యలు, సలహాలు, సూచనలు కొరకు 9959225923 ఫోన్ నెంబర్ కు తెలియచేయవచ్చని, డిఎం శ్రావణ్ కుమార్ తెలిపారు.

# చొప్పదండి మాజీ ఎమ్మెల్యేపై కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు

మల్యాల, ప్రభాతవార్త:



బిఆర్ఎస్ కు చెందిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ బి ఆర్ ఎస్ రజతోత్సవ పార్టీ కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పై అనుచిత వ్యాఖ్యలు చేసి కాంగ్రెస్ కార్యకర్తలను అవమానపరచారని పేర్కొంటూ శుక్రవారం కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు, కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు తీపి రెడ్డి కిషన్ రెడ్డి, సంత ప్రకాష్ రెడ్డి, కోరేపు వెంకటేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కటుకం వినయ్ కుమార్ పాల్గొన్నారు,

# విద్యార్థులకు టీ షర్టులు అందజేసిన అశోక్ కుమార్

మల్యాల, ప్రభాతవార్త:



మల్యాల మండలంలోని రామన్నపేట ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థులు పలు క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను శుక్రవారం రామన్నపేట పూర్వ నివాసి, పలు అవార్డులు సాధించిన క్రీడాకారుడు గుగ్గిళ్ళ అశోక్ కుమార్ విద్యార్థులకు టీ షర్టులను అందజేశారు, రాష్ట్రస్థాయిలో విజయాల సాధించాలని ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఆకాంక్షి ంచారు, కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ గోవింద్ రెడ్డి అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పుష్పలత మండల మాజీ కోఆప్షన్ సభ్యులు అజారుద్దీన్, మాజీ విద్యా కమిటీ చైర్మన్ కోరుట్ల రవి పాల్గొన్నారు,

# ధర్మపురి వార్త

## అర్హులకు ప్రభుత్వ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ఎండపల్లి ప్రభాతవార్త: మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి ్మ చెక్కులు పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని, 24 లక్షల రూపాయల విలువ గల 24 కళ్యాణ లక్ష్మీ ్మ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. దీనికి ముందు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి ్మ చెక్కులను అందుకున్న ప్రతి లబ్ధిదారుడికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని, కళ్యాణ లక్ష్మి ్మ దరఖాస్తు పైన సంతకం కొరకు ఎవ్వరు వచ్చిన ఎప్పుడూ వచ్చిన వారికి ఇబ్బంది కలగకుండా అక్కడికక్కడే సంతకం పెట్టి పంపించడం జరిగిందనీ, అర్హులైన వారికి ప్రభుత్వ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, గత పాలకుల లాగ మేము లబ్ధిదారులను ఇబ్బంది పెట్టడం లేదని, గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ పాలకులు సన్న బియ్యాన్ని పంపిణీ చేయడం మాట పక్కకు పెట్టి కనీసం రేషన్ కార్డులను అయిన జారీ చేశారా అని అడుగుతున్నామని, కానీ మా ప్రభుత్వం వచ్చిన వెంటనే ఎక్కడ లేని విధంగా సన్న బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో



వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, తహసీల్దార్ కడార్ల రవికాంత్, పీసీసీ కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలెందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూసారపు భూమయ్య, అధికారులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైభోపేతంగా భక్తాంజనేయ విగ్రహ పున: ప్రతిష్టాపన మహోత్సవం

### భక్తులతో కిక్కిరిసిన ఆలయం

ఎండపల్లి, ప్రభాతవార్త: మండలంలోని పాతగూడూర్ గ్రామంలో భక్తాంజనేయ విగ్రహ పునః ప్రతిష్టాపన మహోత్సవం, ఆలయ ప్రారంభోత్సవం వినయ్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చరణల మధ్య యజ్ఞ యాగాలు, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. హనుమాన్ ఆలయ ప్రారంభోత్సవం విగ్రహ పున ప్రతిష్ట మహోత్సవానికి ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు, మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొన్నారు, అతిధులకు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి శేష వస్త్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రముఖులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో ఆలయం కిక్కిరిసిపోయింది, ఈ సందర్భంగావారు మాట్లాడుతూ. భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని, పాడి పంటలు బాగా పండాలని ప్రపంచమంతా సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. అనం



తరం భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు, ఎడ్లబండ్ల పోటీలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ నూతన భవనాన్ని నిర్మించేందుకు కృషి

గ్రంథాలయాన్ని సందర్శించిన జిల్లా చైర్మన్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ కు సన్మానం

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండలంలో శుక్రవారం రోజున గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ శుక్రవారం ధర్మారం గ్రంధాలయాన్ని సందర్శించారు. గ్రంథాలయ పాటకుల విజ్ఞప్తి మేరకు వేసవి కాలం దృష్ట్యా గ్రంథాలయానికి కూలర్ ను అడగగానే వెంటనే స్పందించి కూలర్ను గ్రంథాలయానికి అందించారు. గ్రంథాలయంలో ఇంటర్ నెట్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. గ్రంథాలయంలోని రిజిస్టర్లను, పాటకుల పుస్తకాలను పరిశీలించారు. విద్యార్థులు, యువతీ, యువకులు గ్రంథాలయాలలోని పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. పాఠకులకు మరిన్ని పుస్తకాలను గ్రూప్ సంబంధించిన పుస్తకాలను అందుబాటులో ఉంటాయని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మార్కెట్ వైస్ చైర్మన్ అరిగే లింగయ్య, డైరెక్టర్ పాలకుర్తి రాజేశం, చిరంజీవి, కమలేష్, పాలకుర్తి రాజేశం, సాయి, శోభల తిరుపతి తదితరులు పాల్గొన్నారు. గ్రంథాలయ భవన నిర్మాణానికి స్థల పరిశీలన. ధర్మారం గ్రంథాలయ నూతన భవన నిర్మాణానికి శుక్రవారం జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పాత బస్టాండ్ సమీపములో స్థలాన్ని పరిశీలించారు. మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ సాయ సహకారాలతో గ్రంథాలయ పాటకులకు నూతన గ్రంథాలయ భవనాన్ని నిర్మించేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

గొల్లపల్లి ప్రభాతవార్త :



మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు కోమల జలంధర్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. మండల కేంద్రంలోని జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల గౌరవ అధ్యక్షుడు, బోయపోతు గంగాధర్, గొల్లపల్లి మాజీ సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొండ్ల నాగరాజు, పట్టణ అధ్యక్షుడు ఐతరవేని మల్లయ్య, ఐతరవేనీ మధు, రాకేష్, రాజశేఖర్, రాజయ్య , నాయకులు కచ్చు కొమురయ్య రజక సంఘం అధ్యక్షుడు కలకోట సత్యం, బాబు జగ్జీవన్ రావు అధ్యక్షుడు తాండ్ర కిరణ్, కరుణాకర్, చెవుల మద్ది శీను, దావుల రాకేష్, ఆవుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్షంలో అన్నప్రాసన, ప్రతిజ్ఞ

గొల్లపల్లి-ప్రభాతవార్త:



పోషణ పక్షంలో భాగంగా మండలంలోని ఇబ్రహీం నగర్, గొల్లపల్లి అంగన్వాడి సెక్టార్ల పరిధిలోని గ్రామాలలో సూపర్వైజర్లు జ్యోతి, జానకిల ఆధ్వర్యంలో అన్నప్రాసన , అక్షరాభ్యాసం, ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహిం చారు. పిల్లలకు అన్నప్రాసన చేపించారు, అక్షరాభ్యాసం అనంతరం జాతీయ పోషణ మాసం సందర్భంగా పిల్లలు, బాలికలు, మహిళలకు పోషణ లోపం నుండి విముక్తం చేసి ఆరోగ్యవంతులను చేస్తామని ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమాలలో చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్, పంచాయతీ కార్యదర్శి జీవన్, అంగన్వాడి టీచర్లు సైండ్ల రజిత, పద్మ, ఏం స్వప్న, ఏం తిరుమల, హేమలత, వివో ఏ మంజుల, రమ, టీచర్లు స్వప్న, త్రివేణి, ఆశ వర్కర్లు రాధా, లక్షి ్మ, తదితరులు పాల్గొన్నారు.

## బండపల్లి గ్రామపంచాయతీకి ప్రత్యేక గుర్తింపు

### తహసీల్దార్ శ్రీనివాస్

చందుర్తి- ప్రభాత వార్త: ప్రజల సహకారంతోనే సుస్థిర అభివృద్ధి లక్ష్యాల పురోగతిలో చందుర్తి మండలం బండపల్లి గ్రామపంచాయతీ ప్రత్యేక గుర్తింపు లభించిందని చందుర్తి తహసీల్దార్, బండపల్లి గ్రామ ప్రత్యేక అధికారి శ్రీనివాస్ అన్నారు, బండపల్లి గ్రామపంచాయతీకి సుస్థిర అభివృద్ధి సాధనలో ప్రత్యేక గుర్తింపు లభించడం పట్ల తాహసిల్దార్ హర్షం వ్యక్తం చేశారు

## గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జయప్రదం చేయండి

### -జిల్లా అధ్యక్షులు ఎలుక రాజుయాదవ్ పిలుపు


ఎండపల్లి, ప్రభాతవార్త:



ఏప్రిల్ 13న బీపీ మండల్ యాదవ్ వర్ధంతి గొఱ్ఱెల కాపరుల సంక్షేమ సంఘం 4వ ఆవిర్భావ దినోత్సవాన్ని యాదగిరి గుట్ట( యాదాద్రి) లోని లక్కీ కళ్యాణ మండపంలో నిర్వహించడం జరుతుందని దీనికి జగిత్యాల జిల్లాలో ఉన్న అఖిల భారత యాదవ మహాసభ నాయకులు ప్రజాప్రతినిధులు, హాజరై గొల్ల, కురుమల, గొఱ్ఱెల కాపరుల ప్రస్తుత స్థితిగతులు సహకార సంఘాల నిర్వహణ సంక్షేమం పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతెన్నులపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. 13న ఉదయం 10గంటలకు జండా విష్కరణ, వక్తల, అతిధుల సందేశాలు అనంతరం జాతీయ మాంస పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలతో శాస్త్రీయ పద్ధతిలో గొర్రెల, మేకల పెంపకం పై అవగాహన కార్యక్రమం వుంటుందని గొర్రె కాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎలుక రాజు యాదవ్ ఒక ప్రకటనలు కోరారు ,ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహా సభ జగిత్యాల జిల్లా అధ్యకులు పలుమారు మల్లేష్. యాదవ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలుక భగవాన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి మంత్రులకు ఆహ్వానం

పెగడపల్లి, ప్రభాతవార్త:



నూతనంగా నియమింపబడ్డ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి ఈ నెల 18న హాజరుకావాలని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు కు, పిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు, ప్రభుత్వ ఆది శ్రీనివాస్ కు మార్కెట్ కమిటీ పాలకవర్గం ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, వైస్ చైర్మన్ సురకంటి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు ఓరుగల శ్రీనివాస్, కడారి తిరుపతి, డైరెక్టర్లు చెట్ల కిషన్, చాట్ల విజయభాస్కర్, గర్వంద సతీష్ గౌడ్, నీరెడి రాజకుమార్. తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి రథోత్సవం

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని నంచర్ల గ్రామంలో శుక్రవారం రామాలయంలో అంగ రంగ వైభవంగా సీతా రామచంద్ర స్వామి రథోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మైత్రి గ్రూప్ ఆఫ్ చైర్మన్ కొత్త జైపాల్ రెడ్డి , స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు మహాత్మ జ్యోతిబా పూలే

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





చదువు తోనే జీవితంలో మార్పు సాధ్యమని విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే అని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బి. ఎస్ లత , కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ లతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ, గతంలో వర్ణ వ్యవస్థ, కుల వ్యవస్థ కారణంగా దళితులు, బడుగు బలహీన వర్గాల పట్ల తీవ్ర వివక్షతకు గురయ్యేవారని అన్నారు. 1827 లో మహిళలను సమానంగా చూడటం అనే ఆలోచన కూడా చాలా కష్టమని, అటువంటి పరిస్థితుల్లో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు పూలే అని కలెక్టర్ అన్నారు. సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతి బా పూలే అప్పటి సమాజంలో పోరాటం చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకోవాలని, సామాజిక అసమానతలు దూరమయ్యేందుకు మన వంతు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. బాలికల విద్యపై పూలే దంపతులు చిత్తశుద్ధితో పనిచేశారని, స్త్రీలు విద్యా వంతులు కావాలని ఆకాంక్షి ంచారని తెలిపారు. అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు మంచి విద్య అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల ఏర్పాటు, బీసీ స్టడీ సర్కిల్, ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఉచిత శిక్షణ అందించడం వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. మహనీయుల జయంతి ఉత్సవాలలో వచ్చిన వక్తలు అడిగిన వివిధ అంశాలను అధికారులు సంపూర్ణంగా వివరించాలని, మహనీయుల ఆశయాల సాధన కోసం, సమాజంలోని వివిధ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను చివరి అర్హుల వరకు అందే విధంగా ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. అదే విధంగా ఎమ్మెల్సీ ఎల్ రమణ మాట్లాడుతూ ఒక రాత్రిలో అనూహ్యమైన మార్పులు రానప్పటికి ప్రభుత్వ విద్యా వ్యవస్థలో నిదానంగా స్పష్టమైన మార్పు కనిపిస్తుందని, మెరుగైన విద్యాబోధన అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి జి.సునీత , కలెక్టరేట్ ఏ ఓ, బీసీ సంక్షేమ సంఘం నాయకులు హరి అశోక్ కుమార్, మానల కిషన్, వివిధ ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు,ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే జీవితంలో మార్పు సాధ్యమని చాటి చెప్పిన మహనీయుడు జ్యోతి రావు పూలే

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- ఘనంగా మహాత్మ జ్యోతీబా పూలే 199వ జయంతి వేడుకలు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

చదువుతోనే జీవితంలో మార్పు సాధ్యమని విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణులతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గతంలో వర్ణ వ్యవస్థ, కుల వ్యవస్థ కారణంగా దళితులు, బడుగు బలహీన వర్గాల పట్ల తీవ్ర వివక్షతకు గురయ్యేవారని అన్నారు. 1827 లో మహిళలను సమానంగా చూడటం అనే ఆలోచన కూడా చాలా కష్టమని, అటువంటి పరిస్థితుల్లో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు పూలే అని కలెక్టర్ అన్నారు. సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతి బా పూలే అప్పటి సమాజంలో పోరాటం చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకోవాలని, సామాజిక అసమానతలు దూరమయ్యేందుకు మన వంతు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. బాలికల విద్యపై పూలే దంపతులు చిత్తశుద్ధితో పనిచేశారని, స్త్రీలు విద్యా వంతులు కావాలని ఆకాంక్షి ంచారని తెలిపారు. అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు మంచి విద్య అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల ఏర్పాటు, బీసీ స్టడీ సర్కిల్, ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఉచిత శిక్షణ అందించడం వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నా మని అన్నారు. ఒక రాత్రిలో అనూహ్య మైన మార్పులు రానప్పటికీ ప్రభుత్వ విద్యా వ్యవస్థలో నిదానంగా స్పష్టమైన మార్పు కనిపిస్తుందని, మెరుగైన విద్యాబోధన అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటు న్నామని కలెక్టర్ తెలిపారు.



మహనీయుల జయంతి ఉత్సవాలలో వచ్చిన వక్తలు అడిగిన వివిధ అంశాలను అధికారులు సంపూర్ణంగా వివరించాలని, మహనీయుల ఆశయాల సాధన కోసం, సమాజంలోని వివిధ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను చివరి అర్హుల వరకు అందే విధంగా ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి జే.రంగా రెడ్డి, కలెక్టరేట్ సి విభాగం పర్యవేక్షకులు ప్రకాశ్, జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు బొంకూరి శంకర్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఎన్.శంకర్, వివిధ ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు,ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కోసం మహాత్మ జ్యోతి రావు పూలే చేసిన కృషి అనంతమైంది

**రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త:



సమాజంలోని అంతర్యాలను తొలగించి విద్య, స్త్రీ శిక్షణ, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి అనంతమైనదని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. మహాత్మ జ్యోతి రావు పూలే జయంతిని పురస్కరించుకొని శుక్రవారం గోదావరిఖని రాజేష్ థియేటర్ తీన్ చౌరస్తాలోని విగ్రహం వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరై జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతి రావు పూలే బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతని, సామాజిక తత్వవేత్తని, నవయుగ వైతాళికుడు మహాత్మ జ్యోతి రావు పూలే అని, ఆయన సిద్ధాంతాలు, సమానత్వం కోసం ఆయన పోరాటాన్ని వివరించారు.!! పూలే సేవలను భావి తరాలకు చాటిచెప్పే విధంగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్, టిపిసిసి కార్యదర్శి పెద్దెల్లి ప్రకాష్, గోదావరిఖని పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు ఎండి.ముస్తాఫా, దాసరి ఉమాదేవి సాంబమూర్తి, నాయకులు నెలకంటి రాము, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి వారధులు

**పరిశ్రమల , ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తారని పరిశ్రమల ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారంసిరిసిల్ల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంకు ముఖ్య అతిథులుగా పరిశ్రమల ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు . ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుల జయంత్, ఆడెపు మహేందర్ లతో పాటు కార్యవర్గ సభ్యులచేత మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రమాణ స్వీకారం చేపించారు. అనంతరం నూతన పాలకవర్గానికి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లు మాట్లాడుతూ ఈ దేశంలో ప్రెస్ ఫోర్త్ ఎస్టేట్ గా పని చేస్తుందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని పటిష్టంగా పనిచేసేలా చూస్తుందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలిచి సత్య దూరమైన వార్తలను పరిశోధించి ప్రజలకు అందించాలని వారు సూచించారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు . ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, సీనియర్ జర్నలిస్ట్ భద్రాచలం, విశ్వనాథం, టివి నారాయణ, ముత్యం, పాలకవర్గ సభ్యులు ఉపాధ్యక్షుడు పరశురాములు, సహాయక కార్యదర్శి శ్రీనివాస్, వెంకటేశం, శ్రీనివాస్ , రాజు, వేణు, రామనాథం సీనియర్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# అంజన్న దీక్ష పరులకు మజ్జిగ, పండ్లు పంపిణీ చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

సారంగాపూర్ ప్రభాత వార్త:



సారంగాపూర్ మండల కేంద్రంలో శుక్రవారం ఆంజనేయ దీక్షలో ఉన్న స్వాములు కొండగట్టు అంజన్న స్వామి దేవాలయానికి పాదయాత్రగా వెళ్తున్న ఆంజనేయ దీక్షలో ఉన్న స్వాములకు భక్తులకు మజ్జిగ పండ్లు ఇస్తుండడం గమనించిన మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి స్వాముల వద్దకు వెళ్లి స్వాములను అభినందించారు స్వాములకు అందజేస్తున్న మజ్జిగ పండ్ల ఖర్చులకు తన వంతు విరాళం ఆయన అందజేశారు.ఆతరవాత పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు వారి వెంట. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొంద్ర రాంచంద్ర రెడ్డి గారు,లక్ష్మారెడ్డి గారు, సత్యం రెడ్డి, గుడిశెట్టి రాజన్న, అసాది రాజన్న, కోటి, మహేష్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు అసాది హరీష్, యువజన నాయకులు శేఖర్,ఉపేందర్, వెంకటేష్, వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

**మున్సిపల్ కమిషనర్ మహ్మద్ నియాజ్**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

అంగన్వాడీల ద్వారా పిల్లలకు పౌష్టికాహారం అందించి వారి ఎదుగుదలకు దోహదపడాలని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ నియాజ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు అంగన్వాడి కేంద్రాలను సందర్శించి పిల్లలకు అందిస్తున్న ఆహారాన్ని అడిగి తెలుసుకున్నారు. పిల్లల్లో పౌష్టికాహార లోపం ఉండకుండా 7 నెలల చిన్నారుల నుండి మూడు సంవత్సరాల పిల్లల వరకు బాలామృతం తో పాటు నెలకు 16 కోడి గుడ్లు మూడు నుండి 6 ఏళ్ల లోపు పిల్లలకు నెలకు 30 కోడిగుడ్లు ఉడికించి అందించాలని వీటితోపాటు పోషక విలువలు గల భోజనం అందించాలన్నారు. పిల్లల వయసును బట్టి వారికి అల్పాహారం అందించి పిల్లలు ఆరోగ్యంగా ఎదిగేలా సహకారం అందించాలన్నారు. ఎప్పటికప్పుడు వారి బరువును కొలుస్తూ పౌష్టిక ఆహారాన్ని అందించి పిల్లల్లో ఎలాంటి రుగ్మతలు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ల తో పాటు వార్డ్ ఆఫీసర్లు, పలువురు పాల్గొన్నారు.

# ఇంటర్ లో తెలుగు భాషను విస్మరిస్తే కన్నతల్లి ని విస్మరించినట్లే

## -- భాషా అధ్యాపకుల సంఘం ఆందోళన

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

తెలుగు భాషకు పుట్టినిల్లు అయిన తెలంగాణలో ఇంటర్మీడియట్ లో తెలుగు స్థానంలో సంస్కృతం ప్రవేశపెట్టాలనే నిర్ణయం వల్ల తెలుగు భాషకు, సంస్కృతికి చేటు తెస్తుందని, ఇంటర్ లో తెలుగు భాషను విస్మరిస్తే కన్నతల్లి ని విస్మరించినట్లే అని, ఇంటర్ బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని తెలుగు అధ్యాపకుల సంఘం డిమాండ్ చేసింది. శుక్రవారం హుజూరాబాద్ లో తెలుగు అధ్యాపకుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గోసికొండ తులసీదాస్ మాట్లాడుతూ తెలంగాణలో వచ్చే విద్యా సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంస్కృతంను ప్రవేశ పెట్టనున్నట్లు ప్రకటించడం పట్ల తెలుగు భాష, తెలుగు సంస్కృతి, సాహిత్యం, సాంప్రదాయాలు దెబ్బతింటాయన్నారు. ప్రభుత్వ నిర్ణయం పట్ల తెలుగు భాషాభిమానుల్లో, సాహిత్యాభిమానుల్లో, తల్లి తండ్రులలో తీవ్ర వ్యతిరేకత వస్తుందన్నారు. తెలుగు భాష దక్షిణ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ప్రజల భాషగా ఉందని, తెలుగును " ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ " అని పాశ్చాత్యులు కొనియాడారని, " దేశభాషలందు తెలుగు లెస్స " అని ఆ కాలంలో రాజులు ప్రకటిస్తే నేటి కాలంలో ప్రభుత్వ నిర్ణయం వల్ల తెలుగు " లెస్సు " అవుతుందని అన్నారు. నన్నయ, తిక్కన, ఎఱ్ఱన, తెనాలి రామకృష్ణ, గురజాడ అప్పారావు, కాళోజీ నారాయణరావు నుండి అనేక మంది తెలుగు కవులు, తెలుగు భాషాభిమానులు తెలుగు భాషను ప్రోత్సహించారని ఆయన అన్నారు. శ్రీ శ్రీ, సినారే, పివి నరసింహారావు, అందె శ్రీ, గోరేటి వెంకన్న లు భాషాభివృద్ధికి చేసిన కృషి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయం వల్ల తెలుగు భాష త్వరలోనే కనుమరుగు అయ్యే అవకాశం ఉందని అన్నారు. ఇంగ్లీష్ భాషా మోజుతో తెలంగాణలో తెలుగు మీడియం పాఠశాలలు ఇప్పటికే కనుమరుగు కాగా తాజాగా ఇంటర్ బోర్డు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండో భాష తెలుగు స్థానంలో సంస్కృతం ప్రవేశపెట్టడంతో తెలుగు భాష ఉనికి పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. కేవలం ఇంటర్మీడియట్ స్థాయిలోనే సంస్కృతం భాష ఉండడం వల్ల విద్యార్థులకు ఎలాంటి ప్రయోజనం ఉండదని, కేవలం ఇంటర్ లో ఎక్కువ మార్కులు రావడం కోసం మాత్రమే విద్యార్థులు సంస్కృతాన్ని ఎంచుకుంటున్నారని అన్నారు. ప్రైవేట్ కళాశాలలో అధిక మార్కులు రావడం కోసం తద్వారా వారి అడ్మిషన్లు పెంచుకోవడం కోసం మాత్రమే సంస్కృతం భాషను వారు ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఈ పరిణామాల వల్ల కొన్నాళ్ల తర్వాత తెలుగు భాష అంటే తెలియని పరిస్థితి వస్తుందని, పేరు తెలుగు మాతృభాష అని చెప్పుకోవడం తప్ప దేనికి పనికి రాదని అన్నారు. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టుగా తెలుగు భాష మారుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాతృభాష అభివృద్ధి కోసం అనేక రాష్ట్రాలు తమ భాషను ప్రాథమిక స్థాయిలో తప్పనిసరిగా పిల్లలు చదవాలని నిర్దేశిస్తుండగా మన రాష్ట్రంలో మాత్రం కార్పొరేట్ శక్తుల ఒత్తిడికి లొంగి



ఇలాంటి నిర్ణయం తీసుకోవడం సమంజసం కాదని అన్నారు. ఇది ఒక్కరి కోసం కాకుండా మన భాషపై జరుగుతున్న దాడిగా ప్రతి ఒక్క భాషాభిమాని ముందుకు రావాలని అన్నారు. ఇప్పటికే భాషాభిమానులు ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారని, ఇది ఏ ఒక్క భాష పై వ్యతిరేకత కాదని, మన భాష పరిరక్షణ కోసమని అన్నారు. కొన్నాళ్ల తర్వాత తెలుగు భాష అంటే తెలిసినవారే ఉండరని, ఇప్పటికే తెలుగు భాష చదవడం, రాయడం రాని పిల్లలు ఎక్కువ సంఖ్యలో ఉన్నారని ఆయన అన్నారు. మన కవులు రచించిన కథలు, కథానికలు, రచనలు, సాహిత్యం, శ్లోకాలు ఇగ కనుమరుగు కావాల్సిందేనా....? అని అన్నారు. తెలుగు అంటే ఓ అమ్మతనం.... ఓ కమ్మదనం.... ఇలాంటి తెలుగు భాషను కనుమరుగు అయ్యేట్లు చేయడం, చేస్తే చూస్తూ ఊరుకోవడం భావ్యమేనా....? భాష అనేది ఒక వస్తువు కాదని, తెలంగాణ ప్రజల ప్రాణం, దీన్ని మరుగున పెట్టి శిలాజ వస్తువుగా, పురాతన వస్తువుగా చేద్దాం....చూద్దాం అంటే తెలంగాణ అస్తిత్వాన్ని, మనోభావాలను దెబ్బతీసినట్లే అవుతుందని అన్నారు. తెలుగును నేర్చుకోవడం చాలా సులభం అని, రాయడం, చదవడం, నేర్పడం, నేర్పించడం చాలా చాలా సులభం అని, తెలంగాణలో పుట్టి ఇంటి వద్ద మాతృ భాషగా, ఇంటి వద్ద తెలుగు మాట్లాడి, కళాశాలలో తెలుగు కాకుండా సంస్కృతం నేర్చుకోవడం ఎలా సాధ్యం అని, అది కేవలం మార్కుల సంఖ్య పెంచుకోవడం కొరకు చేసే ప్రయత్నం తప్పా మరోటి కాదని అన్నారు. పదవ తరగతి వరకు తెలుగు చదువుకొని ఇంటర్ లో ఒక్కసారిగా సంస్కృతం భాషకు మారితే సంస్కృతం భాష వస్తుందా అని అన్నారు. తెలుగు భాష కన్నతల్లి లాంటిదని, వేరే ఇతర భాషలు పెంచిన తల్లి లాంటిది అని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అంటుంటారని, పర భాషలను గౌరవించడమే తెలుగు భాష, తెలుగు వారి గొప్పతనం ప్రపంచపు తెలుగు మహాసభలు, అమెరికాలోనూ, పశ్చిమాసియా లోనూ, ఆంధ్ర, తెలంగాణలోనూ జరుగుతాయని అన్నారు. కార్పొరేట్ కళాశాలల యాజమాన్యం ఒత్తిడి వల్ల ఈ నిర్ణయానికి వచ్చినట్లు భావిస్తున్నామని అన్నారు. తల్లి తండ్రుల మనోభావాలను, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే విద్యార్థుల కుటుంబ నేపథ్యంను, అధ్యాపకుల సూచనలను, తెలుగు భాషాభిమానుల వ్యతిరేకతను దృష్టిలో పెట్టుకొని, ఇంటర్ బోర్డు ఉన్నతాధికారులు ఈ ఆలోచనను పూర్తిగా వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తెలుగు గడ్డ మీద పుట్టి, తెలుగు భాషను కాపాడుకుందాం.... లేకుంటే ఈ భాష అంతరించి పోతుందని, భావి తరాలకు తెలుగు భాష గురించి, సాహిత్యం, సాంప్రదాయాలు గురించి తెలియాలి అంటే ప్రభుత్వం నిర్ణయం వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో తెలుగు అధ్యాపకుల సంఘం నాయకులు వివేకానంద, ప్రేమ్ సాగర్, సంధ్య, యం. శైలజ తదితరులు పాల్గొన్నారు.

# పూలే మార్గం అందరికి ఆదర్శం

## -- యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జ్యోతిరావు పూలే మార్గం అందరికి ఆదర్శం అని యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షుడు బుడిగే శ్రీకాంత్ అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జమ్మికుంట మండల యువజన





కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూలే సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. స్త్రీల అభ్యున్నతికి, స్త్రీ విద్యకు మహనీయుడు పూలే కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్య, తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్, ఫిషరీస్ విభాగం రాష్ట్ర కార్యదర్శి పింగిలి రాకేష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పాతకాల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శి యేబుషి అజయ్, దొడ్డ నవీన్, పాతకాల ప్రవీణ్, రాజ్ కుమార్, పచ్చిమట్ల భాను, జావిద్, అస్రఫ్, సతీష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

## -- పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలి

## -- అన్ని రకాల వడ్లకు రూ. 500 బోనస్ ఇవ్వాలి

కమలాపూర్, ప్రభాత వార్త:

రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిల్లర్లు



కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఎన్నికల మేనిఫెస్టోలో అన్ని రకాల వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పారని, కానీ ఇప్పుడు కొన్ని సన్న వడ్లకే ఇవ్వడం సరికాదన్నారు. అన్ని రకాల వడ్లకు రూ. 500 బోనస్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. వాతావరణ పరిస్థితులు అనిశ్చితంగా ఉన్నందున, రైతుల పంటను వెంటనే కొనుగోలు చేయాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. సాగునీరు విడుదల కోసం అధికారులతో స్పెషల్ ఆఫీసర్ ప్రశాంత్ కే. పాటిల్, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ అనిల్ కుమార్‌తో మాట్లాడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ సంపత్ రావు, మార్కెట్ కమిటి చైర్మన్ యూస్సీ రాణి రవీందర్, వైస్ చైర్మన్ ఐలయ్య గౌడ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు, నవీన్, లక్ష్మణరావు, మాజీ సర్పంచులు సాంబయ్య, తిరుపతి రెడ్డి, మాజీ ఎంపిటీసీలు, లక్ష్మి రవీందర్, డైరెక్టర్ లు, మాజీ జడ్పిటీసీలు, అధికారులు, ఎంపిడీవో బాబు, తహశీల్దార్ సురేష్, ఆర్ఐ లు, రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# క్రమంగా పెరుగుతున్న పత్తి ధరలు

## -- జమ్మికుంట మార్కెట్ లో పత్తి గరిష్ట ధర రూ. 7650

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో పత్తి ధరలు క్రమంగా క్రమంగా పెరుగుతున్నాయి. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డుకు శుక్రవారం రైతులు విడి పత్తిని 12 వాహనాలలో 193 క్వింటాళ్ల విక్రయానికి తీసుకువచ్చారు. వ్యాపారులు పత్తి నాణ్యత ప్రమాణాలను పరిశీలించి క్వింటాల్ కు గరిష్ట ధర రూ. 7650, మోడల్ ధర రూ. 7550, కనిష్ట ధర రూ. 7300 నిర్ణయించి కొనుగోలు చేసినట్లు మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఆర్. మల్లేశం తెలిపారు. 6గురు రైతులు 13 క్వింటాళ్ల పత్తిని సంచుల్లో తీసుకురాగా గరిష్ట ధర రూ. 6400, మోడల్ ధర రూ. 6000 కనిష్ట ధర, రూ. 5800 పలికింది. నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డుకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరలు పొందాలని మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి మల్లేశం రైతులకు సూచించారు. 12వ తేదిన శనివారం మార్కెట్ యార్డ్ కు సెలవు, 13వ తేదిన ఆదివారం రోజున మార్కెట్ కు సాధారణ సెలవు, 14వ తేదిన సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మార్కెట్ కు సెలవు, తిరిగి మంగళవారం మార్కెట్ పున: ప్రారంభం అవుతుందని మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఆర్. మల్లేశం తెలిపా



# మహనీయుల జయంతి సందర్భంగా విద్యార్థులకు రంగోలి ఉపన్యాస పోటీలు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

మహనీయుల జయంతి సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు రంగోలి ఉపన్యాస పోటీలు నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రమేష్ అధ్యక్షతన శుక్రవారం ఘనంగా మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిబా పూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మహనీయుల జయంతి వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులకు రంగోళి, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. అనంతరం విజేతలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రమేష్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిబా పూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మహనీయులు చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థులు ఆ గొప్ప మహనీయులను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఓదేలు కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎంబాడి రవి, లోఖండే రవిందర్, అధ్యాపకులు డాక్టర్ గణేష్, డాక్టర్ రాజేంద్రం, డాక్టర్ మాధవి, డాక్టర్ శ్యామల, కిరణ్ కుమార్, ఉమా కిరణ్, శ్రీనివాస్ రెడ్డి, మమత, రవి ప్రకాష్, శ్రీనివాస్, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మామిడాలపల్లి వాసికి డాక్టరేట్ ప్రధానం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం మామిడాల పల్లి గ్రామానికి చెందిన గుడిపాటి వెంకట్ రెడ్డి - అరుణ దంపతుల కుమారుడు నవీన్ రెడ్డి అస్సాం వ్యవసాయ విశ్వవిద్యాలయంలో డాక్టర్ అంజుమోని దేవి ఆధ్వర్యంలో పి.హెచ్.డి పూర్తి చేసి అధికారికంగా అస్సాం రాష్ట్రం గవర్నర్ లక్ష్మణ్ ఆచార్య చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు. కాగా మామిడాల పల్లి గ్రామస్తుడు మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి నవీన్ రెడ్డి తో చరవాణిలో మాట్లాడి అభినందనలు తెలిపారు.

## రాజీవ్ యువ వికాస్ దరఖాస్తులు స్వీకరిస్తాం

ఎంపీడీవో భాస్కర్ రావు

ప్రభాతవార్త ఎలిగేడు:

రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుల చివరి తేదీ ఏప్రిల్ 14 తో ముగుస్తున్నందున మూడు రోజులు సెలవులు ఉన్నా దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయంలో స్వీకరిస్తామని ఎంపీడీవో భాస్కరరావు తెలిపారు సెలవు రోజుల్లో 10 30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సంబంధిత ఉద్యోగి కార్యాలయంలో అందుబాటులో ఉంటారని తెలిపారు.

## అంతర్జాతీయ కవి సమ్మేళనానికి రవీంద్ర చారి ఎంపిక

ఓదెల ప్రభాతవార్త:



తెలుగు భాషకు పట్టాభిషేకం తెలుగు భాష చైతన్య సమితి 12వ వార్షికోత్సవ సందర్భంగా తెలుగు భాష అంతర్జాతీయ సదస్సు, కవి సమ్మేళనం మే 8 హైదరాబాద్ శ్రీ త్యాగరాజ గానసభలో జరిగే కవి సమ్మేళనాని కి ఓదెల మండల కేంద్రానికి చెందిన చిత్రకారులు యువ కవి గవర్నర్ అవార్డు గ్రహీత బ్రాహ్మండ్ల పల్లి రవీంద్రా చారి నీ ఎంపిక చేసినట్లు వ్యవస్థాపక అధ్యక్షులు పి బడే సాబ్ , డాక్టర్ వి జయ ప్రకాష్ సమన్వయకర్త శుక్రవారం ఆహ్వానం పంపినారు ఈ వార్షికోత్సవ కవి సమ్మేళనం లో కవిత వినిపించనున్నట్లు తెలిపారు సంస్థ నిర్వాహకులకు రవీంద్ర చారి కృతజ్ఞతలు తెలిపినారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలం కొలనూరు రైల్వే గేట్ దగ్గర బడుగు , బలహీన వర్గాల ఆశాజ్యోతి ,సామాజిక తత్వవేత్త , నవయుగ వైతాళికుడుమహాత్మా జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు , పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1827 ఏప్రిల్ 11న జన్మించిన పూలే కుల వివక్షపై అలుపెరుగని పోరాటం చేసిన సంఘసంస్కర్త అని బడుగు , బలహీన వర్గాల హక్కుల సాధనకై పరితపించిన యోధుడు అని అణగారిన వర్గాల అభ్యున్నతికి , మహిళా సాధికారతకు పాటుపడిన ధీరుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు ల నాయకత్వంలో ఈ ప్రాంత అభివృద్ధి కోసం తమ వంతు ప్రయత్నం చేస్తున్నం అని అన్నారు ఈ కార్యక్రమంలో కనారపు ఐలయ్య గౌడ్ సాతూరి రాజేశం , జంగం కోమరయ్య , కందుల అశోక్ , మేర శంకరయ్య , మల్లారెడ్డి , అసరి ఎర్రయ్య , కోమరయ్య , అంజయ్య , మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రాల్లో పోషక అభియాన్ కార్యక్రమాలు

ప్రభాత వార్త ఎలిగేడు:

అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు పిల్లలకు బాలింతలకు ఇస్తున్న పోషకాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శులు రాచర్ల హరిబాబు లలితలు అన్నారు శుక్రవారం ఎలిగేడు మండలం నర్సాపూర్ అంగన్వాడి సెంటర్ టు రావులపల్లి అంగన్వాడి సెంటర్లలో పోషక అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పుట్టిన పిల్లలనుండి ఆరు సంవత్సరాల పిల్లల వరకు బరువులను కొలిచారు పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు గర్భిణీలు బాలింతలు బలమైన హారాన్ని తీసుకోవాలని అన్నారు 7 నెలల చిన్నారుల నుండి మూడు సంవత్సరాల పిల్లల వరకు బాలామృతం కోడిగుడ్లు పోషక విలువలు గల ఆహారాన్ని ప్రభుత్వం అందిస్తుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సూర్య కళ స్వరూపలతోపాటు ఆయాలు గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు



## రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు స్వీకరణ

ఎంపీడీవో పద్మజ

జూలపల్లి,ప్రభాతవార్త:

రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తుల చివరి తేదీ ఏప్రిల్ 14 తో ముగుస్తున్నందున మూడు రోజులు సెలవులు ఉన్నా దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన/ రాజీవ్ యువ వికాసం కౌంటర్ లో వెంటనే సమర్పించగలరని ఎంపీడీవో పద్మజ తెలిపారు.

## జిఎం ఆఫీస్‌లో పూలే జయంతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్జీ 1 జిఎం డి.లలిత్‌కుమార్ హాజరై జ్యోతి రావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు, బిసి లైజన్ అధికారి పెరుమాళ్ళ శ్రీనివాస్, గుర్తింపు యునియన్ నాయకులు రంగు శ్రీనివాస్, ఎస్ఓటూ జిఎం గోపాల్ సింగ్,!! అధికారుల సంఘం వర వర్రప్రసాద్, మల్లేష్, అధికారులు వెంకటేశ్వర్ రావు, ఆంజనేయ ప్రసాద్, కుమార స్వామి, ధనలక్ష్మి మ బాయి, మోహన్ రావు, జితేందర్ సింగ్, వీరా రెడ్డి, సాంబ శివరావు, భీమా, సీనియర్ పిఓ హనుమంత రావు, పిఓఎ పూట్ల దేవాచారి తదితరులున్నారు.

## పనులు ప్రారంభం

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి నీటిబిందువు జల సింధువు కార్యక్రమంలో భాగంగా మూతపడ్డ మేడిపల్లి ఓసిపి పరిసర ప్రాంతాల్లో సుమారు 6.26 హెక్టార్ల విస్తీర్ణంలో 7 ట్యాంకుల నిర్మాణం కోసం ఫారెస్ట్ అడ్వైజరీ మోహన్ చంద్ర పరేగాన్, ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్‌లు శుక్రవారం అనువైన స్థలాన్ని పరిశీలించి, పనులను ప్రారంభించారు. గుర్తించిన ఏడు ప్రదేశాల్లో వాటర్ ట్యాంక్‌లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం గోపాల్ సింగ్, పిఓ రమేష్, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, సర్వే అధికారి జి.లక్ష్మి మ రాజం, మేనేజర్ మల్లికార్జున్ యాదవ్ తదితరులున్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనం చేపట్టాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:

భారత రత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించాలని జిఎం డి.లలిత్ కుమార్ అధికారులకు సూచించారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి వేడుకల ఏర్పాట్లకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో ఆర్జీ 1 జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం జిఎం సమీక్ష నిర్వహించారు. ఈ వేడుకల్లో అభ్యుదయ కళా సంఘాలు, స్థానిక ప్రజలు, ఉద్యోగులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం గోపాల్ సింగ్, ఏరియా ఇంజనీర్ డివి రావు, డిజిఎం ఏరియా వర్క్ షాప్ జితేందర్ సింగ్, డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు, ఎస్ఈ సివిల్ వర ప్రసాద్, సిఎంఓఎ అధికారి కోల మల్లేష్, బిసి లైజన్ పెరుమాళ్ళ శ్రీనివాస్, ఆంజనేయ ప్రసాద్, సీనియర్ పివో హనుమంతరావు, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, ఎస్సి లైజన్ ఆఫీసర్ డి.వెంకటేశ్వర్లు, అసోసియేషన్ నాయకులు ఈర్ల రాజేష్, జనగామ నర్సయ్య, పులి మోహన్, గంగారపు లింగమూర్తి, ఆరెపల్లి రాంచందర్, ఆరెల్లి హరీష్, మేదరి కుమార్, తిరుపతి, శ్రీనివాస్ రావు తదితరులున్నారు.

## కాంట్రాక్టు కార్మికులకు పని వేళల్లో మార్పులు చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేసవి దృష్ట్యా పని వేళలు మార్చాలని సివిల్ డిపార్ట్‌మెంట్ అధికారులకు శుక్రవారం సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆర్జీ 1 అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ వినతి పత్రాన్ని అందజేశారు. గత కొద్ది రోజులుగా ఎండలు ఎక్కువగా ఉన్నందున కార్మికులు విధులు నిర్వహించే సమయంలో ఎండ వేడికి, వడ గాలులతో అనేక ఇబ్బందులు పడుతున్నారని, కాలంలో కాంట్రాక్టు కార్మికులకు పని వేళలు ఉదయం 7 గంటలకు వచ్చే వారికి 6 గంటలకు, 8 గంటలకు వచ్చే వారికి 7 గంటలకు మార్చాలని, అదేవిధంగా వారికి మజ్జిగ పాకెట్స్, టవల్స్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు కోట వెంకన్న, హరికృష్ణ, చారి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరినీ చల్లంగా చూడమ్మ ఎల్లమ్మ తల్లి

శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

గోదావరిఖని, ప్రభాతవార్త



ప్రజలందరినీ చల్లంగా చూడమ్మ ఎల్లమ్మ తల్లి అని రాజ్యసభ సభ్యుడు, బిసి ఉద్యమ నేత ఆర్.కృష్ణయ్య వేడుకున్నారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని రాజ్యసభ సభ్యుడు, బిసి ఉద్యమ నేత ఆర్.కృష్ణయ్య శుక్రవారం దర్శించుకొని మొక్కులు చెల్లించారు. ఎల్లమ్మ గుడిని ఇంత పెద్దగా నిర్మాణం చేయడం పట్ల అభినందించారు. గౌడ సంఘం నాయకులు, ఆలయ కమిటీ చైర్మన్ మేరుగు హనుమంతు గౌడ్, బాలసాని స్వామి గౌడ్, కోట రవి గౌడ్, సురేందర్ గౌడ్, సిరిశెట్టి తిరుపతి గౌడ్, బెంది నాగభూషణం, గున్నాల శ్రీధర్ గౌడ్, మాచిడి మహేందర్ గౌడ్, ఆంజనేయులు, జనార్దన్ గౌడ్, మడ్డి శ్రీనివాస్ గౌడ్, సంతోష్ గౌడ్, విక్రం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికపై అత్యాచారయత్నం చేసిన యువకుడు రిమాండ్

ప్రభాతవార్త ఎలిగేడు:

ఎలిగేడు మండలం రాముల పల్లె గ్రామంలో గురువారం మధ్యాహ్నం ఇదే గ్రామానికి చెందిన ఐదు సంవత్సరాల బాలికపై అత్యాచార యత్నం చేసిన తిట్ల నవదీప్ 22 బాధితురాలు తల్లి ఫిర్యాదు మేరకు ఫోక్సో చట్టం కేసు నమోదు చేసి శుక్రవారం పట్టుకొని కోర్టులో హాజరు పరిచి రిమాండ్కు తరలించినట్లు జూలపల్లి ఎస్సై సనత్ కుమార్ తెలిపారు

## మానవతా వాది మహాత్మ జ్యోతిరావు పూలే

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజున మార్కండేయ స్వామి ఆలయ ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి నాయకులు మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి,ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు దేవసాని లక్ష్మి పతి,గ్రామ అధ్యక్షులు మేరుగు రమేష్,ఉప్పుల తిరుపతి,సిరిపురం సత్యం,దీకొండ ఆంజనేయులు, కోడూరి రాజేశ్వర్,వెంగల వెంకటేశం,రుద్ర రాజేశం,అందే రాజయ్య,మీకోసం పౌండేషన్ చైర్మన్ కోడూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కులం, మతం అంతం కావాలని పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతి రావు పూలే

ఎస్‌సిఐయు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఈ దేశంలో కులం, మతం అంతం కావాలని, ఆ రోజుల్లోనే అంటరానితనం నిర్మూలన కోసం, సామాజిక న్యాయం కోసం పోరాడిన వ్యక్తి అని, మహాత్మ జ్యోతి రావు పూలే అని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి అన్నారు. మహాత్మ జ్యోతి రావు పూలే 198వ జయంతి సందర్భంగా సింగరేణి ఆర్జీ 1 ఓసిపి 5లో విగ్రహావిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఆడపిల్లలను చదువుకు దూరంగా పెట్టిన రోజులలో అతని భార్యతో విద్యాభ్యాసం నేర్పించిన వ్యక్తి అని అన్నారు. అంతేకాకుండా కార్మికులు, కర్షకుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 అధ్యక్ష కార్యదర్శులు ఆరెపల్లి రాజమౌళి, మెండే శ్రీనివాస్, తోట నరహరి రావు, జెల్ల గజేంద్ర, ఈద వెంకటేశ్వర్లు, నంది నారాయణ, బూరుగుల రాములు, వంగల శివరాం రెడ్డి, జి.దుర్గాప్రసాద్, బి.ప్రవీణ్ కుమార్, ఇప్పలపల్లి సతీష్, ఆడెపు కిషోర్ కుమార్, పోలేటి నరేష్ తదితరులున్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో బిజెపి నేతల సందర్శన

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా పార్టీ జనగామ మండల అధ్యక్షుడు గుండబోయిన భూమయ్య ఆధ్వర్యంలో గోదావరిఖని జీఎం కాలనీ,!!! తారక రామ్ నగర్‌లో గల అంగన్‌వాడీ కేంద్రాలను బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి శుక్రవారం సందర్శించారు. అంగన్‌వాడీ సెంటర్ల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం పోషణ్ అభియాన్, పోషణ్ ట్రాకర్ యాప్, ఇఅంగన్‌వాడీ మాడ్యూల్ వంటి పథకాల ద్వారా అంగన్‌వాడీ సేవలలో పారదర్శకత, సమర్థతను పెంచుతుందని తెలిపారు. పిల్లల ఆరోగ్యం, గర్భిణుల పోషణ, శిశు సంరక్షణకు అంగన్‌వాడీ కేంద్రాలు కీలకమని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు, కార్యకర్తలతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకొని, కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న పండ్లు, పోషకాహార కిట్లు, డిజిటల్ మానిటరింగ్ వంటి అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండారి శ్యాం, మచ్చ విశ్వాస్, అంకరి భరత్, రాదండి శ్రీనాథ్, గుండబోయిన సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మానవతా వాది మహాత్మ జ్యోతి రావు పూలే

గోదావరిఖని, ప్రభాతవార్త:

సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది మహాత్మా జ్యోతి రావు పూలే!! అని బిజెపి మహిళా మోర్చ నాయకురాలు సోమారపు లావణ్య అన్నారు. రామగుండం బిజెపి పార్టీ కార్యాలయంలో శుక్రవారం మహాత్మ జ్యోతి రావు పూలే జయంతిని నిర్వహించారు. ముఖ్య అతిథిగా సోమారపు లావణ్య హాజరై జ్యోతి రావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సెల్ మెంబర్ సుల్వ లక్ష్మీనారాయణ, స్టేట్ ఎస్సీ మోర్చ జనరల్ సెక్రటరీ కాసిపేట శివాజీ, సీనియర్ నాయకులు మహావాది రామన్న, బిజెపి సీనియర్ నాయకులు పెద్దపల్లి రవీందర్, మాజీ మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, చుక్కల రాములు, కమల్ గౌడ్, శ్రావణ్, మేడి రాజు తదితరులున్నారు.

## నిరుద్యోగ యువతకు వరం...రాజీవ్ యువ వికాసం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:

భవిష్యత్ మలిచే గొప్ప పథకం రాజీవ్ యువ వికాసం, ఈ పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కటుకం చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ పథకం రూ.6,000 కోట్ల భారీ బడ్జెట్ లో రూపుదిద్దుకుందని, మార్చి 15 నుంచి ఏప్రిల్ 14 వరకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు. ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు పరిశీలన, లబ్ధిదారుల ఎంపిక చేయడం జరుగుతుందని, జూన్ 2న మంజూరు పత్రాల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఒక్కో లబ్ధిదారుడికి అత్యధికంగా రూ.4 లక్షల ఆర్థిక సాయం అందుతుందని, 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యువతకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ పథకం ద్వారా అర్హత కలిగిన నిరుద్యోగ యువత వ్యాపారం, స్వయం ఉపాధి రంగాల్లో ముందడుగు వేయగలుగుతారని ధీమా వ్యక్తం చేశారు. సొంతంగా వ్యాపారం ప్రారంభించాలని కలలు కనేవారికి ఇది భరోసా కల్పించే అవకాశం అని అన్నారు.

## ఘనంగా శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



పట్టణంలోని వేములవాడ రోడ్ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆంజనేయస్వామి మూలవిరాట్ని ఘనంగా ప్రతిష్టించారు. ఆలయ పునఃప్రతిష్టలో భాగంగా అర్చకులు పాలెపు రాము శర్మ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేక అర్చనలు, యంత్ర స్థాపన, శాంతి కళ్యాణం, పూర్ణాహుతి, ప్రాణప్రతిష్ట,కలశ ఉద్వాసన, శాంతి కళ్యాణం, మహాదాశీర్వచనం చేపట్టారు. వేములవాడ రోడ్డు పై ఏర్పాటు చేసిన ఆంజనేయ స్వామి అతి పెద్ద విగ్రహాన్ని ఆవిష్కరించారు ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని స్వామివారిని దర్శించుకుని భక్తులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహణతో పాటు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## కొండగట్టుకు వెళ్లిన హనుమాన్ దీక్షాపరులు

గొల్లపల్లి ప్రభాతవార్త :



హనుమాన్ దీక్షా పరులు మాల ధరించి 21 రోజులపాటు దీక్ష చేసిన అనంతరం మండలం లోని భీమారం పల్లి దీక్ష స్వాములు కొండగట్టుకు తరలి వెళ్లారు. కొండగట్టుకు బయలుదేరిన స్వాములకు శ్రీ అభయాంజనేయ ఆలయ కమిటీ తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ బొమ్మన కుమార్, సీనియర్ గురుస్వాములు తక్కల భూమయ్య, గుర్రం భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పదవి విరమణ వీడ్కోలు

గొల్లపల్లి ప్రభాతవార్త :

మండలంలోని చిలువకోడూర్ పశు సంవర్ధక శాఖ సబ్ సెంటర్లో విధులు నిర్వహించిన ఉప్పరి మధుసూదన్ రావు పదవి విరమణ సందర్భంగా చిల్వకోడూర్ సబ్ సెంటర్లో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి అసిస్టెంట్ డైరెక్టర్ (వెటర్నరీ) డాక్టర్ బోనగిరి నరేష్ హాజరయ్యారు. మధుసూదన్ రావు దంపతులకు శుభాకాంక్షలు తెలిపి శాలువతో సత్కరించారు అందరికీ అందుబాటులో ఉండి సేవలు అందించారని కొనియాడారు. బావి జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ స్టేట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డా.బద్దం రాజేందర్ రెడ్డి , జిల్లా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షులు డా.మనీషా పటేల్, వివిధ మండలాల వెటర్నరీ డాక్టర్లు రవీందర్,తిరుపతి గౌడ్,రామకృష్ణ, శ్రీప్రియ, మరియు టి ఎన్ జి వి ఎ ప్రెసిడెంట్ పూర్ణ చందర్, జిల్లా టి ఎన్ జి ఓ ప్రెసిడెంట్ నాగేందర్ రెడ్డి, మరియు గొల్లపల్లి మండల సిబ్బంది ఇక్బాల్, సంధ్య,రవీందర్,నరహరి, నర్సయ్య, నిశాంత్, శంకరమ్మ, శ్రీనివాస్, కమలాకర్ వివిధ మండలాల పారా వెటర్నరీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు

## గుండు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ అడ్లూరి

ఆలయ ప్రాంగణంలో షెడ్డు నిర్మాణానికి భూమి పూజ

గొల్లపల్లి ప్రభాతవార్త :



మండలంలోని రాఘవపట్నం గ్రామంలో శ్రీ గుండు ఆంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్.అనంతరం భక్తుల సౌకర్యార్థం దేవాలయ ఆవరణలో సుమారు పది లక్షల వ్యయంతో నిర్మించనున్న షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. గ్రామస్తులు, దీక్షపరులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి, రాఘవపట్నం మాజీ సర్పంచ్ కాసారపు అరవింద్ గౌడ్, ఆలయ అర్చకులు రంగయ్య పంతులు, ఆంజనేయులు పంతులు, గుండు హనుమాన్ ఆలయ కమిటీ అధ్యక్షులు సింగిరెడ్డి మోహన్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ దీక్షపరులు, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఖిల్లా వనపర్తి నూతన ఆలయ కమిటీ

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండలం ఖిలవనపర్తి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాన్ని దర్శించుకుని నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో శుక్రవారం రోజున పాల్గొని నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ చైర్మన్ మరియు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్ ముందుగా మహాత్మ జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఖిలవనపర్తి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొనందుకు చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఆలయ కమిటీ చైర్మన్ మరియు డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామనీ,ధర్మారం మండలంలో నన్ను ఎప్పుడూ ఒక బయటి వ్యక్తిలాగా చూడలేదని,ఒక కుటుంబ సభ్యుడుగానే చూసారని,ఒక జడ్పీటీసీ గా ఇక్కడి నుండి గెలిపించి,జడ్పీ చైర్మన్ గా,ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా పని చేసి ఈ రోజు ఒక ఎమ్మెల్యేగా ప్రభుత్వ విప్ గా మీ ముందు ఉండటం జరిగిందని,కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి నాయకులు, కార్యకర్తలు ఎంతో కష్టపడి బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఎన్ని ప్రలోభాలకు గురి చేసిన పోలీసులతో బెదిరించిన,డబ్బు ఆశ చూపించిన ఎక్కడ లొంగకుండా కాంగ్రెస్ పార్టీని గెలిపించి అధికారంలోకి తీసుకురావడం జరిగిందని,పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని,పార్టీ కొరకు కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని,తాను గెలిచిన ఓడిన ఎల్లప్పుడూ ప్రజల మధ్యనే ఉన్నానని, ఖిలవనపర్తి ఆలయ అభివృద్ధి విషయంలో ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న ప్రభుత్వం తరపున అందిస్తామని,ధర్మారం మండల అభివృద్ధి నా శాయశక్తుల కృషి చేస్తానని,ఆలయ అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

ఎమ్మెల్సీ రమణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;



జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్సీ రమణ పేర్కొన్నారుమహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా జగిత్యాల పట్టణంలోని జ్యోతిరావు పూలే పార్కు లో మహాత్మా జ్యోతిరావు పూలే గారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థ ఎమ్మెల్సీ ఎల్ రమణ .ఆ మహనీయులు పూలే స్ఫూర్తితో సామాజిక ఉద్యమాలకు మార్గదర్శిగా, బహుజన చైతన్య దీప్తిగా, వివక్షలపై పోరాడి, మహిళా విద్యకు విశేష కృషి చేసిన సంఘ సంస్కర్తగా,సామాజిక సాధికారత కోసం తెలంగాణలో సమగ్ర కుల గణన చేపట్టడం, బీసీలకు 42!! రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ వంటి అనేక నిర్ణయాలు తీసుకున్న విషయాలను ఎమ్మెల్సీ ఎల్ రమణ ప్రస్తావించారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

చందుర్తి ఏప్రిల్ 11 ప్రభాత వార్త:

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని చందుర్తి మాజీ ఎంపీపీ, మండల రైతు సంఘం అధ్యక్షులు చిలుక పెంటయ్య అన్నారు, చందుర్తి మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో నాయకులు చంటి బాబురావు.పోతరాజు తిరుపతి, వరికిల బాబురావు, దుద్దిల్ల లచ్చిరెడ్డి,నాగరాజు, మధుసుద్దాల నరసయ్య ఎగమామిడి కృష్ణారెడ్డి, మేంగని రవి తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేయాలని బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని గాంధీ చౌక్లో జ్యోతిరావు పూలే చిత్రపటానికి బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్న ప్రభాకర్, చేనేత జోలి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, సంగీతం శ్రీనివాస్, గడ్డం నరసయ్య, సుర దేవరాజు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా గ్రంథాలయ చైర్మన్‌ను సత్కరించిన చేనేత జౌళిశాఖ మంత్రి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం జిల్లా గ్రంథాలయంలో శాలువాతో సత్కరించారు. జిల్లా గ్రంథాలయంలోని పోటీ పరీక్షలకు చదువుతున్న విద్యార్థులను ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పలకరించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, సిరిసిల్ల ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ ,సంగీతం శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## 108 శ్రీ చక్ర సహిత శ్రీ లలితామాత ఆలయంలో లక్ష్మీ సరస్వతి హావనం

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:

జగిత్యాల మండలం రూరల్ పొలాస 108 శ్రీ చక్ర సహిత శ్రీ లలితామాత దేవాలయంలో శనివారం యజ్ఞం నిర్వహిస్తున్నామని ఆలయ ఫౌండర్ చైర్మన్ చెల్లం స్వరూప తెలిపారు ప్రతి పౌర్ణమి నాడు హోమ యజ్ఞం కార్యక్రమాలు నిర్వహిస్తానున్నామని స్వరూప అన్నారు శ్రీమాన్ నంబీ వేణుగోపాలచార్య కౌశికమంగళసాషణమూలచే బ్రహ్మర్శి తీగుళ్ల విషు శర్మ పర్యవేక్షణలో శ్రీ లలితా మూలమంత్ర సహిత లక్ష్మీ ౣ సరస్వతి హావనం పౌర్ణమి సందర్భంగా శనివారం రోజున ఉదయం 9గంటల నుండి 12 వరకు కార్యక్రమం ఉంటుందని స్వరూప వివరించారు భగవత్ బంధువులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొని అమ్మవార్ల కృపకు పాత్రలు కాగలరని స్వరూప కోరారు

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందించిన మాజీ సర్పంచ్ ధారబోయిన

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామానికి చెందిన కాంపెల్లి దుర్గమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి, 50 కిలోల బియ్యం జూలపల్లి మాజీ సర్పంచ్,సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షులు దారబోయిన నరసింహ యాదవ్ అందించారు.ఈ కార్యక్రములో కొమ్మ రాజేశం,సోషల్ మీడియా మండల అధ్యక్షులు కొప్పుల శ్రవణ్ కుమార్, సంబోజి శంకరయ్య,గడమల్ల రాజమల్లు,అమూరాజీ సంపత్,సీపెల్లి అంజయ్య,కొమ్ముల రాజయ్య,టెక్కం సురేష్,మోటం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిటీ కేబుల్ అధినేత టి వి సూర్యంను పరామర్శించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సిటీ కేబుల్ అధినేత ,టీవీ9 రిపోర్టర్ టీవీ సూర్యంను శుక్రవారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి పరామర్శించారు. జగిత్యాల లో ని కరీంనగర్ రోడ్డులో గురువారం రాత్రి టి సూర్యం ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా మార్గం మధ్యలో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడదాగా స్వల్ప గాయాలయ్యాయి, విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి పట్టణంలోని బుక వాడాలో నివాసం ఉంటున్న టీవీ సూర్య ఇంటికి వెళ్లి ప్రమాదం జరిగిన సంఘట, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. జీవన్ రెడ్డి వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పుప్పాల అశోక్ తదితరులు ఉన్నారు

## గోదావరిఖనిలో 20న యువ కార్మిక సదస్సు సదస్సును జయప్రదం చేయండి

ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్

గోదావరిఖని, ప్రభాతవార్త:

భవిష్యత్తులో సింగరేణి మనుగడ కోసం ఈ నెల 20న గోదావరిఖనిలో జరిగే సింగరేణి ఆర్జీ 1 ఏరియా యువ కార్మిక సదస్సులో యువ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని గుర్తింపు సంఘం ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను కోరారు. శుక్రవారం సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 11వ గనిలో వారు కార్మికులను కలిసి మాట్లాడారు.. సింగరేణిలో ఇంకో ఐదు సంవత్సరాల వరకు బొగ్గు నిల్వలు పూర్తి అయ్యే అవకాశం ఉందని, కొత్త గనులు రావడం లేదని, కొత్తగా సంస్థలో చేరిన వారి భవిష్యత్తు, ఉద్యోగ భద్రత కొనసాగడం ఇబ్బంది ఏర్పడే అవకాశం ఉందని, యువ కార్మికుల భవిష్యత్తు, సంస్థ మనుగడ కొనసాగాలంటే కొత్త గనులు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. కొత్త గనుల కోసం, భవిష్యత్తులో యువ కార్మికుల ఉద్యోగ భద్రత కోసం ఎఐటియుసి పోరాటాలు చేస్తుందని ఆయన అన్నారు. సంస్థ పరిరక్షణ కోసం, కార్మికుల సంక్షేమం కోసం ఈ నెల 20న గోదావరిఖనిలో యువ కార్మికుల సదస్సు ఏర్పాటు చేయనున్నట్లు, సదస్సుకు ఎఐటియుసి గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్‌లు పాల్గొని భవిష్యత్తు పోరాట కార్యక్రమాలపై ప్రసంగిస్తారని, యువ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బోగ సతీష్ బాబు, ఫిట్ కార్యదర్శి నాయిని శంకర్, నాయకులు గొడిశెల నరేష్, ఎవిఎస్ ప్రకాష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మరణంలోనూ ఇద్దరికి కంటి చూపు

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖనికి చెందిన సామాజిక సేవకుడు, పెద్దపల్లి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సిడబ్ల్యూసి) సభ్యులు, రాష్ట్ర చేయూత ఫౌండేషన్ ఫర్ ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంటేషన్ వ్యవస్థాపకుడు, యోగా గురువు నీలం ఐలయ్య (48) శుక్రవారం కన్నుమూశాడు. ఆయన మృతితో పుట్టెడు దు:ఖంలో ఉన్నప్పటికీ ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించాలని ఆయన నేత్రాలను దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. కాగా, కుటుంబ సభ్యుల అంగీకారంతో సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కెఎస్ వాసు సూచన మేరకు ఎల్‌వి ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ మృతుని నేత్రాలను సేకరించి, హైదరాబాద్‌కు తరలించారు. ఐలయ్య మృతి పట్ల సదాశయం ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కెఎస్ వాసు, జిల్లా సిఎల్‌సి జిల్లా చైర్మెన్ శ్రీధర్, బిజెపి నాయకుడు పిడుగు కృష్ణ, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు పి.మల్లికార్జున్, అడ్వకేట్ సత్యం, పిజి కాలేజీ వాకర్స్ తదితరులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. నేత్రదానం చేసి ఆదర్శంగా నిలిచిన నేత్రదాత కుటుంబాన్ని అభినందించారు.

## మహాత్మ జ్యోతిబాపూలే సంఘ సంస్కర్త

తన ఆశయ సాధనకు కృషి చేయాలి

మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో, నప్రభాతవార్త:



జగిత్యాల పట్టణంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకొని బీసీ సంఘాల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు స్థానిక జ్యోతిబా పూలే పార్క్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి పాల్గొన్నారు. మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి మాట్లాడుతూ...మహాత్మ జ్యోతిబాపూలే విద్య ప్రాధాన్యతను గుర్తించి, విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమని విశ్వసించారు. విద్య కేవలం పురుషులకే పరిమితం కాకుండా మహిళలు కూడా విద్యను అభ్యసించాలని, తన సతీమణి సావిత్రిబాయి పూలేను విద్యావంతురాలిని చేసి బాలికల విద్యాభివృద్ధి కోసం పాఠశాలలు ప్రారంభించేలా ప్రోత్సహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో ఎస్సీ ఎస్టీ బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రిజర్వేషన్లు ప్రవేశపెట్టి అనగారిన వర్గాల కోసం కృషి చేశారని అదే దారిలో బలహీన వర్గాల కోసం వారి హక్కులు, రిజర్వేషన్ల సాధన కోసం జ్యోతిబాపూలే కృషి చేశారని కొనియాడారు. సమాజంలోని బలహీన వర్గాలకు వారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. బలహీనవర్గాలు నేడు కొంతమేరకే రిజర్వేషన్ ఫలాలు పొందుతున్నరు.జనాభా ప్రాతిపదికన సంక్షేమ ఫలాలు రిజర్వేషన్ ఫలాలు అందించాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపట్టిందన్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేపట్టినప్పటికీ, సాంకేతిక గుర్తింపు లేకుండా పోయిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కులగనన చేపట్టేందుకు ప్రత్యేకంగా డెడికేషన్ కమిషన్ సైతం వేసిందని ఆ మేరకు 56!! బలహీన వర్గాల జనాభా ఉన్నట్లు లెక్క తేల్చింది.బలహీన వర్గాలకు కనీసం 42 శాతం రిజర్వేషన్లు అందించాలని శాసనసభ, శాసన మండలిలో అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా తీర్మానం చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ రిజర్వడ్ కులాల ఆర్థిక వెనుకబాటును పరిగణలోకి తీసుకుంటూ రాజ్యాంగాన్ని సవరించి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ఏర్పాటు చేసినట్లుగానే కేంద్ర ప్రభుత్వం ఎటువంటి భేషజాలకు పోకుండా బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేలా రాజ్యాంగాన్ని సవరించి తొమ్మిదవ షెడ్యూల్లో పొందుపరచాలని కోరారు.బలహీన వర్గాల హక్కులు కాపాడడం ప్రభుత్వ బాధ్యతగా భావించి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బలహీన వర్గాలకు 42!! రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు. బలహీన వర్గాల హక్కుల సాధన తో పాటు ఆనాటి సమాజంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తూనే, మూఢనమ్మకాలను నిర్మూలించేందుకు ప్రజలను చైతన్యపరిచిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిబాపూలేకు భారతరత్న అవార్డు ప్రకటించి, ఆయన ఆలోచన విధానాన్ని అమలు చేసేందుకు కృషి చేయాలని మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో జ్యోతిభా పూలే ఉత్సవ కమిటీ కన్వీనర్లు మానాల.కిషన్, హరి అశోక్ కుమార్, మాజీ కౌన్సిలర్స్ పులి రాము మాజీ యువజన నాయకులు గుండ మధు బోగోజీ. ముకేశ్ ఖన్నా, తోపారపు రజనీకాంత్ , బొల్లి శేఖర్ , అభి బ్రహ్మాండబెరి. నరేష్, ముసిపట్ల. లక్షి ౣ నారాయణ, కొక్కు. గంగాధర్, గంగం. జలజ, కస్తూరి. శ్రీ మంజరి తదితరులు పాల్గొన్నారు.

## 45 రోజుల పాటు మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ శిబిరం

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం కార్పొరేషన్ ఏరియా పద్మశాలి సేవా సంఘం, అనుబంధ సంఘాలు మహిళా సంఘం, పోపా సంఘం, యువజన సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో మహిళలకు వేసవి కాల ఉచిత కుట్టు శిక్షణ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు సేవా సంఘం అధ్యక్షులు బండారి రాజమల్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కుట్టు శిక్షణ శిబిర నిర్వహకులుగా ఆడేపు రాజమోళి వ్యవహరిస్తారని, 45 రోజుల పాటు శిక్షణ ఉంటుందని, తదుపరి సర్టిఫికేట్ల ప్రదానం చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని మహిళా మణులు సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9989143421, 9247410478 సంప్రదించాలని సూచించారు.

## హనుమాన్ జయంతి ర్యాలీ సందర్భంగా నగర పరిధిలో దారి మళ్లింపు .

### కరీంనగర్ ట్రాఫిక్ ఏసిపి యాదగిరి స్వామి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



హనుమాన్ జయంతి సందర్భంగా 12న శనివారం నగరంలో నిర్వహించే వీర హనుమాన్ విజయ యాత్ర కొరకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా తీసుకునే ముందస్తు చర్యలో భాగంగా దారి మళ్లింపు చర్యలు చేపట్టనున్నామని కరీంనగర్ ట్రాఫిక్ ఏసిపి యాదగిరి స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం సాయంత్రం నుండి శోభాయాత్ర జరగనున్నందున నగరంలోని గాంధీ రోడ్డు, వైశ్య భవన్, రాజీవ్ చౌక్, సర్కిల్ కమాన్ రోడ్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ మీదుగా, బస్టాండ్, తెలంగాణ చౌక్, ఐబి చౌరస్తా, కోర్టు చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, గాంధీ విగ్రహం నుండి తిరిగి వైశ్య భవన్ వద్ద శోభయాత్ర ముగియనున్నది. యాత్ర జరిగే సమయంలో ఆయా మార్గాల్లో ఎటువంటి వాహనాలను అనుమతించబోమని టౌన్ ఏసిపి తెలిపారు. ముఖ్యంగా ఈచర్యల్లో భాగంగా హైదరాబాద్, వరంగల్ వైపు నుండి నగరంలోకి వచ్చే బస్సులు సిరిసిల్ల బైపాస్ నుండి కట్టరాంపూర్ మీదుగా, అంబేద్కర్ స్టేడియం, కలెక్టరేట్ రోడ్, ప్రతిమ మల్టీప్లెక్స్ నుండి బస్టాండ్ కి బస్సులను, ఇదే మార్గంలో వచ్చే కార్లు, మోటారు సైకిళ్ళు మరియు ఇతర చిన్న వాహనాలను మైసూర్ బేకరీ నుండి గణేష్ నగర్ మీదుగా అంబేద్కర్ స్టేడియం, కలెక్టరేట్ రోడ్, ప్రతిమ మల్టీప్లెక్స్ నుండి నగరంలోకి అనుమతించనున్నామని ట్రాఫిక్ ఏసిపి తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

### -- మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం, సిఎం రేవంత్ రెడ్డి వేసవి కాలంలో ఏర్పడే తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటుందని జమ్మికుంట మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అన్నారు. జమ్మికుంట



మండలంలోని వావిలాల గ్రామంలో శుక్రవారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం బోర్ ను ప్రారంభించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని వావిలాల గ్రామంలో మంచినీటి కొరత ఏర్పడడంతో వారు పడుతున్న ఇబ్బందిని వావిలాల గ్రామ ప్రజలు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించి వారు మంచినీటి కోసం వావిలాల గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందిని రాష్ట్ర బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ల దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించిన వారు వావిలాల గ్రామంలో బోరు ఏర్పాటు చేయాల్సిందిగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం లను ఆదేశించారు. శుక్రవారం వావిలాల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసే బోర్ ను జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వావిలాల గ్రామపంచాయతి స్పెషల్ ఆఫీసర్ రమ, గ్రామ కార్యదర్శి రాము, కాంగ్రెస్ పార్టీ వావిలాల గ్రామ శాఖ అధ్యక్షుడు వానరాశి, జాన్, మాజీ ఎంపిటిసి మహేంద్ర చారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాసాడి కిషన్ రావు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఈనెల 12వ తేది శనివారం హుజురాబాద్ పట్టణంతో పాటు మూడు గ్రామాల్లో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని హుజురాబాద్ ట్రాన్స్ కో టౌన్ ఏఈ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. 33 కెవి హుజురాబాద్ సబ్ స్టేషన్ లో విద్యుత్ మరమ్మత్తుల నిమిత్తం శనివారం ఉదయం 08:30 గంటల నుండి 10:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని తెలిపారు. ఈ కారణంగా హుజురాబాద్ పట్టణం, బోర్నపల్లి, కొత్తపల్లి, తుమ్మనపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## లలితాపూర్ లో ఉచిత పశువైద్య శిబిరం...

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్, మండల పరిధిలోని లలితాపూర్ గ్రామంలో పీవీ నరసింహారావు వెటర్నరీ, పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో కరీంనగర్ వారి జాతీయ సేవా పథకం కార్యక్రమం లో భాగంగా శుక్రవారం ఉచిత పశువైద్య శిభిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పశువైద్య,



పశుసంవర్ధక శాఖ అధికారి డా.సుధాకర్ , మానకొండూర్ మార్కెట్ కమిటి చైర్మన్ ఓదెలు ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డా.సుధాకర్ మాట్లాడుతూ పాడి పశువుల పెంపకం లో రైతులు తీసుకోవాల్సి న మెళకు వలు ,జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించారు. అనంతరం చైర్మన్ ఓదెలు యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో సుమారు 75పశువుల కు,గొర్రెలకు చికిత్స వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. పాడి పశువుల ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాలిటెక్నిక్ కళాశాల,కరీంనగర్ ప్రిన్సిపాల్ డా .కార్తీక , డా .వినీత, మానకొండూర్, వచ్చునూర్ పశువై ద్యాధికారులు డా .సుష్మిత రెడ్డి, డా .అరవింద్ రెడ్డి , వైద్య సిబ్బంది మమత,పోచయ్య ,మల్లయ్య ,కొమురమ్మ ,కళాశాల సిబ్బంది,విద్యార్థులు ,రైతులు పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహారంతో పిల్లలు ఆరోగ్యం..

### సిడిపిఓ శ్రీమతి..

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని వెల్ది, గంగిపల్లి గ్రామాలలో అంగన్వాడి కేంద్రాల్లో పోషణ పక్షంలో భాగంగా శుక్రవారం సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ శ్రీమతి పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలు పౌష్టికాహారం తీసుకున్నప్పుడే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని



తెలిపారు. వైద్యుల సలహా మేరకు పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఆరోగ్యం పట్ల నిరక్ష ్యం చేయరాదని సూచించారు. ప్రభుత్వం అంగన్ వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని గర్భని, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గర్భిణీలకు రక్తహీనత, పోషక ఆహారం, మీల్లె ట్స్ గురించి అవగాహన కల్పించారు. తమ పిల్లల పట్ల అప్ర మత్తంగా ఉండాలని, అత్యవసరమైతే ప్రభుత్వ హెల్ప్ లైన్ కు సమాచారం అందించాలని తెలిపారు. అనంతరం అన్న ప్రాసాన కార్యక్రమం నిర్వహి ంచారు. గంగిపల్లిలో గర్భిణి లకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ సల్మాన్, పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, అంగన్వాడి సూపర్వైజర్లు రమాదేవి, స్రవంతి, ఎన్జీవో మహేందర్, హెచ్ఎం హరికృష్ణ, ప్రసూన, సుమతి, సీఏలు అనిత, అరుణ, అంగన్వాడి టీచర్లు ఆర్ పద్మజ,ఎన్ పద్మజ, మమతా, మంజుల, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా నిలిపివేత

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

మండలంలోని అల్గునూరు ట్రాన్స్ కో పరిధిలోని తిమ్మాపూర్, మహాత్మా నగర్ అల్గునూరు ఎల్ఎండి కాలనీల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ మాటూరి వీరాచారి తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. సబ్ స్టేషన్ మెయింటినెన్స్ లో భాగంగా విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఏఈ వీరాచారి కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయాలి

### బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి...

### చెంజర్ల గ్రామంలో గావ్ చలో కార్యక్రమం..

మానకొండూర్, ప్రభాతవార్త :

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి నేతలు ఘన విజయం సాధించి గ్రామ గ్రామాన బిజెపి జెండా ఎగరవేయాలని బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మానకొండూర్ మండలంలోని చెంజర్ల గ్రామంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు ఎదులాపురం అశ్విన్ తేజ



ఆధ్వర్యంలో "గావ్ ఛలో" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి పాల్గొని బూత్ కమిటీలను పరిశీలిం చారు. అనంతరం గ్రామంలోని కుల సంఘ నేతలను కలిసి నరేంద్ర మోడీ సేవ, సుపరిపాలన పై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలోని రంగనాయక గుట్ట దేవాలయం శుద్ధికరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లాల యాదగిరి, ఎదులా పురం సతీష్, సుధాగోని రవి, తాళ్ల అజయ్, పప్పు అరవింద్,కనిగంటి ఓదెలు, ఎద్దులాపురం మహేందర్, కనకం రాజమోళి, అందె సురేష్, మునిగంటి రోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

### ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి..

### 143 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేత

మానకొండూర్, ప్రభాతవార్త :

పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష ్యమని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మానకొండూర్ మండల కేంద్రంలో రైతు వేదికలో మండలంలోని 143 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్షి ్మ, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేదలకు అండగా ఉంటూ వారి కోసం అనేక పథకాల ద్వారా ప్రభుత్వం సంక్షేమ



ఫలాలను అందిస్తున్నామన్నారు. కళ్యాణ లక్షి ్మ, షాదీ ముబారక్ పథకం ద్వారా అందజేస్తున్న ఆర్థిక సహాయం అందిస్తూ నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ఆసరాగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, ఒగ్గు దామోదర్, మండల యూత్ అధ్యక్షుడు కొండ్ర సురేష్, మండల నాయకులు కనకం అశోక్, గుడాల మహేందర్, ఇర్ఫాన్, మందల బక్కారెడ్డి, బండి మల్లేషం, వరహాల చారి, నయాబ్ తాసిల్దార్ సమ్మయ్య, రెవెన్యూ అధికారి కవ్వంపల్లి రాములు, జూనియర్ అసిస్టెంట్లు మహ్మద్ అజహార్, శారద, నాగరాణి, రికార్డు అసిస్టెంట్లు వీరేందర్, బాపుదేవ్, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## 12 న మద్యం దుకాణాలు బంద్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఈ నెల 12వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు వైన్స్ పాపులు . బార్లు, క్లబ్, మద్యం డిపోలు మూసివేయాలని కరీంనగర్ సీపీ గౌస్ ఆలం ఆదేశాలు జారీ చేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా శాంతిభద్రతల దృష్టా మూసివేస్తున్నట్లు ప్రకటించారు. ఈ ఆదేశాలను ఎవరైన ఉల్లంఘిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆ రోజు మొత్తం బార్లు, వైన్ షాపులు, ఇతర మద్యం డిపోలపై పోలీసు నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. హనుమాన్ శోభా యాత్ర సందర్భంగా పోలీసుశాఖ తరుపున అవసరమైన అన్నీ భద్రతా చర్యలు తీసుకుంటున్నామని పోలీసు కమీషనర్ తెలిపారు.

## అర్థశాస్త్ర విభాగంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై అంతర్జాతీయ గెస్ట్ లెక్చర్

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 11 (ప్రభాతవార్త) :* కాకతీయ యూనివర్సిటీ అర్థశాస్త్ర విభాగంలో పాలకమండలి సభ్యులు అర్థశాస్త్ర విభాగాధిపతి ఎస్‌డిఎల్‌సిఈ సంచాలకులు ఆచార్య సురేష్ లాల్ అధ్యక్షతన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై గెస్ట్ లెక్చర్ ను నిర్వహించారు. ఈ గెస్ట్ లెక్చర్‌కు సౌత్ ఆఫ్రికాకు చెందిన దర్బన్ యూనివర్సిటీ ఆచార్యులు



ఆచార్య రవీందర్ రేన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ భారతదేశంలోని సుస్థిరాభివృద్ధి లక్ష్యాల తీరుతెన్నులు వివరించారు. భారతదేశంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు 17లో రెండు మూడు మాత్రమే సాధించడానికి వీలు పడుతుంది అని తెలిపారు. అభివృద్ధి చెందిన దేశాలు కూడా సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించలేవు లక్ష్యాలు సాధించాలంటే ఆర్థిక అసమానతలు లేకుండా ధనవంతులు పేదవారికి ఆర్థిక సాయం చేసి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు దోహదపడాలని తెలిపారు. వృక్షో రక్షతి రక్షితః అనే నినాదంతో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణను నేటి యువత భుజస్కందాలపై మోయాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలని తద్వారా ఆరోగ్యకరమైన జీవనాన్ని పొందవచ్చు అన్నారు. ధర్మో రక్షిత్ రక్షతః అనే నానుడి ద్వారా ధర్మాన్ని రక్షిస్తే ధర్మం మిమ్ములను రక్షిస్తుందని తల్లిదండ్రులను గౌరవించాలని ప్రేమించాలని తెలిపారు. భారతదేశం సోలార్ పవర్, విండ్ పవర్ ఎనర్జీలో అద్భుతంగా ప్రగతి సాధిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎకనామిక్స్ అధ్యాపకులు డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ రమేష్, డాక్టర్ సత్యనారాయణ, కేడీసీ అధ్యాపకులు డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ రవీందర్, డాక్టర్ రమణ, అర్థశాస్త్ర విభాగ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పూలే 198వ జయంతి వేడుక.

**నివాళులర్పించిన మాజీ వైస్ చైర్మన్ రేణుకుంట్ల సదయ్య.**

*శాయంపేట, ఏప్రిల్ 11,( ప్రభాతవార్త)* బహుజన చైతన్య మహిళా విద్యకు విశేష కృషి చేసిన సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్‌రేణిగుంట్ల సదయ్య అన్నారు.శుక్రవారం జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ మేరకు సదయ్య మాట్లాడుతూసామాజిక ఉద్యమాలకు మార్గదర్శి, బహుజన చైతన్య దీప్తి, వివక్షలపై పోరాడిన మహనీయుడు పూలే అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకుపోవాలని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కొమ్ముల విజయ్ కుమార్( నాని), బీసీ సామాజిక ఉద్యమ నాయకులు దామర కొండ కొమురయ్య, తహరాపూర్ గ్రామ వార్డు మెంబర్ బిఆర్ఎస్వి జిల్లా నాయకులు సంతోష్,పసుల ప్రవీణ్ కుమార్ ,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అరికిళ్ల దేవయ్య, ఎండి రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు హనుమాన్ శోభాయాత్ర

*పరకాల ఏప్రిల్ 11( ప్రభాత వార్త)* హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శోభాయాత్ర నిర్వహించనున్నట్లు విశ్వహిందూపరిషత్ పట్టణ అధ్యక్షుడు పల్నాటి సతీష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరకాల పట్టణంలోని శ్రీ భవానీ కుంకు మేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించనున్నారు. సాయంత్రం 4గంటలకు కుంకుమేశ్వర ఆలయం వద్ద నుంచి బస్టాండ్ చౌరస్తా నుంచి పట్టణ పుర వీధుల మీదుగా తిరిగి కుంకుమేశ్వర స్వామి ఆలయంకు బైక్ ర్యాలీ చేరుకుంటారన్నారు. బైక్ ర్యాలీలో హిందూబంధువులు పాల్గొని శోభాయాత్రను జయప్రదం చేయాలని కోరారు.

## మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథక పనుల పరిశీలన

*పర్వతగిరి, ఏప్రిల్ 11, (ప్రభాతవార్త* మండలంలోని జమాల్‌పురం గ్రామంలో ఉపాధిహామిలో జరుగుతున్న వరద నివారణ మట్టి కట్ట పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాలోతు శంకర్‌నాయక్ శుక్రవారం పరిశీలించారు. ఏప్రిల్ నుండి వేతనం



307 రూపాయలు ఇవ్వడం జరుగుతుంది కావున కూలీలు కొలతల ప్రకారం పని చేసి 307 రూపాయలు పొందాలని సూచించారు. ఉపాధిహామి పథకంలో అనేక రకాల పనులను చేపట్టి వ్యక్తిగత అభివృద్ధి చెందాలన్నారు. సహజ వనరుల అభివృద్ధి నీటి నిల్వ, సంరక్షణ భూమి అభివృద్ధి పనులు, వ్యక్తిగత అభివృద్ధి పనులలో పశువుల పాక, గొర్రెల షెడ్, నాటు కోళ్ల పెంపకం, పండ్ల తోటల పెంపకం, అజోల్లా యూనిట్ ఏర్పాటు, నాడెప్ కంపోస్ట్ పిట్ మొదలైన పనులు చేపట్టవచ్చునని సూచించారు. కావున ఇటువంటి పనులను మండలంలో రైతులు నిరుద్యోగులు, కూలీలు, ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి మాలోతు శంకర్‌నాయక్, మండల పంచాయతీ అధికారి పాక శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పి.దివ్య, పాషా, ఫీల్డ్ అసిస్టెంట్ కవిత పాల్గొన్నారు.

## చిన్ననాటి గురువుకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాళి

*పర్వతగిరి, ఏప్రిల్ 11, (ప్రభాతవార్త* పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన బోంపెల్లి రంగారావు మరణించగా వారి ప్రార్థీవ దేహానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్



ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. తన చిన్నప్పుడు విద్యాబుద్దులు నేర్పి తను ఇంత ఎత్తుకు ఎదగడానికి సహకరించిన చిన్ననాటి గురువును కోల్పోవడం అత్యంత బాదాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చింతనెక్కొండలో ఉచిత కంటి వైద్య శిబిరం

*పర్వతగిరి, ఏప్రిల్ 11, (ప్రభాతవార్త* మండలంలోని చింతనెక్కొండ గ్రామంలో గ్రామీణహితకారిణి సేవా సంఘం ఆధ్వర్యంలో శరత్ ఐ హాస్పిటల్ నిర్వాహకులు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. శిబిరంలో పలువురికి కంటి పరీక్ష నిర్వహించి ఉచితంగా మందులను, కంటి అద్దాలను పంపిణి చేశారు. అవసరమైన వారికి ఆపరేషన్లకు సిఫార్సులు చేశారు. ఈ సందర్భంగా సంఘం చైర్మన్ గటిక మల్లయ్య మాట్లాడుతూ గ్రామస్తులు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని కంటి చూపు మెరుగుపరుచుకోవాలన్నారు.



## మంచి నీటి సమస్యపై సమీక్ష సమావేశం

### -- ఎంపీడీవో బాబు

*కమలాపూర్, (ప్రభాత వార్త):* కమలాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి మండలంలో త్రాగునీటి సమస్యపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వేసవి కాలంలో ఎండల తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా మండలంలోని గ్రామాల్లో ఎక్కడ



కూడా ప్రజలకు తగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఎంపీడీవో బాబు సూచించారు. ప్రతినెల 1వ, 11వ, 21వ తేదీలలో తప్పనిసరిగా మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయించారని సూచించారు. అదే విధంగా క్లోరినేషన్ సరైన విధానంలో చేయించాలని, మంచినీటి సరఫరా పైప్‌లైన్ మరమ్మతులు పూర్తి చేయాలని, వాల్వ్ ఎక్కడ కూడా లీకేజీ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మంచినీటి సమస్యకు సంబంధించిన ఏ సమస్య ఏర్పడిన వెంటనే స్పందించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డిఈ బాలరాజు, ఏఈ లక్ష్మీపతి, కమలాపూర్ పంచాయతి కార్యదర్శి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

*కమలాపూర్, (ప్రభాత వార్త):* మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా కమలాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన వెనుకబడిన



బడుగు, బలహీన వర్గాలకు హక్కులు, మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన సంఘ సంస్కర్త అని, దేశానికి జ్యోతిరావు పూలే అందించిన సేవలను ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు దూడ శ్రీకాంత్, ఉపాధ్యక్షులు చేరాల రోహిత్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చరణ్ పటేల్, బాలసాని రమేష్, పోడేటి బిక్షపతి, బొల్లం రాజిరెడ్డి, కన్నెర కృష్ణమూర్తి, మారేపల్లి మహేష్, పాక చంద్రమౌళి, రమేష్, అసెంబ్లీ కార్యదర్శి ఆడెపు శ్రీకాంత్, మిల్కూరి అరవింద్, మొగిలిచర్ల శ్రీనివాస్, పైనాల వంశీ, మొండెద్దుల నాగరాజు, శ్రీధర్, మాట్ల రాజేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి

*యైటింక్లయిన్‌కాలనీ, (ప్రభాతవార్త).* సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1ఆపరేషన్స్ సైట్ ఆఫీస్‌లో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా జ్యోతి రావు పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతి రావు పూలే సేవలను గని ప్రాజెక్టు అధికారి జింగిటి రాజశేఖర్, గని మేనేజర్ రమేష్, ఐఎన్‌టియుసి కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో గని ఫిట్ కార్యదర్శి జి.వెంకటస్వామి, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ భాస్కర్, అధికారులు మోహన్, గని సంక్షేమ అధికారి సాయికృష్ణ, నాయకులు నాగెల్లి సాంబయ్య, భాస్కర్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

